18-4Pg1exHMNWJQE.qxd:18-4Pg1exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

18-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 76 పేజీలు: 16 వెల: 6.50

రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీం కోర్టుకు లేదు!
టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కని చోటు
5లో



## సీడ్ యాక్సెస్ రోడ్లకు భూ సేకరణ

### సిఎం చంద్రబాబు చొరవతో ముందుకు వచ్చిన రైతులు, 20 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖత

**విజయవాడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన అనుసంధాన రహదారి (సీడ్ యాక్సెస్ రోడ్డు)లో మిగిలిపోయిన భాగాన్ని పూర్తి చేసేందుకు సిఆర్‌డిఎ సన్నాహాలుచేస్తోంది. ఈవిషయంలో సిఎం చంద్రబాబు నాయుడు కృషి ఫలించింది.ఈ విషయంలో సిఎం చంద్రబాబు పలు పర్యాయాలు అధికార యంత్రాంగంతోను, వ్యక్తిగతంగాను, మంత్రి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖాధికారులతో సంప్రదింపులు జరిపారు.దాంతో ఉండవల్లి.పెనుమాక రైతులు రాజధానికి కీలక రహదారైన స్పీడ్ యాక్సెస్‌కు తమ భూములను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం సమీపం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. పొడవైన భాగాన్ని పూర్తి చేసేందుకు భూసమీకరణలో భూములిచ్చేందుకు అక్కడి రైతులు ముందుకొచ్చారు. రైతుల నుంచి 69 ఎకరాలు తీసుకోవాల్సి ఉండగా ఇందులో 20 ఎకరాలు మాత్రమే పెండింగ్ ఉన్నట్లు సమాచారం. త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తి చేసి, సిఆర్‌డిఎ టెండర్లు పిలవనుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు 3.08 కి.మీ. పొడవున రహదారి నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తోంది. 18.270 కి.మీ. తొలి ప్యాకేజీలో భాగంగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వరకు సుమారు 14 కి.మీ.ల రహదారిని 8 వరుసలుగా టిడిపి హయాంలోనే పూర్తి చేశారు. అయితే ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. రోడ్డు నిర్మాణం భూసమీకరణ సమస్యలతో నిలిచిపోయింది. రాజధానికి రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిని వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీన్ని పక్కనపెట్టి కరకట్ట రహదారిని విస్తరిస్తామని చెప్పినా అదీ పూర్తి చేయలేదు. సీడ్ యాక్సెస్ రోడ్డును ఇ3 రహదారిగా వ్యవహరిస్తున్నారు. రాజధానిలోని అన్ని ముఖ్య రహదారులు దీనితో అనుసంధానమవుతాయి. రాజధానిలో నిర్మాణ పనులు వేగం పుంజుకోవడంతో నిర్మాణ సామగ్రి, యంత్రాలు, ఇతర పరికరాలను తెచ్చుకునేందుకు ప్రస్తుతానికి ఇదే ప్రధాన రహదారి కానుంది. దీన్ని తొలి దశలో ప్రకాశం బ్యారేజీ వరకైనా వేగంగా పూర్తి చేయాలని సిఆర్‌డిఎ భావిస్తోంది. సీడ్‌యాక్సెస్ రోడ్డుకు అవసరమైన భూములను తీసుకునేందుకు రైతులతో సిఆర్‌డిఎ జరిపిన సంప్రదిం >>2



## వెయ్యి మెగావాట్ల ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

### రాష్ట్రానికి కేంద్రం అనుమతులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో వెయ్యి మెగావాట్ అవర్స్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం (బిఇఎస్ఎస్) ఏర్పాటు కానున్నది.ఇందుకు కేంద్రం సూత్రప్రాయంగా అనుమతించింది. ఇందుకు సంబంధించి ఎపి ఇంధనశాఖ ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి వాటికి వయబిలిటి గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద కేంద్రం గ్రాంటు ఇవ్వనుంది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తంగా 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో సుమారు 19,000 మెగావాట్ల విద్యుత్ ఒప్పందాలు ఉంటే అందులో పునరుత్పాదక విద్యుత్ (పవన, సౌర విద్యుత్) ఒప్పందాలు 7,800 మెగావాట్ల ఉన్నాయి. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను మస్ట్ రన్ విధానంలో తీసుకోవాలి. దీనివల్ల పగటి వేళల్లో ఇప్పటికే సుమారు 1,500 మెగావాట్ల మిగులు విద్యుత్ ఉంటోంది. ఏడాదిలో మరో 10,000 మెగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి రానుంది. అది కూడా అందుబాటులోకి వస్తే గ్రిడ్ బేస్‌లోడ్ నిర్వహణకు ఇబ్బందిగా ఉంటుందని విద్యుత్ సంస్థలు భావిస్తున్నాయి.
ఈ కారణంగా విద్యుత్ నిల్వ చేసేందుకు కొత్తగా వచ్చిన బిఇఎస్ఎస్ సాంకేతికత ద్వారా 4,000 మెగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు ఇంధన శాఖ టెండర్లు పిలిచింది.రాష్ట్రంలో పగటి వేళల్లో విద్యుత్ డిమాండ్ ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. ఏదోఒక టైంబ్లాక్‌లో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 13,000 మెగావాట్ల వరకు >>2

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**విజయవాడ, ఏప్రిల్17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు 2025 కు సంబంధించి ప్రభుత్వం గెజిట్‌ను జారీ చేసింది. ఎపి షెడ్యూల్డు ఉపకులాల వర్గీకరణ ఆర్డినెన్సు 2025కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదాన్ని తెలియచేయటంతో ప్రభుత్వం ఈ గెజిట్‌ను జారీ చేసింది. గెజిట్ జారీకి సంబంధించిన ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి, మాల, మాదిగ ఉపకులాలను ఎబిసి కేటగిరీలుగా విభజించారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం, మాల ఉపకులాలకు 6.5 శాతం, మాదిగ ఉపకులాలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఈ గెజిట్ జారీ చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్లను వర్తింపచేసేలా ప్రభుత్వం ఈ ఆర్డినెన్సును జారీ చేసింది. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కూడా ఈ వర్గీకరణను పరిగణనలోకి తీసుకునే జారీ చేయనున్నారు.
ఎస్సీ వర్గీకరణ అంశంపైనా ఇటీవలే కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీనిపై ఇటీవల రాజీవ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ క్రమంలో దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని యూనిట్‌గా వర్గీకరణ చేయాలని కమిషన్ నివేదిక ఇచ్చింది. జిల్లాను యూనిట్‌గా వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపై చర్చించింది. ఈ నేపథ్యంలోనే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణకు మంత్రివర్గం నిర్ణయించింది. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది.
ఇక ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వానికి గత నెలలో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ వర్గీకరణపై విచారణచేసి సిఎస్ విజయానంద్‌కు రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను అందించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ విధానం, ఎస్సీల్లో ఉపవర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ఏక సభ్య కమిషన్ అధ్యయనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞప్తులు, అభ్యర్థనలు, అభిప్రాయ సేకరణపై ఏక సభ్య కమిషన్‌ను జరిపారు. ఈ >>2



## యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం యంగ్ గ్లోబల్ లీడర్ జాబితాలో టిడిపి ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్ అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ >>2

## వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

### 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ పనగారియా



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో గురువారం 16వ ఆర్థిక సంఘం ఛైర్మెన్ మరియు తొలి నీతి ఆయోగ్ వైస్ ఛైర్మెన్ డాక్టర్ అరవింద పనగారియా సందర్శించారు. ఆయనకు డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ వారి సిబ్బంది స్వాగతం పలికారు. విశిష్ట అతిథులతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి తిరుపతిలో జరుగుతున్న మార్పులు, పరిశోధనల, నావీన్యానికి కేంద్రంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఈ మూడవతరం ఐఐటి పురోగతిని అతిథులకు వివరించారు. విద్యార్థులలో మూడవంతుమంది పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లలో ఉన్నారని, అధ్యాపకులు 200కిపైగా పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొంటున్నారని తెలిపారు. మెటీరియల్ సైన్స్,స్మార్ట్ ఇన్‌ప్రాస్ట్రక్చర్, ఎనర్జీ స్టోనేజ్, ఫుడ్ టెక్నాలజీ ప్రిసిషన్ టెక్నాలజీ వంటి ఇంటర్ డిసిప్లీనరి రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరవింద్‌పగారియా >>2




## సిట్ విచారణకు విజయసాయి గైర్హాజరు

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులోసిట్ విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గైర్హాజరయ్యారు. రాజ్ కసిరెడ్డే మద్యం కుంభకోణానికి కీలక సూత్రధారని ఇటీవల విజయసాయి వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని కోరుతూ విచారణకు హాజరుకావాలంటూ విజయసాయి రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. గురువారం విజయసాయిరెడ్డి విజయవాడ సిట్‌కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో వివిధకారణాలతో విచారణకు రాలేకపోతున్నట్లు అధికారులకు విజయసాయిరెడ్డి సమాచారం అందించారు. వాస్తవానికి విజయసాయి రెడ్డిని ఈ నెల 18న విచారణకు >>2

## రైతులకు అండగా నిలవాలి

### బ్యాంకర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్‌లో గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్‌తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1674 కోట్ల రూపాయల బకాయి లను వదిలి వెళ్లింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన >>2



గురువారం జరిగిన బ్యాంకర్లు సమావేశంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల



తిరుపతి ఎస్వీగోశాల వద్ద భారీగా మొహరించిన పోలీసులు

## గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

### ప్రతిష్టకు పోతున్న కూటమి నేతలు

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు సకలదేవతాస్వరూపాలుగా భావించి పూజించే టిటిడి ధార్మికసంస్థలో గోమాతల మరణాలపై రాజకీయనేతల సవాళ్ల ప్రతిసవాళ్లతో గురువారం ఉదయం తిరుపతి నగరంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మరణించాయని వైసిపి నేత, టిటిడి ట్రస్ట్ బోర్డు మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి నేతల ఎమ్మెల్యేలు నిజనిర్ధారణకు ఎస్వీగోశాలకు రావాలని ఆయనుకు సవాల్ విసిరారు. అదేసమయంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి కూడా 40 గోవులు మృతి చెందాయని, టిటిడి ఛైర్మన్ 23 గోవులని, మరీ టిటిడి ఇఒ 43 గోవులని ఇలా ఎవరికివారు తెలిసిన సమాచారం మీడియాకు వెల్లడించడం మరింత >>2

### జగన్ అక్రమాస్తుల కేసు

## దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు చేసిన ఇడి

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాల్లో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సిబిఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సిబిఐ >>2



ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలో హేమ్‌కుండ్ సాహెబ్ యాత్ర మార్గంలో మంచు తొలగించేందుకు వచ్చిన ఆర్మీ అధికారులు, సిబ్బంది ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# రోడ్లకు భూసేకరణ

>> వులు ఫలించాయి. భూములిచ్చేందుకు సమ్మతించిన రైతులు తమకు స్థలాల్ని సీడ్‌యాక్సెస్ రోడ్డుకు సమీపంలోని గ్రామాలకు చెందిన ఎల్‌పీఎస్ లేఅవుట్లలో ఇవ్వాలని కోరారు. వారికి వెంకటపాలెం, వెలగపూడి, మందడం గ్రామాల పరిధిలోని ఎల్‌పీఎస్ లేఅవుట్లలో స్థలాలు కేటాయించనున్నారు. ఈ ప్రతిపాదనను ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ సమావేశంలో ఆమోదించారు. మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీడ్‌యాక్సెస్ రోడ్డు ఉండవల్లి, పెనుమాక గ్రామాల భూముల్లోంచి వెళ్తుంది.

భూసమీకరణలో భూములివ్వాల్సిన వారిలో ఎక్కువ మంది ఆ గ్రామాల పరిధిలోనే ఉన్నారు. దాంతో ఉండవల్లి గ్రామానికి సంబంధించి ముసాయిదా ఎల్‌పీఎస్ లేఅవుట్, పెనుమాక గ్రామానికి సంబంధించి జరీబు భూముల రైతులకు ఎల్‌పీఎస్ లేఅవుట్ ఇంకా సిద్ధం కాలేదు. ఉండవల్లి, పెనుమాక గ్రామాల పరిధిలోని రైతులనుంచి మొత్తం భూమి సమీకరించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.



నిత్యావసరాల ధరల పెరుగుదలకు నిరసనగా కర్ణాటక కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న ఏఐసిసి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సూర్జేవాలా, సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ శివకుమార్‌లు

## ఇన్‌కమ్ ట్యాక్స్ వద్దు.. టారిఫ్ ఆదాయమే ముద్దు : ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల నుంచి వసూలు చేయనున్న టారిఫ్‌లపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. దేశానికి ఈ సొమ్ము లభిస్తే ఇప్పటికే ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఆదాయపు పన్ను అవసరం ఇక ఉండబోదని అభిప్రాయపడ్డారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 1870-1913 మధ్యలో అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదని.. టారిఫ్‌లే ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరని వెల్లడించారు. ఆ సమయంలో అమెరికా అత్యంత సంపన్న దేశంగా వర్ధిల్లిందన్నారు. 1880ల్లో మిగులు నిధులు ఖర్చు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

కానీ, 1913లో ఆదాయపు పన్ను వచ్చాక పరిస్థితి మారిందని చెప్పారు.'టారిఫ్‌ల నుంచి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అది ఆదాయపు పన్నును భర్తీ చేస్తుంది. ప్రస్తుతం విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు.

# వర్షాకాలం ముందే కాలువల్లో పూడికతీత - మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాలం ప్రారంభం నాటికి విజయవాడ నగరంలో అన్ని వరద నీటి కాలువల పూడికతీతపాటు మరమ్మత్తులు పూర్తిచేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.రోడ్లపై ఎక్కడా నీరు నిలువ ఉండకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్ధేశం చేసారు.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ది పనులు,సమస్యల పరిష్కరించడంపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు..విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, గద్దె రామమోహన్, బోడె ప్రసాద్‌తో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర,టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత,ప్రజారోగ్యవిభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న,జాతీయ రహదారుల సంస్థ అధికారులు పాల్గొన్నారు...వీఎంసీ పరిధిలో ఉన్న సమస్యలను అధిగమించడం,అభివృద్ధి ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

నగరంలో త్వరలో మరో ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం కానుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..మహానాడు జంక్షన్ నుంచి ఎనికేపాడు వరకూ ఫ్లైఓవర్ నిర్మిస్తుండటంతో ఈలోగానే ప్రత్యామ్నాయ రహదారులను ఎంపిక చేసి కొత్తగా రోడ్లు వేయాలని సూచించారు..అమరావతి నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రధానమైన రహదారి కావడంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..ఇప్పటికే ట్రాఫిక్ మళ్లింపు కొరకు పలు రహదారులను ఎంపిక చేసినట్లు ఎంపీ కేశినేని చిన్ని మంత్రి నారాయణకు వివరించారు...ఈ రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..ఎయిర్పోర్ట్ కారిడార్ లో గ్రీనరీ కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మరోవైపు తమ నియోజకవర్గాల్లో పార్కుల అభివృద్దికి సంబంధించి ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు మంత్రి ముందుంచారు...కార్పొరేషన్ లో ఉన్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పార్కులను అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు..నగరంలో మెప్మా లో ఉన్న స్వయం సహాయక మహిళలకు ఆదాయం సమకూరేలా పలు ప్రతిపాదనలపై చర్చించారు.

## ఆస్తులు జప్తు చేసిన ఇడి

>> 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ది పొందినట్లు అందులో పేర్కొంది రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సిబిఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## విజయసాయి గైర్హాజరు

>> హాజరు కావాలంటూ సిట్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.అయితే ఈ రోజు కన్నా ఒక రోజు ముందుగా విచారణ వస్తానని విజయ సాయిరెడ్డి సిట్‌కు సమాచారం అందించారు. ఆయన విజ్ఞప్తి మేరకు నేడు విచారణకు హాజరు కావాలని సిట్ కోరింది.అనివార్య కారణాల వలన విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు ఇవ్వాల సిట్ అధికారులకు విజయసాయిరెడ్డి వర్తమానం పంపించారు.

## గవర్నర్ ఆమోదం

>> నివేదిక ఆధరంగా ఎస్సీ వర్గీకరణ అంశపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించారు. తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 18-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పంచమి సా.5.04
జ్యేష్ఠ ఉ.8.20
వర్జ్యం రా.9.35-రా.11.18
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.9.20-9.40, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వస్తువులు కొనుగోలు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురువుతాయి.

**కర్కాటకం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమకు తగ్గిన ఫలితం దక్కదు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. అధిక శ్రమ.

**మీనం :** ఏ పని చేపట్టినా వాయిదా పడుతుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

>> ఉంటున్నా ఎక్కువ టైం బ్లాక్‌లలో (ఒక టైం బ్లాక్ 15 నిమిషాలు) డిమాండ్ 8,000 మెగావాట్ల నుంచి 8,500 మెగావాట్ల మధ్య ఉంటోంది.

దీనివల్ల పగటి వేళల్లో జెన్‌కో థర్మల్ ప్లాంట్లను బ్యాక్ డౌన్ చేసిన తర్వాతా రోజుకు సుమారు 1,500 మెగావాట్ల మిగులు ఉంటోంది. జెన్‌కో థర్మల్ యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహిస్తే మిగులు మరో 1,000 మెగావాట్ల వరకు పెరుగుతుందని అధికారుల అంచనా. ఆ మిగులు విద్యుత్ అవసరమైన సమయంలో వినియోగించుకోడానికి వీలుగా నిల్వ చేసే ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల్లో నిల్వ చేసిన విద్యుత్‌ను పగటి వేళ పీక్ డిమాండ్ సమయంలో నాలుగు గంటలు రాత్రి పీక్ అవర్స్‌లో 4 గంటలు వినియోగించుకునేలా ప్రతిపాదించారు. ఈ లెక్కన 1,500 మెగావాట్ల బిఇఎస్ఎస్ ప్రాజెక్టును రెండు సైకిల్స్‌లో కలిపి 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ చేసుకునే వెసులుబాటు కలగనుంది. రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల వినియోగదారుల ఇళ్లపై సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా సుమారు 4,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ వస్తుంది. పిఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ల స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి ఉత్పత్తి వస్తుంది. వాటి ద్వారా 1,400 మెగావాట్ల విద్యుత్ రానుంది. గత వైఎస్సార్సీ ప్రభుత్వం సెకితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 7,000 మెగావాట్ల సౌర విద్యుత్ దశలవారీగా తీసుకోవాలి. ఏప్రిల్ నుంచే 3,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు ఒత్తిడి తెస్తోంది. ఇప్పటికే మైలవరం, కడప, మరికొన్నిచోట్ల అనుమతించిన సుమారు 2,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే అవకాశం ఉంది.

## పాస్టర్ల గౌరవ వేతనానికి రూ. 30 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 30 కోట్లు బడ్జెట్‌ను మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.2024 మే నెల నుంచి నవంబరు వరకు(7 నెలలు) పాస్టర్లకు గౌరవ వేతనాలు చెల్లింపు కోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు త్వరలోనే క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు గౌరవ వేతనాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.గుడ్ ఫ్రైడే ముందు రోజున ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు చెల్లింపు కోసం రూ. 30 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం పట్ల సర్వత్ర హార్షం వ్యక్తం అవుతున్నదని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలను మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు

**ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంపు**

ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ప్రత్యేక మెజిస్ట్రేట్లకు పెంచిన గౌరవ వేతనం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ల గౌరవ వేతనాన్ని నెలకు రూ. 30000నుంచి రూ. 45000 కు పెంచినట్లు అలాగే రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000 మొత్తాన్ని నెలకు చెల్లించనున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఇందులో ముఖ్యమైన విషయం గౌరవ వేతనం పెంపుదల2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

>> నాయుడు 2024 నుంచి ప్రధాని మోడీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖలో నూతన మార్పులు చోటు చేసుకున్నాయి. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు.

ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టిజి భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఈ నేపథ్యంలో దావోస్ ఆర్థిక సదస్సులో కీలకంగా వ్యవహరించిన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి గ్లోబల్ లీడరు అవార్డు లభించింది.ఈ క్రమంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు.

# వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

>> మాట్లాడుతూ భారత దేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్‌భారత్) మారే దిశగా ఎకానమి స్థితిని విశ్లేషిస్తూ ప్రస్తుతం అమెరికా డాలర్లలో 2540 అయిన భారత జాతీయ ఆదాయం 8రెట్లే పెరిగి భారత్‌మిడిల్ ఇన్‌కం నుంచి హై ఇన్‌కం ఎకానమిగా మారాలని చెప్పారు. దీన్ని సాధించాలంటే వచ్చే 24 సంవత్సరాల పాటు సగటు అభివృద్ధి రేటు 7.8శాతం ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు దశాబ్దాలలో భారత్ ఎన్నో సంక్షోభాలను అధిగమించి 8-9శాతం వృద్ధి రేటు సాధించిందని గుర్తు చేసి భవిష్యత్తులో మరింత స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో భారత వృద్ధికి మద్దతిచ్చే మూడు ముఖ్య అంశాలను ఆయన వివరించారు. తక్కువ ఆదాయం నుంచి అధిక ఆదాయంపైపు మార్పు, చైనా మరియు కొరియాలాంటి దేశాల మార్గాన్ని అనుసరించి భారత దేశానికి అభివృద్ధి అవకాశం ఉందని వివరించారు. డెమోగ్రాఫిక్ డివిడెంట్ యువజనాభా అధారంగా ఎక్కువ పొదుపు, మెరుగైన సేవల అందింపు, మరియు ఉత్పాదక పెరుగుతుందన్నారు. ఇన్ఫ్రాస్టక్చర్ మరియు సంస్కరణలు ప్రజాస్వామ్యంలో నెమ్మదిగా జరుగుతాయి అనీ భారత్ పట్టుదలగా ముందుకు సాగుతోందన్నారు. ఆటల్‌సెతు, కొత్త పార్లమెంట్ భవనం వంటి ప్రాజెక్టులు దేశ సామర్థ్యాన్ని చూపిస్తున్నాయని వివరించారు. తక్కువ ఉత్పాదకత కలిగిన మైక్రో ఎంటర్ ప్రైజస్‌నుంచి కార్మికులను ఎక్కువఉత్పాదక కలిగిన రంగాల వైపు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రైవేటు రంగం మరియు, విధాన సంస్కరణలు ద్వారా సాధ్యమౌతుందన్నారు. ముఖ్యంగా కార్మిక మరియు భూమిసంస్కరణలు అత్యవసరమని పేర్కొన్నారు. ప్రశ్నోత్తర సమావేశంలో తయారి రంగంవృద్ధిలో అలస్యం జరిగిందని,దీనికి కారణంగా కఠిన కార్మిక చట్టాలను చెప్పారు. మీడియం ఎంటర్ ప్రైజస్ పెరగాలని, పరిశ్రమ ఆధారిత నైపుణ్య శిక్షణ అవసరమని పేర్కొన్నారు.కాలుష్యనియంత్రణ మరియు శక్తి భద్రత కోసం పునరుత్పాదక ఇంధన వనరులను వాడడం ద్వారా,, భారత్ సుస్థిర అభివృద్ధిని కొనసాగించవచ్చునని చెప్పారు. రాబోయే దశాబ్దంలో భారత దేశం 9-10 ట్రిలియన్ ఎకానమిగా మారే అవకాశం ఉందనే నమ్మకం ఉందని పనగారియా వివరించారు.హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం నిర్వహించిన సమావేశంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు మరియుఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకానమి గ్రోత్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్‌పాండా పాల్గొన్నారు.

# గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

>>అనుమానాలకు తావిచ్చింది. కూటమి నేతలు విసిరిన సవాల్ స్వీకరించిన భూమన అందుకు సిద్ధమంటూ ప్రకటించారు. ఇదే సమయంలో కూటమి పార్టీకిచెందిన ఎమ్మెల్యేలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని గురువారం ఉదయం గోశాల వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కరుణాకర్‌రెడ్డి అబద్దపు ప్రచారాన్ని, ఆరోపణలను తిప్పి కొట్టాలని కూటమినేతలు పిలుపునిచ్చారు. మరోవైపు కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేతలు కూడా భారీగా గోశాల వద్దకు చేరుకుంటారని సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో అదనపు ఎస్పీ ఎ.రవి మనోహరచారి, తిరుపతి డిఎస్పీలు ఎం.భక్తవత్సలం, ప్రసాద్, భారీగా పోలీసుబలగాలు మొహరించాయి. దీనికిముందుగానే పోలీసులు తిరుపతి నగరంలో, గోశాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకున్నారు. కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేత భూమన కూడా భారీగా కార్యకర్తలతో రాకూడదని, గన్‌మెన్‌లతోనే గోశాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని కోరారు. అయితే వైఎస్సార్సీ నుండి కొంత విముఖత రావడంతో ముందస్తుగా వైసిపి నేతలను పోలీసులు గృహనిర్భంధం చేశారు. వారిలో కరుణాకర్‌రెడ్డిని కూడా పోలీసులు గృహనిర్భంధించారు.

**ఇంటివద్దే రోడ్డుపై నిరసన:**

టిడిపి కూటమి నేతలు గోశాల వద్ద గోవుల మృతిపై నేరుగా బహిరంగ చర్చకు రావాలని భూమన కరుణాకర్‌రెడ్డికి పిలుపునిచ్చారు. అయితే దీనికంటే ముందే పోలీసులు గృహనిర్భంధం చేయడంతో, తనను గోశాలకు వెళ్లనివ్వలేదని ఏకంగా ఇంటివద్దే పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనతో అక్కడ వాతావరణం మరింత టెన్షన్‌గా మారింది. ఈ సమయంలో గోశాలను పరిశీలించడానికి తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, వైసిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూమన అభినయ్‌రెడ్డి, చంద్రగిరి ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మాజీమంత్రి ఆర్‌కె రోజా కూడా చేరుకోవడంతో కూటమి నేతలు మాటల యుద్ధం చేశారు. మరోవైపు ఎంపితో కలసి గోశాలలో ఉన్నపుడు ఓ దశలో ఇరువర్గాలు మాటామాటా చేసుకున్నారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. ఈ నేపథ్యంలో యువనేత అభినయ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్వీయూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**గుంపులుగా గోశాల వద్దకు రావద్దు:**

ఎస్వీగోశాల ఉన్న తుమ్మలగుంట ప్రాంతంకు ఏ పార్టీ నాయకులైనా గుంపులుగా రావద్దని పోలీసులు సూచించారు. కార్యకర్తలతో కాకుండా గన్‌మెన్‌లతో రావాలని, గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడి వెళ్లిపోవాలని కోరారు. అయితే అప్పటికే కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, డాక్టర్ మురళీమోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, డాక్టర్ థామస్,తిరుపతి నేతలు నరసింహయాదవ్, సుగుణమ్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, సిఆర్ రాజన్ ఇలా భారీగా చేరుకుని గోశాలలోని ఆలయం వద్ద వేచివున్నారు.

**భూమనకు స్వయంగా ఫోన్‌చేసి పిలిచిన బొజ్జల:**

గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన అబద్ధపు ప్రచారం, ఆరోపణలపై కూటమి పార్టీల నేతలు చర్చకు సవాల్ విసిరారు. దీంతో పోలీసులు బయటకు రానీయలేదని భూమన కూటమినేతలకు తెలియజేశాడు. అయితే పోలీసు ఎస్కార్ట్‌మధ్య తీసుకువస్తామని, మీ అంగీకారం చెప్పాలని, జగన్ పాలనలో అక్రమాలు జరిగాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డికి ఫోన్‌లో సంభాషించాడు. అయితే పోలీసుల నుండి అనుమతి వస్తేగానీ రానని చెప్పి ఆయన రాలేకపోయారు. దీంతో గోవుల మృతిని రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలని ప్రయత్నించిన వైఎస్సార్సీ నేతలు స్తబ్ధుగా ఉండాల్సి వచ్చింది.

# కాశ్మీర్‌ను పాక్ ఎప్పటికీ మరిచిపోదు! పాక్ ఆర్మీ-చీఫ్ ఆసీమ్ మునీర్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 17:** కశ్మీర్‌పై పాకిస్థాన్ మరోసారి నోరుపారేసుకుంది. ఇస్లామాబాద్‌కు కశ్మీర్ గొంతుకు వెళ్లే రక్తనాళం వంటిదని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ వ్యాఖ్యానించారు. కశ్మీర్‌ను పాకిస్థాన్ ఎప్పటికీ మర్చిపోదని, కశ్మీరీలను ఒంటరిగా వదిలిపెట్టబోమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రవాస పాకిస్థానీయుల సమావేశంలో పాల్గొన్న మునీర్ ఇతర దేశాల్లో ఉంటున్న పాకిస్థానీలు తమ ఉన్నతమైన భావజాలం, సంస్కృతిని మర్చిపోవద్దనీ, పిల్లలకు పాక్ చరిత్ర వివరిస్తూ ఉండాలని సూచించారు. తమ తాతలు ప్రతీఅంశంలో తాము హిందువుల కంటే భిన్నమైన వాళ్లమని భావించారనీ అదే రెండు దేశాల ఏర్పాటుకు పునాది వేసిందంటూ విషం చిమ్మారు. ప్రతి విషయంలో మనం హిందువులకంటే విభిన్నవారిమైన మన పూర్వీకులు నమ్మారు. మన మతం విభిన్నం. మన ఆచారాలు, సంస్కృతులు, ఆలోచనలు, ఆశయాలు పూర్తిగా భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనం రెండు విభిన్న దేశాలు, ఒకటి కాదు అని నమ్మారు కాబట్టే ఈ సిద్ధాంతం పుట్టింది. అందుకే పాకిస్థాన్ చరిత్రను మరిపోవద్దని మీ పిల్లలకు కచ్చితంగా చెప్పాలి. ఈ దేశాన్ని ఏర్పాటు చేయడానికి మన పూర్వీకులు చాలా త్యాగాలు చేశారు. మనం కూడా చేశాం. ఈ దేశ చరిత్రను మరిచిపోవద్దని ప్రతిఒక్కరినీ కోరుతున్నాను జనరల్ అసీమ్ మునీర్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ 13లక్షల ఆర్మీ ఏం చేయలేకపోయింది. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై మాట్లాడిన ఆయన 13 లక్షల బలమైన భారత సైన్యమే తమను ఏమీ చేయలేదనీ, ఉగ్రవాదులు పాకిస్థాన్ ఆర్మీని ఏం చేయగలరని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. బలూచిస్తాన్ వేర్పాటువాదాన్ని తమ సైన్యం అణచివేస్తుందని, మరో 10 తరాల వరకు కూడా ఉగ్రవాదులు విజయం సాధించలేరని చెప్పారు. పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలతో ఆ దేశ సైనిక నాయకత్వానికి ఇండో పాక్ ఘర్షణలను పరిష్కరించే ఉద్దేశం లేదని స్పష్టమైంది. ఆయన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందించే అవకాశం ఉంది.భారత్ కొట్టిన దెబ్బకు రియాక్షన్ ఇటీవల ఐక్యరాజ్యసమితివేదికగా శాంతి పరిరక్షక సంస్కరణ అంశంపై జరిగిన డిబేట్‌లో పాకిస్థాన్ కశ్మీర్‌పై చేస్తున్న విష ప్రచారాన్ని భారత్ ఎండగట్టింది.

## తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనా జలాంతర్గాములు!

**తైపీ, ఏప్రిల్ 17:** తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనాకు చెందిన శక్తిమంతమైన జలాంతర్గాముల కదలికలుపెరిగాయి. తాజాగా గూగుల్ మ్యాప్స్‌లో ఈ విషయం వెల్లడైంది. తైవాన్ సమీపంలోని చైనా నౌకాదళ స్థావరమైన క్వింగ్‌డావ్‌లో కనీసం ఆరు శక్తిమంతమైన జలాంతర్గాములు దర్శనమిచ్చాయి. ఎల్లోసీలో ఉన్న దీనిని చైనా తొలి సబ్‌మెరైన్ బేస్‌గా వ్యవహరిస్తారు. ఈ చిత్రాలను ఆస్ట్రేలియాకు చెందిన నావికాదళ నిపుణుడు అలెక్స్‌లక్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.జపాన్ సముద్రం, తూర్పు చైనా సముద్రజలాల్లోకి అత్యంతవేగంగా జలాంతర్గాములు ప్రవేశించేందుకు క్వింగ్‌డావ్ స్థావరం అనుకూలం. ఇక్కడ రెండు టైప్ 091, 093ఏ జలాంగర్గాములు నిలువగా.. మరో గుర్తుతెలియని సబ్‌మెరైన్‌కూడా ఉంది.

ప్రస్తుతం దానిని విచ్ఛిన్నంచేస్తుండి ఉంటారని పేర్కొన్నారు. ఇక అదే చిత్రంలో టైప్092 జలాంతర్గామి కూడా కనిపిస్తోంది. దీని స్థానాన్ని సరికొత్త టైప్ 094తో భర్తీ చేయనున్నారు. బీజింగ్‌తో ఉద్రికత్తలు పెరుగుతున్న వేళ తైవాన్ వార్షిక హన్‌కుయాంగ్ యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టింద. అవి 14 రోజులపాటు జరగనున్నాయి. 2027లో చైనా ఆక్రమిస్తుందనే అంచనాలను దృష్టింలో పెట్టుకుని వీటిని నిర్వహిస్తున్నట్లు తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ పేర్కొన్నారు.

# రైతులకు అండగా నిలవాలి

>> బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు... కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందన్నారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపేరన్నారు. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు... ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగింది అన్నారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్‌వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రతి కార్డుదారుని సకాలంలో రేషన్ అందాలన్నారు.



## తిరుమలలో అపచారాలపై పవన్ ఎందుకు మాట్లాడటంలేదు

### - మాజీ మంత్రి రోజా

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇవాళ తిరుమలలో అపచారాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడటంలేదని మాజీమంత్రి ఆర్‌కె రోజా ప్రశ్నించారు. ఎక్కడో ఏదో జరిగితే స్పందించి మాట్లాడే ఆయన తిరుమల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేసి ఎక్కడో ఏదో జరిగితే మాట్లాడే ఆయన అపచారాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. తప్పుచేసిన వారిని శిక్షించాలని ఎందుకు నిలదీయడంలేదని అన్నారు. ఇదేనా పవన్‌కల్యాణ్ చిత్తశుద్ధి..పదవులు ఇచ్చి ప్యాకేజీలు ఇస్తే నోరు పెగలదా అని రోజా వ్యంగ్య విమర్శలు చేశారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె తిరుపతికి వెళ్ళి టిటిడి ఎస్వీగోశాల వద్ద ధర్నాలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. గోశాలలో గోవుల మృతిపై మాట్లాడాలని, ప్రభుత్వంలో తప్పులపై నిలదీయాలని సూచించారు.

# రాజధానిపై నారాయణ మంత్రం

- అమరావతి రాజధానిలో పడిపోయిన ప్లాట్ల ధరలు
- ల్యాండ్‌బ్యాంక్ కోసమే ఎత్తుగడ అంటున్న రైతులు

### - ఆందోళన వద్దు మంత్రి నారాయణ

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో తమప్లాట్లకు ధరలకు రెక్కలు వచ్చిన ఆనందంలో ఉన్న రైతుల ఆశలపై నీళ్ల పోసినట్లు అయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాజధాని అవసరం కోసం ఇంకా 44వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందనిరాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ సూచనప్రాయంగా వెల్లడించారు .దాదాపు అవసరమైన వేల ఎకరాలను చుట్టుపక్కల 4మండలాల్లో సేకరించే అవకాశం ఉందని మంత్రి వివరించారు.100ఏళ్ల ముందు చూపుతో ముఖ్యమం త్రి రాజధాని అవసరాలకు ఉపయోగపడేలా అలోచనలు చేశారన్నారు.ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విమానాశ్రయం,రైల్వే జంక్షన్, పర్యాటక ప్రదేశాలు,క్రీడామైదానాలు నిర్మించే విధంగా ప్రణాళిక రూపొందించాలని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల రైతులు మాభూములు పూలింగ్‌కు ఇస్తామని ముందుకు వచ్చిన విషయం గతంలోజరిగింది,అయితే దాదాపు 60వేల కోట్లు నిధులు అమరావతి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.గతంలో కూడా సీఆర్డిఏ కోర్ కాపిటల్ విషయంలో ప్రకటనలకు విరుద్ధంగా నిర్ణయించారు.గత వారం రోజులుగా కొనుగోలు దారుల రాక గతంలో ఇచ్చిన అడ్వాన్స్ వదులుకొని మా రైతులకు కన్నీళ్ల పెట్టిస్తున్న పరిస్థితి ఏర్పడింది.ఇంత జరిగిన తర్వాత ఎలాంటి ఆందోళనవ వద్దు అనిచెప్పడం ఎంటని ప్రశ్నిస్తున్నారు.కానీ రైతులకు అందిన సమాచారం ప్రకారం ఈ ప్రకటన విడుదల చేసిన అనంతరం పక్క మండలాల్లో తక్కువ ధరలకు భూములు వస్తున్న నేపద్యంలో కొనుగోలు దారులు భూములు కొంటున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా 8వేల ఎకరాలు ల్యాండ్ సిఆర్‌డిఏ కి ఉందని చెప్పారు.కానీ ఇప్పుడు కేవలం 2వేల ఎకరాలు మిగిలిందని మంత్రి ప్రకటించారు.ఈ నేపద్యంలో మంత్రి లంక గ్రామాల్లో పర్యటించడం కొన్ని అనుమానాలకు దారీ తీస్తుందన్నారు.33,000ఎకరాలు స్వీకరించిన భూమితోపాటు ప్రభుత్వ భూములు ఉన్నాయని ఆ వివరాలు తెలియజేయకపోడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఆ భూములను కేటాయించిన వివరాలు ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.రాజధానిలో భూముల ధరలు పడిపోవడం వెనక ప్రభుత్వం లోని కొందరి హస్తం కూడా ఉందని విమర్శలు రైతుల నుంచి వినిపిస్తుంది

## భూమనను గృహనిర్భంధం చేయలేదు

### - తిరుపతి ఎస్పీ

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** గోశాలలోగోవుల మృతిపై రాజకీయపార్టీల నేతలు సవాళ్ళు ప్రతిసవాళ్ళు నేపధ్యంలో వైసిపి నేత,మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేయలేదని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వివరణ ఇచ్చారు. ఆయన్ను పోలీసులు గృహనిర్బంధం చేశారనే వార్తలను ఖండించారు. టిటిడి గోశాలకు వెళ్ళడానికి భూమనకు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే రెండు పార్టీల నేతలు ఒకేసమయంలో వెళ్లకూడదని, వ్యక్తిగత భద్రతా సిబ్బందితో మాత్రమే వెళ్ళవచ్చని సూచించామని ఎస్పీ తెలిపారు.

# అధికార బలంతో కాంగ్రెస్‌ను అణచివేయాలని చూస్తే ప్రతిఘటిస్తాం

### - సోనియా,రాహుల్‌పై అక్రమకేసులు ఎత్తివేయాలి
### - తిరుపతిలో కాంగ్రెస్ నేతల నిరసన

**తిరుపతి, ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో అధికారంలో ఉన్నామని, ఇకపై తామే ఉంటామని బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని తిరుపతి కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుపతినగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందాన్నరు. అప్రజాస్వామికంగా మోడీ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఓ కేసులో లింకుపెట్టి పార్టీ గుర్తింపును రద్దుచేయాలని కుట్రచేయడం బిజెపి నేతల అసలు రంగు బట్టబయలు అవుతుందన్నారు.



## అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసులకు అవార్డులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** నేర శోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులకు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎబిసిడి అవార్డులను అందజేశారు. ఆ మేరకు డీజీపీ కార్యాలయం నేడు సమాచార పత్రాన్ని విడుదల చేసింది.పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయూమ్‌ఆస్మి నేతృత్వంలోని టీమ్ హత్య కేసును అత్యంత సమర్ధవంతంగా శోధించినందుకు ప్రథమ బహుమతిని, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న నేతృత్వంలోని టీమ్‌కు శిశువు హత్యకు సంబంధించి 26 ఏళ్ల పాత కేసును ఛేధించినందుకు ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారు. విజయనగరం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ నేతృత్వంలోని టీమ్‌కు సైబర్ క్రైమ్ (డిజిటల్ అరెస్ట్) కేసును చాకచక్యంగా ఛేధించినందుకు తృతీయ బహుమతిని గుంటూరు జిల్లా ఎస్‌పి ఎస్ సతీష్‌కుమార్ నేతృత్వంలోని టీమ్‌కు చేబ్రోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక హత్య కేసును చాకచక్యంగా ఛేధించినందుకు కూడా తృతీయ బహుమతిపి అందజేశారు. సకాలంలో నిందితులను అరెస్ట్ చేసినందుకు పోలీస్ అధికారులను డిజిపి అభినందించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో కౌంటర్‌వేయాలని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానస్పద మృతి పట్ల దాఖలైన కేసులో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డిజిపి, సిట్ డిఎస్‌పి, సిబిఐలకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి ఘటనపై అనుమానాలు ఉన్నాయని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కెఎ పాల్ వేసిన పిల్, ఇదే తరహాలో రాజమండ్రికి చెందిన దాడి నాగేశ్వరరావు మరో పిల్‌ను కలిపి బెంచ్ విచారించింది. పోస్టుమార్టం నివేదికతోపాటు సిసిటివి ఫుటేజ్, ఇతర సాక్ష్యాలన్నింటినీ భద్రపరిచేలా పోలీసులకు ఉత్తర్వులివ్వాలని పాల్ కోరారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా తప్పుగా చెబుతున్నారని, తప్పుడు వీడియోలతో మృతిపై సందేహాలు రేకెత్తేలా చేశారని, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ ప్రణతి వాదిస్తూ, ప్రవీణ్ మద్యం తాగి బైక్ నడిపి ప్రమాదానికి గురై మరణించారని చెప్పారు. కౌంటర్ వేస్తామని చెప్పడంతో విచారణ వాయిదా పడింది.

# డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలి

### - తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలి
### - టిటిడికి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచన



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నవతరానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని ఏపి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచించింది. తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడిసేవలపై ప్రకటనలు ఇవ్వాలని,టిటిడి వసతి గృహాల్లో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వరస్వామి ,పద్మావతి అమ్మవారి చిత్రపటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిటిడి సేవలను కమిటీ సభ్యులు అభినందిస్తూ పలు అంశాలపై సూచనలు చేశారు. గురవారం ఉదయం అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుల్ల జోగేశ్వరరావు, సభ్యులు భూమా అఖిలప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డాక్టర్ వాల్మీకి పార్థసారథి, పాశం సునీల్‌కుమార్, వరుదు కళ్యాణి, పెన్మమ్మత్స వరాహా వెంకట సూర్యనారాయణరాజు, ఏలూరు సాంబశివరావు, టిటిడి ఇఒ శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణతో కలసి కమిటీ సమావేశమైంది. శ్రీవారి భక్తులకు అందిస్తున్న సేవలపై అంచనాల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం సేవలకు సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని అన్నారు. శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా సేవలందించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులూకావాలని కోరారు. గురువారం ఉదయం ఈ కమిటీ ఆలయంలోనికి చేరుకుని తొలుత శ్రీవారిని దర్శించుకున్నారు.

## గ్రామ కంఠాల సమస్య తొలగించ లేదు: కన్నెధార శివశంకర్

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త : ఇప్పటికీ** గతంలో రైతులు భూ సమీకరణ ద్వారా ఇచ్చిన భూములకు సంబందించి గ్రామకంఠాల సమస్య తొలగించలేదని పెదపరిమి రైతు కె.శివశంకర్ తెలిపారు.కొందరి రైతులకు ప్లాట్లు ఎండోమెంట్స్ ల్యాండ్లను చెరువుల్లోనూ రెవెన్యూ డొంకలు రోడ్లలోనూ కేటాయించారని వారికి న్యాయం చేయకుండానే పదేళ్ళు గడిచిందని విమరి ్శంచారు.పక్క గ్రామాల రైతులు గత ఐదేళ్ళుగా భూములిచ్చి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో చూశామని తెలిపారు.ప్రభుత్వం భూములు సేకరించే అంత ఉత్సాహం వారి సమస్యలు పరిష్కరించే విషయంలో చిత్తశుద్ధిలేదని అర్ధమైందన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే తిరిగి ఇబ్బందులు వస్తాయని రైతన్నలకు తెలిసిందని ఇలాంటి సందర్భాల్లో భూములిచ్చే విషయంలో మేము సిద్ధంగా లేమని తెలిపారు.

# మంత్రి నారా లోకేష్‌పై ట్విట్టర్‌లో పోస్టు

### - చిత్తూరులో కృష్ణవేణిపై కేసు నమోదు

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై ఎక్స్(ట్విట్టర్) వేదికగా అనుచిత వాఖ్యలు చేసిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణవేణిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త కృష్ణవేణి ఎక్స్(ట్విట్లర్) వేదికగా బుధవారం అనుచిత వాఖ్యలు చేశారు. అలాగే మంత్రి నారా లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే విధంగా ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. ఈ విషయంపై చిత్తూరు నగరంలో నివాసం వుంటున్న తెలుగుదేశం కార్యకర్త, మంత్రి నారా లోకేష్ అభిమాని శ్రీనివాసబాబు తమ అభిమాన నేత, మంత్రి నారాలోకేష్‌పై ఒక పార్టీకి చెందిన మహిళ సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అసభ్యకర మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మంత్రి నారా లోకేష్‌ను అప్రతిష్టపాలు చేసిందని బుధవారం వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ కృష్ణవేణిపై సిఆర్‌నెం.48/2025 అండర్ సెక్షన్ 196(1), 353(2), 352, 336(3), 336(4), బిఎన్‌ఎస్, 66-ఇటిఎ-2000-2008 కింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే కృష్ణవేణిని పోలీసులు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అరెస్టు చేసి ఆంధ్రకు తీసుకువచ్చి పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో కృష్ణవేణిని చిత్తూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచే అవకాశాలు వున్నాయి.

# మృతదేహం డోర్ డెలివరీ కేసులో ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావు

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య,అనంతరం అతని మృతదేహాన్ని డోర్‌డెలివరీ చేసిన కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటు చేసింది..ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు ప్రత్యేక న్యాయవాది సహకరిస్తారు. తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న కాకినాడకు చెందిన వీధి సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎంఎల్‌సీ అనంతబాబు హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ కేసు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు పోలీసుల దర్యాప్తుపై ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ న్యాయవాది హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తీవ్ర పోరాటం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో గతంలో ఇదే కేసుపై న్యాయపోరాటం చేసిన ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



## లిక్కరు స్కాంలో ఎంపి మిధున్‌రెడ్డి విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలి: హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం వ్యవహారంలో ఏపీ సిట్ జారీ చేసిన నోటీసులపై ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టునుఆశ్రయించారు. మద్యం కుంభకోణంలో ఈ నెల18న విచారణకు రావాల్సిందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు ఇచ్చింది. విచారణ సందర్భంగా న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది.విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది.లిక్కర్ స్కాంలో రేపు ఉదయం 11 గంటలకు మిథున్ రెడ్డి సిట్ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో విచారణకు రావాల్సిందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం విజయవాడలోని సీపీ కార్యాలయంలోని ఏపీ సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని, దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర సమాచారం తమకు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**కార్పొరేషన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కడప రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కడప నకాష్ వీధికి చెందిన సోను(23) జులాయి గా తిరిగేవాడు. ఇతనిపై గతంలో రెండు గంజాయి కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిన్న పోలీసులు గంజాయి కేసులో సోను అదుపులోకి తీసుకొని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. రాత్రి ఉన్నఫలంగా సోనుకు కడుపు నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
కలప & వెదురు వేలం ప్రకటన

సంఖ్య : 363/2025-ఎస్8, తేది: 15.04.2025

చింతపల్లి అటవీ డివిజన్‌లో 2025సంలో ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు కలప &వెదురు వేలం పాటలు ప్రభుత్వ కలప డిపోలలో బహిరంగ వేలం ద్వారా నిర్వహించబడును. కలప డిపో ప్రదేశము & వేలం పాట తేది: వెదురు నగరం ఏప్రిల్ నుండి జూన్ వరకు: 21వ తేది. సీలేరు: ఏప్రిల్ నుండి జూన్ వరకు: 23వ తేది. లోతుగడ్డ, ఏప్రిల్ నుండి జూన్ వరకు: 24వ తేది కాకరపాడు: ఏప్రిల్ నుండి జూన్ వరకు: 26వ తేది: ఇతర వివరాలను ఫోన్: 8985569664 & 9494395320లో పొందగలరు.

సం/-. డివిజనల్ అటవీశాఖాధికారి, చింతపల్లి.

DIPR.NO. 16145/CL/ADVT/1/1/2022-23 తేది: 17.04.2025



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇంటి నెం.8, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, సింహ ద్వారం దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం. ఫోన్ : 08942 - 270919.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకుని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **దీ.28-04-2025 సోమవారం ఉ॥11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి బ్రాంచ్ ఆవరణలలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకుని మిగిలిన బకాయి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి వసూలు చేయబడును. ఈ దిగువ తెలిపిన ఖాతాదారులు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| వ.నెం. | బ్రాంచి పేర్లు | ఖాతా నెం.లు | ఋణగ్రహీతల పేర్లు & చిరునామా | ఎన్‌పిఏ తేది |
|---|---|---|---|---|
| 1. | కాశీబుగ్గ | 030816540003344 | శాసనపురి శ్రీనివాసరావు, తండ్రి : రామేశ్వరరావు (లేటు), ఇ.నెం. 19-2-9-1, ఇందిరా చౌక్, పలాస, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్ - 532221. | 03-09-2024 |
| 2. | కాశీబుగ్గ | 030816540003627 | శాసనపురి శ్రీనివాసరావు, తండ్రి : రామేశ్వరరావు (లేటు), ఇ.నెం. 19-2-9-1, ఇందిరా చౌక్, పలాస, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్ - 532221. | 03-09-2024 |
| 3. | కాశీబుగ్గ | 030816540003343 | శాసనపురి శ్రీనివాసరావు, తండ్రి : రామేశ్వరరావు (లేటు), ఇ.నెం. 19-2-9-1, ఇందిరా చౌక్, పలాస, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్ - 532221. | 03-09-2024 |
| 4. | కాశీబుగ్గ | 030816540003501 | శాసనపురి శ్రీనివాసరావు, తండ్రి : రామేశ్వరరావు (లేటు), ఇ.నెం. 19-2-9-1, ఇందిరా చౌక్, పలాస, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్ - 532221. | 03-09-2024 |
| 5. | కాశీబుగ్గ | 030816540003342 | శాసనపురి శ్రీనివాసరావు, తండ్రి : రామేశ్వరరావు (లేటు), ఇ.నెం. 19-2-9-1, ఇందిరా చౌక్, పలాస, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్ - 532221. | 03-09-2024 |
| 6. | కొత్తూరు | 174716540008311 | కిల్లారి శేషగిరి రావు, 105, కొత్త వీధి, కడుము కొత్తూరు, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532457. | 26-12-2024 |
| 7. | లోలుగు | 097116540000614 | ఎలకల రాజా, తండ్రి : అక్కన్న, రాపాక గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532168. | 17-07-2024 |
| 8. | పార్వతీపురం | 042316630001200 | మర్రి హేమ కుమార్, ఇ.నెం. 12-25/ఎ, రామాలయం వీధి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535522. | 14-12-2024 |
| 9. | పెద పెంకి | 191716540002750 | చీమల శ్రీనివాస్, తండ్రి : అప్పల నాయుడు, పెద్ద వీధి, దేవకివాడ వంగర, బలిజపేట, ఆంధ్రప్రదేశ్ - 535557. | 29-12-2024 |
| 10. | ఆర్‌సిబి శ్రీకాకుళం | 071116540001963 | ఆనాల లక్ష్మీ ప్రసన్న, భర్త: రామచంద్రం, ఫ్లాట్ నెం.207, సూర్యప్రియ అపార్ట్‌మెంట్, విశాఖ కాలనీ, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532001. | 12-12-2024 |
| 11. | శ్రీ కూర్మం | 054216540010360 | గోరా సురేష్, తండ్రి : నరసయ్య, ఇ.నెం.15-65, చింటువలస, శ్రీకాకుళం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532404. | 14-04-2024 |
| 12. | శ్రీ కూర్మం | 054216540010361 | గోరా సురేష్, తండ్రి : నరసయ్య, ఇ.నెం.15-65, చింటువలస, శ్రీకాకుళం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532404. | 14-04-2024 |

**నియమ నిబంధనలు:** 1) వేలంలో పాల్గొనువారు **రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. వేలంలో సఫలీకృతం అయిన బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో సఫలీకృతం కాని బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 2) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 3) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) బిడ్ సొమ్ముపై జి.ఎస్.టి. వర్తించును.

తేది:17-04-2025, ప్రదేశం: శ్రీకాకుళం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# సిట్ దర్యాప్తుతో బట్టబయలు కానున్న వైఎస్ఆర్సీ బండారం

### -ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే టిటిడి గోశాల ఆవుల మరణం అంటూ డ్రామాలు
### -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తాము చేసిన తప్పుల కర్మ వెంటాడుతుందని, వారు అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అవకతవకల బండారం సిట్ దర్యాప్తుతో బట్టబయలవుతుందనే భయంతో ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు టిటిడి గోశాలలో ఆవులు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరణించినట్లు భూమన అసత్య ప్రచారాలు చేయటం మొదలు పెట్టారని, దీని వెనుక వైఎస్ జగన్మోహనరెడ్డి కుట్ర ఉందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ శరపరంపరగా ధ్వజమెత్తారు. రఘురామ్ గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సి ందిపోయి, అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని యుక్తులు పన్నుతున్నారని, కూటమి ప్రభుత్వంలో ఇలాంటి చౌకబారు ఎత్తులు చెల్లనేరవని అన్నారు. భూమన కరుణాకరరెడ్డికి దేవుడి మీద నమ్మకం లేదని, ఇలాంటి వ్యక్తిని జగన్‌రెడ్డి టిటిడి చైర్మన్ చేయటం వలన అక్కడ మాఫియా తరహాలో దేవుడి సొమ్ము దోపిడీ జరిగిందని ఆరోపించారు. టిటిడిలో 35 మంది బోర్డు సభ్యులను జగన్ నియమిస్తే హైకోర్టు కొట్టివేసిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. ఇంట్లో బైబుల్ చదువుతానంటూ తాను క్రిష్టియానిటీ అనే విషయాన్ని తానే వెల్లడించి, ఆలయ ప్రతిష్టను భంగ పర్చేందుకు కనీసం డిక్లరేషన్ కూడా ఇవ్వకుండా తిరుమలకు వచ్చి భక్తి నటించిన విషయం ప్రజలంతా గమనించారన్నారు. తిరుమలలో నెయ్యి కొనుగోళ్ళలో అవినీతి, ప్రసాదాల కల్తీ, గోశాల ఆవులకు కాలం చెల్లిన మందులు వాడటం, హరినాథరెడ్డి విజిలెన్స్ వారిని గోశాలకు రానివ్వకుండా అడ్డుకోవటం వంటి దుర్మార్గాల గురించి అందరికీ తెలిసిపోయిందన్నారు. తిరుమల శ్రీవారి పట్ల అనుచితంగా, అవినీతిగా, అక్రమంగా ప్రవర్తించేవారికి ఎలాంటి దుర్గతి పడుతుందో చరిత్ర చెబుతోందని హెచ్చరించారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గింజుపల్లి రమేష్, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, అమ్మనబోయిన రాణి, సంకా వెంకట్రావు, సంకా భాస్కర్, ఇన్నమూరి రాజు, షేక్ అన్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు వైద్య కళాశాలలకు డీమ్డ్ హోదా ఇవ్వడం కుదరదు

### వైద్య ఆరోగ్య శాఖ

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలలను డీమ్డ్ హోదా ఇవ్వకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు దరఖాస్తు చేసిన వైద్యకళాశాలల యాజమాన్యాలకు ఎన్వోసీ ఇవ్వడం సాధ్యంకాదని వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేస్తూ లేఖలు పంపింది. డీమ్డ్ హోదా ఇస్తే ఫీజులు చెల్లించే స్థోమత లేని వారు తీవ్రంగా నష్టపోతారని వైద్య ఆరోగ్యశాఖ వ్యక్తం చేసిన అభిప్రాయంతో ప్రభుత్వం ఏకీభ వించింది. రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశా లల్లో కొన్ని డీమ్డ్ హోదా కల్పించాలని కోరుతూ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం.

## లోయలో పడి దగ్ధమైన కారు - ఇద్దరికి గాయాలు

**సంగం ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** సంగం - కోరిమెర్ల రహదారిలో మలువు వద్ద కారు అదుపు తప్పి లోయలపడి మంటలు చెలరేగాయి.

కలిగిరి నుండి నెల్లూరు వెళుతున్న అదుపుతప్పి మలువు వద్ద కల్వర్టును ఢీకొని లోయలో పడి పోయింది. కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు.



కారులో మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న కొందరు కారులో ఉన్న వారిని బయటకు తీశారు. ఇద్దరు వ్యక్తులకు మాత్రం తీవ్రగాయాలు అయ్యాయి.

వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాలైన వారు నెల్లూరుకి చెందిన క్రాంతికుమార్,అజయ్,జష్వంత్ రేవంత్‌గా గుర్తించారు.సంఘటనా స్థలాన్ని సిఐ వేమారెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

18-4Pg6exHMNWJQE.qxd:18-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1



# నిర్మాణ రంగంలో అనుభవం లేని సంస్థల నుంచి ప్లాట్లు కొనుగోలు చేయవద్దు

## రెరా కార్యదర్శి

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నగరంలో విశ్వ నగరంగా రూపు దిద్దుకుంటోంది. దీంతో నగరంలో పెద్ద ఎత్తన నిర్మాణ సంస్థలు పుట్టుకువస్తున్నాయి. వీటిలో అనేక సంస్థలు నిర్మాణ రంగంలో ఎటువంటి అనుభవం లేనివి ఉండగా, మరికొన్ని సంస్థలు ప్రీలాంచ్ పేరుతో, ఇంకొన్ని సంస్థలు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ అంటూ జనాన్ని బురిడీ కొట్టిస్తున్నాయి. కనీసం స్థలాన్ని కొను గోలు చేయకుండానే మార్కెటింగ్ చేస్తూ రూ.కోట్లు మూటకట్టుకొని బోర్డులు తిప్పేస్తున్నాయి. ఇప్పటికే లెక్క లేనన్ని సంస్థలు రూ.వేల కోట్లు దండుకొని జెండా ఎత్తేశాయి. అలాగే మరికొన్ని దందాలు సాగిస్తూనే ఉన్నా యి. కనీసం వెంచర్, ప్రాజెక్టుకు అనుమతులు వచ్చాయా? లేదా? అన్న విషయాన్ని తెలుసుకోకుండా కొనుగోలుచేసే కస్టమర్లు ఉన్నన్ని రోజులు ఇలాంటి సంస్థల దోపిడీ సాగుతూనే ఉంటుంది.

తాజాగా మరో రెండు సంస్థలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరి ఆథార్టీ విచారించి జరిమానా విధిం చడమే కాకుండా కస్టమర్లకు న్యాయం చేయాలని సదరు సంస్థలను ఆదేశించింది. ముందే వసూలు చేసిన కృతికృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్, కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ అనే సంస్థ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం మేడిపల్లి సర్వే నం. 215లో శేషాద్రి ఓక్ పేరిట ప్లాట్లను విక్రయిస్తున్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా డబ్బులు చెల్లిస్తున్నారు. కానీ ప్రమోటర్స్, డెవలపర్స్ మాత్రం సేల్‌డీడ్స్ చేయడం లేదు. ఈ సంస్థకు ఎండిగా డి.శ్రీకాంత్, ఎం.శశికాంత్, డి. గోపాల్, రాధాబూక్యాలు డబ్బులు తీసుకున్నారే తప్ప ప్లాట్లు రిజి స్ట్రేషన్ చేయకపోవడంతో రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అథారిటీకి ఫిర్యాదు చేశారు. రెరాలో రిజిస్టర్ చేసు కోకుండా ఎలాంటి ప్రమోషన్ చేయరాదని, మార్కెటింగ్ చేయొద్దని, ప్లాట్లు బుకింగ్ గానీ అమ్మకాలు గానీ సాగించొద్దని రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 లోని సెక్షన్ 3(1) స్పష్టం చేస్తుంది.

శేషాద్రి సిల్వర్ ఓక్ పేరిట రెరాలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదు. కనీసం అప్లికేషన్ కూడా లేదు. కనీసం స్థానిక సంస్థల నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండిఏలో కూడా చేయలేదు. దాంతో ఈ సంస్థకు రూ.9.96 లక్షల జరిమానా విధించారు. ఇక నుంచి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వీరి నుంచి ఎవరూ ప్లాట్లు కొనుగోలు చేయొద్దని రెరా సెక్రటరీ ప్రజలకు సూచించారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ఓ డెవలపర్ పైనా రెరా యాక్షన్‌లోకి దిగింది. ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసి కొనుగోలుదారులకు అప్పగిం చడంలో జాప్యం చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే కొనుగోలుదారులు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.

శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలోని వెస్ట్రన్ గెలాక్సీ అనే కమర్షియల్ ప్రాజెక్టుపై దాఖలైన తొమ్మిది వేర్వేరు కేసులను విచారించి ఈ మేరకు ఆదేశాలిచ్చింది. 11 శాతం వడ్డీతో ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని స్పష్టం చేసింది. గోపనపల్లిలో ఈ ప్రాజెక్టులో కమర్షియల్ యూనిట్లను పలువురు కొనుగోలు చేశారు. 2022 జనవరి 26న ఇందుకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. 2024 డిసెంబర్ నాటికి ప్రాజె క్టును పూర్తిచేసి అప్పగిస్తామని ఒప్పందంలో రాసు కున్నారు. ఒకవేళ ఏదైనా జాప్యం జరిగిన చదర అడుగుకు నెలకు రూ.75 చొప్పున అద్దె చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొనుగోలుదారుల పేర్ల మీద కొలెటరల్ ప్లాట్‌ను రిజిస్టర్ చేశారు. కమర్షియల్ యూనిట్ డెలివరీ చేసిన నాడు ఆ ఫ్లాట్ తిరిగి ఇవ్వాలని క్లాజ్ పెట్టుకున్నారు. అయితే, నిర్దేశిత సమయంలోగా సంస్థ ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన పలువురు కొనుగోలుదారులు తెలంగాణ రెరాను ఆశ్ర యించారు. దీనిపై విచారణ జరిపిన రెరా... 90 రోజుల్లోగా కొనుగోలుదారులు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని రియల్టర్‌ను ఆదేశించింది. అదేవిధంగా ఆ మొత్తం అందుకున్న తర్వాత కొలెటరల్ షాట్‌ను కంపెనీకి తిరిగివ్వాలని కొనుగోలుదారులకు సూచించింది.

# కావలిలో పట్టపగలు నాలుగు ఇళ్లల్లో చోరీలు

### 43 లక్షల విలువైన బంగారు నగలు అపహరణ

### పోలీసులకు సవాళ్లు విసిరిన దుండగులు

**కావలి ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** కావలి పట్టణ టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసులకు సవాళ్లు విసురుతూ పట్టపగలు తాళాలు వేసిన నాలుగు ఇళ్లల్లో దుండగులు ప్రవేశించి దాదాపు 43 లక్షల రూపాయల బంగారు నగలు, వెండి, నగదు చోరీచేశారు. గురువారం జరిగిన ఈ చోరీలు కావలిలో తీవ్రసంచలనం సృష్టించాయి. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటిగంటలోపు తాళాలు వేసిఉన్న నాలుగు ఇళ్లల్లో దుండగులు చోరీచేసి తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు. ఈ నలుగురి ఇళ్లకు సంబంధించి ముగ్గురు టీచర్లు రోజుమాదిరిగా ఇంటికి తాళాలువేసి ఉద్యోగాలకు వెళ్లారు. టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని నార్త్ జనతాపేట, రామాలయం వీధి, కళ్యాణమండపం పక్కన వీధిల్లోని ఇళ్లల్లో ఈ దుండగులు చోరీచేశారు. లలితమ్మ నివాసంలో 50 సవర్లు తూకం కలిగిన బంగారు నగలు, దాదాపు 50వేల రూపాయల నగదు దుండగులు చోరీ చేశారు. టీచర్ లక్ష్మిప్రసన్న నివాసంలో దాదాపు 10 సవర్ల తూకం కలిగిన బంగారు నగలు చోరీకి గురయ్యాయి. టీచర్ అరుణ నివాసంలో 10వేల రూపాయల నగదు అపహరించారు. టీచర్ ఇందిర నివాసంలో దాదాపు కేజీ తూకం కలిగిన వెండిని దుండగులు చోరీచేశారు. అరుణ, ఇందిర నివాసాల్లో బంగారు నగలు గుడ్డల్లో పెట్టడంతో దొంగల కంటపడకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నట్లయింది. నాలుగు ఇళ్లు ఒకే పద్ధతిలో చోరీ చేశారు. బీరువాల్లోని గుడ్డలు చిందరవందర చేసి కొన్నిచోట్ల చోరీ చేశారు.

నాలుగు ఇళ్లల్లో పట్టపగలు చోరీజరిగిన విషయాన్ని తెలుసుకుని కావలి డీఎస్పీ శ్రీధర్, వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, టూటౌన్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. బాధితులతో మాట్లాడారు.

క్లూస్‌టీమ్ వేలిముద్రలు సేకరించింది. కావలిలో ఏ నోటవిన్నా ఈ నాలుగుఇళ్ల చోరీ ప్రస్తుతం వినిపిస్తుంది.

# జూన్ 9న ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్ బైపాస్‌రోడ్డు కూడలి సమీపంలో జూన్ 9వ తేదీన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటి, కోర్ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు భువనేశ్వరి పీఠాధిపతి శ్రీకమలానంద భారతి స్వామి వారిని కలుసుకుని ఆహ్వాన పత్రిక అందజేసి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. కోర్ కమిటి ప్రతినిధులు పి వెంగళరావు, పి నరేంద్ర, సంకా భాస్కర్, నోముల రఘు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# 97వ సారి రక్తదానం చేసిన ప్రధానోపాధ్యాయుడు నేలవెల్లి రమేష్‌బాబు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ప్రాణాపాయంలోవున్న వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆదుకోవటం ఆ ఉపాధ్యాయుడు తన జీవిత లక్ష్యంలో ప్రవృత్తిగా ఎంచుకుని ఆదర్శంగా నిలిచారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన ఒక మహిళకు గురువారం అత్యవసరంగా గర్భసంచి తొలగించే శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ సామాజిక మాధ్యమ గ్రూపు ద్వారా సమాచారం తెలుసుకున్న రమేష్‌బాబు వెంటనే వెళ్ళి రక్తదానం చేశారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ కాలేజీ చదువుతున్న రోజుల్లో అనేకమార్లు ఆయన రక్తదానం చేస్తుండటాన్ని గమనించి తాను కూడా ఆపదలోవున్న వారికి రక్తదానం చెయ్యాలని సంకల్పించానని ఇప్పటికి 97 సార్లు రక్తదానం చేశానని రమేష్‌బాబు తెలిపారు. అలాగే తన కుమారుడు నిఖిల్‌బాబు ట్రాన్స్‌కో ఏఇగా పనిచేస్తూ రక్తదానం యజ్ఞంలో భాగస్వామి అయ్యాడని, తన సోదరుడుఅప్పారావు కూడా ఇదే స్ఫూర్తితో ఆపదలోవున్న వారికి రక్తదానం చేస్తున్నాడని చెప్పారు. కాగా ఈసందర్భంగా రమేష్‌బాబును పలువురు అభినందించారు.

# యుజిసి నెట్-2025కు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో జూనియర్ రీసెర్చ్‌ఫెలోషిప్(జేఆర్‌ఎఫ్), అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల భర్తీతోపాటు పిహెచ్‌డీ చేయడానికి అర్హత సాధించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్) దరఖాస్తుల స్వీకరణను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రారంభించింది. మే 7 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు ప్రకటించింది. మొత్తం 85 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించనుంది. మే 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనుంది.

# చారిత్రక కట్టడాల వద్ద ఎటువంటి పనులు చేపట్టవద్దు


### పాతబస్తీ మెట్రో నిర్మాణంపై హైకోర్టు కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** హైదరాబాద్‌లోని పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన పిటీషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ అనే ఫౌండేషన్ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. దానిలో భాగంగా మెట్రో నిర్మాణం వల్ల పాతబస్తీలోని పలు చారిత్రక కట్టడాలు దెబ్బ తింటున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని, చారిత్రక కట్టడాలను కూలగొట్టడం లేదని కోర్టుకు తెలిపారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి అదనపు అడ్వకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కొంత సమయం కావాలని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ పాత బస్తీ లోని మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని ప్రభుత్వానికి సూచించింది. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నెల 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు, పిటిషన్‌పై తదుపరి విచారణను అదేరోజుకు వాయిదా వేసింది.

# రూ. 4వేల కోట్ల ఫీజు బకాయిలు, హాస్టళ్ల మెస్ బిల్లులు చెల్లించాలి

### డిప్యూటీ సిఎం భట్టితో ఆర్.కృష్ణయ్య చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్,పీజీ, డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని,బిసి కాలేజీ హాస్టళ్ల మెసి బిల్లులు,ఇంటి అద్దెలు,కరెంట్ బిల్లులు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో బిసి ప్రతినిధి వర్గంలో నీల వెంకటేష్, గొరిగి మల్లేష్, సతీశ్, రాజేందర్, అనంతయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య,భట్టి విక్రమార్యతో 'ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు స్క్రీమ్ ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా ఉంది. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో గత నాలుగేళ్లలో 4,000 కోట్ల బకాయిలు పేరుకపోయాయి. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నాడు. ఫీజులు ప్రభుత్వం సకా లంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యా జమాన్యాలు విద్యార్థులను ఫీజాలు ఇట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు. అలాగే నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని వ ల్ల విద్యార్థులు తీవ్ర అల్బందులకు గురవుతున్నారు. కూర గాయలు, గుడ్ల బిల్లులు, నూనెలు ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు సరుకులు సరఫరా చేసే వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లో ఉన్నాయి.అద్దెలు కూడా చెల్లించడం లేదు. యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు'అని డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన డిప్యూటీ సిఎం



హాస్టల్ మెస్ బిల్లులు, అద్దె బకాయిలు మూడు నాలుగు రోజుల్లో విడుదల చేయాలని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణను ఆదేశించారు. బడ్జెట్ విడుదల చేయకపోతే హాస్టళ్లు ఎలా నడుస్తాయని, వెంటనే విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్లు న్యాయమైనవని త్వరగా పరిష్కరించాలని తెలిపారు.

# ముగిసిన ఎస్‌ఎ-2 పరీక్షలు

### 24 నుంచి వేసవి సెలవులు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 1వ తరగతి నుంచి 9వ వరగతి విద్యార్థులకు సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్‌ఏ)-2 పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 9న ప్రారంభమైన ఎస్‌ఏ-2 పరీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం గుడ్‌ఫ్రైడే కావడంతో పాఠశాలలకు సెలవు ఉంటుంది. 9వ తరగతి వరకు విద్యార్థులకు సంబంధించిన ఎస్‌ఏ-2 పరీక్షల మూల్యాంకనాన్ని 22లోపుగా పూర్తి చేయాలని పాఠశాల విద్య శాఖ అధికారులు డిఈవోలు, ఎంఈవోలు, హెడ్మాష్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ నెల 22 వరకు మూల్యాంకన పూర్తి చేసి .. ఈ నెల 23న నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటిఎం)లో విద్యార్థులకి సంబంధించిన ఫలితాలను విడుదల చేయాలని ఇప్పటికే పాఠశాల విద్య డైరక్టర్ నరసింహారెడ్డి అధికారులకు ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతి పాఠశాలలో ఈనెల 20వ తేదీ లోపు సీసీఈ మార్క్స్ ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు.

# నేటి ప్రజావాణి 22వ తేదీకి వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఏప్రిల్ 18(నేడు) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం గుడ్‌ఫ్రైడే కారణంగా 22వ తేదీ మంగళవారానికి వాయిదా వేసారు. దరఖాస్తుదారులు ఈ మార్పును గమనించి ఏప్రిల్ 18వ తేదీ శుక్రవారం కాకుండా ఏప్రిల్ 22న (మంగళవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ప్రజావాణి అధికారులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# పిల్లలను చంపి.. మేడపై నుండి దూకి గృహిణి ఆత్మహత్య

### కుటుంబకలహాలు, ఆనారోగ్య సమస్యలే కారణమంటూ లేఖ

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఏప్రిల్ 17, ప్రభాత వార్త:** కుటుంబ కలహాలకు తోడు పిల్లలూ, తానూ ఆనారోగ్య సమస్యలతో సతమమవుతున్న ఓ గృహిణి తన ఇద్దరు కొడుకులను వేట కొడవలి తో నరికిచంపి తానూ ఆత్మహత్య చేసుకున్న సంఘటనతో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీ లేఅవుట్‌లో తీవ్రసంచలనం చోటు చేసుకుంది. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి, తేజశ్రీరెడ్డి(35) దంపతులు పన్నెండేళ్లక్రితం నగర శివారు జీడిమెట్ల పారిశ్రామికవాడకు వచ్చి గాజుల రామారం సమీపంలోని బాలాజీ లేఅవుట్ సహస్ర మహేశ్ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో నివాస ముంటున్నారు. భర్త వెంకటేశ్వర్‌రెడ్డి జీడిమెట్ల పారిశ్రామికవాడలోని గ్రాన్యువల్స్ ఇండియా కెమికల్ కంపెనీలో ఉద్యోం చేస్తు కుటుంబాన్ని పోశిస్తున్నాడు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తేజశ్రీరెడ్డి తన ఇద్దరు కుమారులైన హర్శిత్‌రెడ్డి(11)ని మొదటగా వేటకొడవలితో గొంతుకోసి చంపేసింది. అనంతరం చిన్న కుమారుడు ఆశీస్‌రెడ్డి(8)ని కూడా కత్తితో నరికిచంపిన తేజశ్రీ ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ ఆరవ అంతస్థుపైకి వెళ్లి మేడపై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారంతో జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న ఆమె చిన్నకుమారుడు ఆశీష్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మరణించాడు. అంతకుముందే ఆమె రాసిన నాలుగు పేజీల సూసైడ్ నోట్‌లో భర్త వేధింపులతోపాటు గతకొన్ని సంవత్సరాలుగా తనకు, తన పిల్లలకు తీవ్ర ఆనారోగ్య సమస్యలు ఉండటంతో పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు పేర్కొంది. దీనికితోటు కుటుంబకలహాల నేపథ్యం రాసి తనకు జీవితంపై విరక్తి చెందినట్లు పేర్కొన్నట్లు డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు.

పూర్తివివరాలను సేకరించి విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. తేజశ్రీరెడ్డి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో పాటు వివివిధ కోణాలలో శారీరక, మానసిక సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలుస్తుందని ఆయన తెలిపారు

# విద్యామంత్రిగా ఉండగా ఒక్క డిగ్రీకాలేజీ కూడా ఎందుకు రాలేదు?

### వందపడకల ఆస్పత్రి జిఒ ఇస్తే ఆపింది నీవుకాదా..?

### ఎమ్మెల్యే కడియంపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రోజు రోజుకు రెండు నియోజకవర్గాలైన జనగామ - స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేల మధ్య మాటలయుద్ధ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్దగల ఓ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి శిష్యుడు కడియం శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, చుక్క నీరు తెచ్చిన మొఖమేనా నీది అని ప్రశ్నించారు. ఇరవై ఏళ్లు ఘన్‌పూర్ ప్రజలు కడియంను తిరస్కరించారని, తిరిగి మళ్లీ గులాబీ జెండాతోనే గెలిచాడన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గానికి వందపడకల ఆస్పత్రిని మంజూరు చేయించి జీవో ఇస్తే ఆపింది కడియం శ్రీహరి కాదా అని, రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఒక్క డిగ్రీ కాలేజి ఎందుకు రాలేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. గులాబీ మాట నీ నోట ఎత్తినంత వరకు ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించారని విమర్శించారు. ఒక్క ఎకరంకు ఒక్కకాలువకు ఒక్క చెరువుకు నీళ్లు తెచ్చిన మొఖమేనా నీదని అడుతున్నానని, టీడీపీ హయాంలో నీళ్ల చుక్కలేదు.. కాంగ్రెస్ హయాంలో నలభైవేల ఆయకట్టుకు ఇచ్చింది, కేసీఆర్ హయాంలో 5.25వేల ఎకరాల ఆయకట్టు నీరు ఇచ్చిందన్నారు. 119 నియోజక వర్గాలకంటే మేమే ఎక్కువగా తరలివస్తామన్న కార్యకర్తలకు ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధి



### ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదు

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్

**వేములవాడ, ప్రభాతవార్త:** శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. గురువారం వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణం సందర్భంగా చేపట్టనున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వాస్తు ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, కాళ భైరవ స్వామి, దక్షిణామూర్తి, వీరభద్రస్వామి, ఆంజనేయ స్వామి, సూర్య భగవానుడు, జ్వాలా ముఖి వంటి 8 ఉప ఆలయాలపై తదుపరి పాటించాల్సిన మార్గం, శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవలు, ఏకాంతంగా జరుగుతాయని, ఎటువంటి లోటు పాట్లు ఉండవని తెలుపుతూ అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులను ఈ నెల 27వ తేదీన శృంగేరి పీఠం నుంచి పొందాలని అన్నారు. ఉప ఆలయాలకు ఎక్కడ కూడా అభివృద్ధి పనులలో భాగంగా మూల విగ్రహాలను కదపకుండా కాశి, జోగులాంబ దేవాలయ పరిధిలో ప్రతిపాదించిన మాదిరిగా ఎటువంటి దోషాలు లేకుండా మాత్రమే అభివృద్ధి అవుతుందని, శృంగేరి పీఠం నుంచి అనుమతులు పొంది, వారు సూచించిన మార్గాలను మాత్రమే అనుసరిస్తూ అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదని తెలిపారు. ప్రస్తుతం 76 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూసేకరణ పెండింగ్ లేదని తెలిపారు. ఆలయ నిర్మాణ పనుల మానిటరింగ్ కమిటీని జూన్ నెలలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 27 నాడు శృంగేరి పీఠం మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సమావేశంలో ధార్మిక సలహాదారులు గోవింద చారి, స్థపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఆర్అండ్‌బి సిఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, సిఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఎస్ఈ బి.లక్ష్మణ్, ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులున్నారు.

# కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి అండగా నిలిచిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** వీధి కుక్కల దాడిలో గాయపడి కోమాలో ఉన్న నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ ప్రాంతానికి చెందిన చిన్నారి హారిక వైద్యానికి సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుక

# బిజెవైఎం వినూత్న నిరసన ప్రదర్శన



బిజెవైఎం కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్‌లో కేసులో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఎఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడి చార్జి షీట్‌లో చేరి చ్చతే, దీన్ని వక్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆందోళ నలకు కౌంటర్‌గా బిజె వైఎం గురువారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించింది.

బిజె వైఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో కార్య కర్తలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ ఖైదీ దుస్తుల వేష ధారణ లో ఉన్న ఫొటోలను వినూత్నంగా ప్రద రి్శంచారు. కాంగ్రెస్ పార్టీకి, అగ్రనేతలకు వ్యతి రేకంగా కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ట్రాఫీక్‌కు పెద్దఎత్తున అంతరాయం ఏర్పడి, ఉద్రి క్తత పరిస్థితి వచ్చింది. దీంతో పోలీసులు కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా కార్యకర్తలు, పోలీసుల మధ్య వాగ్వివాదం, తోక్కిసలాట జరిగింది. అంతకు ముందు బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలను మధ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం సిగ్గు చేటని విమర్శించారు.

స్కాములు చేసిన దొంగలే పెద్ద మనుషులుగా సమాజంలో చెలామణి అవుతుంటే సమాజం సిగ్గుపడుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి చిత్తశుద్ధి ఉంటే తమ నిజాయితిని నిరూపించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇడి రాజ్యాంగ బద్ధంగా తన పనిని చేసుకుపోతుంటే నిజాయితీపరులైన ఇడి అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

# రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీంకోర్టుకు లేదు!

## సుప్రీం వ్యాఖ్యలు తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు.

ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నత మైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్ర పతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించా లన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాద న్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకో లేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాద న్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహా రాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉంద న్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తు న్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహ రిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తిం చదు అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయ వ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిం దన్నారు.



## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్ లను సందర్శించనున్నారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనున్నట్లు అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ప్రకటించింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జెడి వాన్స్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఆయన సతీమణి ఉషా వాన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనలో భాగంగా ఆయా దేశాల నేత లతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జెడి వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా వైస్ ప్రెసిడెంట్ కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం ఢిల్లీ, జైపూర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆప్రాంతా ల్లోని చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్ర మాల్లో పాల్గొననుంది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోడీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్ అమెరికా వాణిజ్య చర్చల వేళ జేడీ వాన్స్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించు కుంది. డొనాల్డ్ ట్రంప్ సర్కారు భారత్ సహా అన్ని దేశాలపై సుంకాలు పెంచిన విషయం తెలిసిందే. వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి అమెరికాలోనే పుట్టి పెరిగిన తెలుగు అమ్మాయి. ఆమె పూర్వీకులది ఏపీలోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. ఆమె తల్లి దండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరి కాకు వలస వెళ్లారు. వీరి ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో జేడీ వాన్స్, ఉషా తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్ర దాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. జేడీవాన్స్ ఉపాధ్యక్ష ఎన్ని కల్లో గెలిచేందుకు ఉష కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు అమెరికా సెకండ్ లేడీ హోదాలో ఉషా వాన్స్ తమ పూర్వీకుల దేశమైన భారత్ రావడం ఆసక్తిగా మారింది. ఈ పర్యటనలో వారి తల్లి దండ్రులకు సంబంధించిన పూర్వీకులను కూడా కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## దంపతులిద్దరూ కూర్చుని మాట్లాడుకోండి!

### సిఎం ఓమర్ అబ్దుల్లా విడాకుల కేసులో సుప్రీం సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విడాకుల కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. భార్య పాయల్ అబ్దుల్లాతో విడాకులు కోరుతూ జమ్మూకశ్మీర్ సీఎం అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 15న విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఒమర్ అబ్దుల్లా దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని సూచించింది. తమ మధ్య ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని న్యాయ స్థానంపేర్కొంది. ఈకేసులో కౌన్సిలింగ్ ప్రక్రియ విఫలమైంది. దంపతులకు మరో ఛాన్స్ ఇవ్వా లనిభావిస్తున్నాం. తమమధ్య విబేధాలకు కారణ మైన అంశాలపై శాంతియుతంగా చర్చించుకో వాలి. ఈ ప్రక్రియ మూడు వారాల్లోగా పూర్తి కావాలి” అని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది.

## చోక్సీని భారత్‌కు తరలించేందుకు కసరత్తు

### విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ అరెస్టుపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారని విదే శాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్ నుంచి పారిపోయిన చోక్సీ కోసం దర్యాప్తు సంస్థలు భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అప్పగింత విషయంలో బెల్జి యంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. చోక్సీ అప్పగింతపై విదేశాంగ శాఖ చర్చలు జరిపిందని.. బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు.

మరో వైపు 26/11 ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించే విష యంపై ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. పాక్ ఎంత ప్రయత్నించినా.. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమే ఖ్యాతి తగ్గదన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ భారత్ పర్యటనలో ప్రధాని మోడీతో సమావేశమవుతారని.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సమస్యలపై చర్చిస్తారన్నారు. అమెరికా సుంకా లపై మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం కుదు ర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి రష్యా నుంచి ఆహ్వానం అందిందని.. విక్టరీ డే వేడుకల్లో భాగస్వామ్యాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. మరోవైపు కైలాస్ మానస సరోవర్‌యాత్ర గురించి మాట్లాడుతూ.. యాత్ర విషయంలోనే త్వరలో ప్రకటన జారీ చేస్తామని.. త్వరలోనే తిరిగి యాత్ర ప్రారంభమ వుతుదన్నారు. భారత్-చైనా మధ్య ప్రత్యక్ష విమానసేవలపై మాట్లాడుతూ.. సూత్రప్రా యంగా విమాన కార్యకలాపాలు ప్రారంభమవు తాయని.. ఇందుకు రెండు దేశాలు అంగీకరించి నట్లు తెలిపారు. ఇరువైపులా సాంకేతిక ఏర్పా ట్లపై పౌర విమానాయాన అధికారులతో సమా వేశం జరిగిందని.. ఫ్రేమ్‌వర్క్‌తో సహా సంబం ధిత పద్ధతులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టంలోని అన్ని అంశాలు భారత్ అంత ర్గత విషయమన్నారు. క్వాడ్ భవిష్యత్ ఉజ్వ లంగా ఉందని.. త్వరలోనే క్వాడ్ శిఖరాగ్ర సమా వేశం తేదీలను ప్రకటిస్తారన్నారు. యుఎస్-ఇరాన్ చర్చలను సానుకూల పరిణామంగా తెలిపారు. భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై మాట్లాడుతూ బంగ్లాతో భారత్ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను ఏర్పాటు చేసుకో వాలని భావిస్తుందన్నారు. వాణిజ్య సమస్యల విషయానికి వస్తే.. గత వారం ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యంపై ప్రకటించామన్నారు.

## మస్క్‌ను పొగడ్తలతో ముంచెత్తిన పుతిన్



**మాస్కో, ఏప్రిల్ 17:** టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో సోవియట్ కాలంనాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొ రొలోవ్‌తో ఆయనను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారన్నారు. ‘మీకు తెలుసా.. అమెరికాలో మస్క్‌అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం గురించిన కలలను గొప్పగాచెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్య త్తులో నిజాలాఅవుతాయి’ అనిపుతిన్ అన్నారు. అంతకు ముందు జర్నలిస్ట్ టకర్‌కార్ల్‌సన్‌తో మాట్లాడుతూ ‘ఎలాన్ మస్క్‌కు ఎదురులేదు’ అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనాకమిక్ ఫోరమ్‌లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతుడైన వ్యాపార వేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందని పుతిన్ పేర్కొన్నసంగతి తెలిసిందే.

**స్టార్‌లింక్‌కు రష్యా నుంచి ముప్పు..**

ఓవైపు పుతిన్ మస్క్‌ను పొగుడుతున్నా.. మరోవైపు స్టార్‌లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్డ్ ఫౌండే షన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్‌లింక్ వినియోగం మొదలుపెట్టినా..2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడిం చింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్ల డించింది.

## 21,22 తేదీల్లో రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనాయకుడు లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూలు ఖరారైంది. రాహుల్ ఈనెల 21,22 తేదీల్లో అమెరికాలోపర్యటించనున్నారు. ఆ పార్టీనాయ కులు పవన్‌ఖేరా గురువారం వెల్లడించారు. ఆయన రోడ్‌ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. ఆవర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. అంతకుముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యు లతో పాటు ఇండియా ఓవర్సీస్‌కాంగ్రెస్ సభ్యుల తోను సమావేశం అవుతారని తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో రాహుల్ మూడు రోజులు యూఎస్‌లోపర్యటించారు. ఈ పర్యటన సమ యంలో ఆయన పలుకార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఆకార్యక్రమాల్లో రాహుల్ రిజర్వే షన్లు భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లా డారు. ఈవ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికిదారితీసాయి. బిజెపి ఆయన మాటల నుఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తు న్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది.

## టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కనిచోటు!



**న్యూయార్క్, ఏప్రిల్ 17:** ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల జాబితాను ప్రఖ్యాత మ్యాగజైన్ టైమ్స్ విడుదల చేసింది. అందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. కానీ ఆ జాబితాలో భారతీయులెవరికీ కూడా చోటుదక్కకపోవడం గమనార్హం. తాజాగా వెల్లడించిన జాబితాలో లీడర్స్, ఐకాన్స్, టైటాన్స్, ఆర్టిస్ట్స్, ఇన్నో వేటర్స్ ఇలా పలు కేటగిరీలుగా విభజించింది. టైమ్స్ మ్యాగజైన్ లో ప్రకటించిన పేర్లలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వా ధినేత మహమ్మద్ యూనస్, సిరియా నూతన అధిపతి అహ్మద్ అల్‌షారా, ప్రపంచ ఆరోగ్య సంస్థ టెడ్రోస్ తదితరులు ఉన్నారు.

నటి డెమి మూర్, అమెరికన్ రాపర్ స్నూప్ డాగ్, మాజీ టెన్నిస్ ఛాంపియన్ సెరెనా విలియమ్స్, పాప్ సింగర్ ఎడ్ షీరన్, గూగుల్ డీప్‌మైండ్ సహా వ్యవస్థాపకుడు హస్సాబిస్ పేర్లు ఉన్నాయి. భారతీయులు లేరు. టైమ్ ప్రకటించే ప్రభావశీలుర జాబితాలో ఈ మధ్య కాలంలో భారతీయులు లేకపోవడం ఇదే తొలిసారి. ఇక గతేడాదిలో బాలీవుడ్ నటి అలియా భట్, ఒలిం పిక్ పతక విజేత రెజ్లర్ సాక్షిమలిక్ ప్రభావ వంతమైన వ్యక్తులుగా నిలిచారు.

అంతకు ముందు ఏడాదిలో తెలుగు దర్శకుడు రాజమౌళి, బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌కు స్థానం దక్కింది. ఈసారి జాబితాలో భారత్ నుంచి ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

అయితే టైమ్ జాబితాలో ఇండియాన్స్ పేర్లు లేకపోయినా భారత సంతతికి చెందిన రేష్మ కెవల్‌రామణి చోటు దక్కింది. ప్రస్తుతం ఆమె వర్టెక్స్ ఫార్మా సీఈఓగా వ్యవహరిస్తున్నారు.

రేష్మ ముంబయిలో జన్మించారు. 11 ఏళ్ల వయసులోనే ఆమె కుటుంబం అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడింది. ఫార్మా రంగంలో రాణించిన రేష్మ, అమెరికా అతిపెద్ద బయో టెక్నాలజీకి తొలి మహిళా సీఈఓగా అరుదైన ఘనత అందుకున్నారు.

## 1000 కిలోల బంగారం కరిగించి బ్యాంకుల్లో డిపాజిట్

### యేటా వచ్చే రూ. 17.81 కోట్ల వడ్డీతో ఆలయాల అభివృద్ధి

**చెన్నై, ఏప్రిల్ 17:** తమిళనాడులోని 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన నిరుపయో గంగా ఉన్న వెయ్యికిలోలకుపైగా ఉన్న బంగారు వస్తువులను కరిగించినట్లు తమిళనాడు సర్కారు ప్రకటించింది. వాటిని 24కేరట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్‌చేసామని దీనివల్ల ఏటా రూ.17.81 కోట్లు వడ్డీరూపంలో ఆదాయం వస్తుందని సర్కారు వివరించింది. ఈ బంగారం పెట్టుబడిద్వారా వచ్చే వడ్డీ ఆ ఆలయాల అభి వృద్ధికే వినియోగిస్తామని స్టాలిన్ సర్కారు వెల్ల డించింది. హిందూ మత దేవాదాయశాఖకు సంబంధించిన ఒక విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్‌బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరుచొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోనిమ రియమ్మన్ ఆలయంనుంచి అత్యంత భారీగా అంటే 424 కిలోలబంగారం వచ్చింది. హెచ్‌ఆర్ అండ్‌సిఇ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది.



## వక్ఫ్‌సవరణచట్టంపై గడువుకోరిన కేంద్రం

### వచ్చేనెల 5కు వాయిదావేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** వక్ఫ్ సవరణ చట్టంపై విచారణను సుప్రీం కోర్టు వచ్చేనెల 5కు వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథ పరిస్థితి కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించింది. వక్ఫ్‌సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వ నాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం రెండోరోజు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని దస్త్రాలు దాఖలు చేసేందుకు వారం రోజుల గడువు కావాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అందుకు సమ్మతించిన ధర్మాసనం, ఈ సమయంలో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో నియామకాలు జరపరాదని తెలిపింది. వక్ఫ్ ఆస్తులుగా కోర్టులు ప్రకటించిన వాటిని డి నోటిఫై చేయరాదని కూడా స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం తరఫున విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా అందుకు అంగీకరించారు. దీంతో సుప్రీం కోర్టు తదుపరి విచారణను వచ్చేనెల 5కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుందు ఇవే పిటిషన్లపై బుధ వారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొల గించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్‌అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ ప్రతిపాదించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులను నియమించొచ్చని చెప్పింది. ఈ మేరకు వక్ఫ్ (సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇటీవలె పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 8 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

## బెంగాల్ 25వేలమంది టీచర్లకు సుప్రీం ఊరట

### కొత్త టీచర్లు నియమించేవరకూ కొనసాగవచ్చని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పశ్చిమ్ బెంగాల్‌లో ఉద్యో గాల నుంచి తొలగించిన 25 వేల మంది టీచర్లకు సుప్రీంకోర్టు భారీగా ఊరట కలిగించింది. కొత్త రిక్రూట్‌మెంట్ పూర్తయి.. కొత్తవారు ఉద్యోగాల్లో చేరే వరకూ వారిని కొనసాగించడానికి అనుమతించింది. విద్యార్థులు ఇబ్బంది పడకూడదని, వారిభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. బెంగాల్‌లో వెలుగుచూసిన ఉపా ధ్యాయ ఉద్యోగాల భర్తీ కుంభకోణం ఆ రాష్ట్రం లోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ గుర్తించిన సుప్రీంకోర్టు.. ఆ 25 వేల మంది టీచర్లను ఉద్యోగాల నుంచి తొలగిం చాలని ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు మాత్రం ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం డెడ్‌లైన్ విధించింది. కొత్త రిక్రూట్‌మెంట్‌కు నోటిఫి కేషన్‌ను మే 31లోగా విడుదల చేయాలని.. ఈ నియమాక ప్రక్రియ డిసెంబరు 31 నాటికి పూర్తిచేయాలని ఆదేశించింది. 9, 10, 11, 12 తరగతుల అసిస్టెంట్ టీచర్లకు సంబంధించిన మేరకు దాఖలైన అభ్యర్థనను మేము ఆమోదిం చామనే అభిప్రాయంలో ఉన్నాం. అయితే, కొన్ని షరతులకు లోబడే ఇది వర్తిస్తుంది.

కొత్త నియామకాల కోసం ప్రకటన మే 31వ తేదీ లోపల నోటిఫికేషన్ విడుదల చేయాలి.. పరీక్షతో సహా మొత్తం నియామక ప్రక్రియ డిసెం బర్ 31వ తేదీకి పూర్తికావాలి. రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ మే 31లోపు లేదా అంతకు ముందు ఒక అఫిడవిట్ దాఖలుచేయాలి. అందులో ప్రకటన కాపీతో పాటు షెడ్యూల్‌ను కూడా జతచే యాలి. తద్వారా డిసెంబర్ 31లోపు నియామక ప్రక్రియ పూర్తయినట్టు నిర్ధారణ అవుతుంది.. పై విధంగా ప్రకటన విడుదల చేయకపోతే కఠిన మైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. బెంగాల్ ప్రభుత్వం 201లో దాదాపు 25 వేల టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నియమాక ప్రక్రియ కోసం నిర్వహిం చిన పరీక్షలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టాలని కోర్టుల్లో భారీగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అర్హత లేని వారు, తక్కువ మార్కులు వచ్చిన వేలాది మంది అభ్యర్థులను టీచర్లుగా, నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అభ్యర్థుల నుంచి భారీగా లంచాలు తీసుకుని.. అర్హులైన, మెరిట్ అభ్యర్థు లను పక్కనపెట్టారని అభ్యర్థులు ఆరోపించారు. కలకత్తా హైకోర్టులో దాఖలైన పిటిషన్ల తర్వాత ఈ కుంభకోణం 2021లో వెలుగులోకి వచ్చింది. ఈ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన అభ్య ర్థులు మెరిట్ జాబితాలో పైనఉండటం.. మెరిట్ జాబితాలోలేని వ్యక్తులకు ఆఫర్ లెటర్లు రావడం, ఖాళీ ఓఎమ్ఆర్ షీట్లు ఇచ్చిన వారికి కూడా ఉద్యోగాలు వచ్చాయని అభ్యర్థులు ఆరోపించారు. ఓఎంఆర్ షీట్ల తారుమారు, మోసపూరిత ర్యాంక్ జంప్‌లు, అక్రమ నియామకాల కోసం అదనపు పోస్టులు సృష్టించడం వంటివి జరిగాయని అధికారుల దర్యాప్తులో తేలాయి. ఈ కుంభకోణంలో వందల కోట్ల రూపాయల లావా దేవీలు జరిగినట్లు ఆధారాలులభించాయి. ఇప్పటి వరకు ఇడి అధికారులు రూ.365 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు.

ఈ క్రమంలో అక్ర మాలను ఆధారాలతో సహా కోర్టులో నిరూపిత య్యాయి. దీంతో సుప్రీంకోర్టు ఏప్రిల్ మొదటి వారంలో తుది తీర్పు వెలువ రించింది. ఈ తీర్పుపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందంచారు. తన గుండె బండగా మారిందని, తాను ప్రాణాలతో ఉన్నంత కాలం ఏ ఒక్క అర్హుడు అయిన ఉపాధ్యాయుడి ఉద్యోగం పోదని వెల్లడించారు. ఇలా మాట్లాడు తున్నందుకు తనను జైల్లో వేసే అవకాశం కూడా ఉందని.. అయినా తానేమీ భయపడనంటూ వివరించారు.

## సంపత్ వినాయగర్

# హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :**

శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. 21 రోజులకు గాను రూ. 16,45,917/- అక్షరాల 16 లక్షల 45 వేల 917 రూపాయలు. బంగారం 000-002-977 మిల్లి గ్రాముల వెండి-000-098గ్రాములు 900 మిల్లీ గ్రాములు మరియు ఒమన్ రియల్-40, మలేసియా రింగ్గిట్-1, కతర్ రియల్-1 మరయు 111/- రూపాయలు చెక్ రూపములో వచ్చినట్లు ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె. శిరీష్ అండ్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టీ.ఆర్. చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులు గా బి. ప్రసాద్ వచ్చారు. దేవాలయ సిబ్బంది జీ.గోవిందరెడ్డి, డీ.ఎస్. ప్రసాద్ భక్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

# ఆరో వార్డులో వైకాపాకు గట్టి షాక్...!

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

విశాఖ మేయర్ పదవి పై కొనసాగుతున్న ఉత్కంఠ పోరులో వైకాపా కు ఎదురు గాలి తగిలింది. ఇప్పటికే వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరు గా రాజీనామాలు చేస్తున్న తరుణంలో తాజాగా మధురవాడ మాజీమంత్రి ముత్తంశెట్టి కుమార్తె ఆరో వార్డు కార్పొరేటర్ ముత్తం శెట్టి ప్రియాంక అదేబాటలో ముందుకు వెళ్లారు. గురువారం సాయంత్రం ముత్తం శెట్టి ప్రియాంక వైకాపా పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైస్ జగన్ మోహన్ రెడ్డి కి లేఖ ద్వారా ఆమె తెలియజేసింది. 24 గంటల్లో మేయర్ పీఠం కు తెర పడనున్న నేపథ్యంలో వైసీపీ గట్టి షాక్ తగిలిందని కూటమి చెప్పుకొస్తుంది.

## అవిశ్వాస తీర్మానం

# పారదర్శకంగా నిర్వహించాలి

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :**

మేయర్ పై అవిశ్వాస తీర్మానం అంశాన్ని పారదర్శకంగా నిర్వహించాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్రప్రసాద్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 తేదీన జరిగే జీవీఎంసీ అవిశ్వాస తీర్మానం పారదర్శకత గా జరపాలని తమ పార్టీ శ్రేణులు కోరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ , మాజీ ఎమ్మెల్యే విజయ కుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్టం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, మొల్లి అప్పారావు , జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు లోనై యువత తమ జీవితాలను

# నాశనం చేసుకోవద్దు

### హోంమంత్రి వంగలపూడి అనిత

(7వ పేజీ ఉంచి తరువాయి)

కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన లేకపోవడంతో యువత తాము చేస్తున్న పనుల పట్ల తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రులు కోసం ఒక్క క్షణం ఆలోచన చేయకుండా తప్పుడు మార్గాన పయనిస్తున్నారని చెప్పారు. తాము చేస్తున్న పొరపాట్ల వల్ల అటు తల్లిదండ్రులను బాధపెట్టి ఇటు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. క్షణికావేశానికి లోనై చేసే పనుల వల్ల జైలు పాలు కావాల్సి వస్తుందని అన్నారు. నేడు ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని అన్నారు. ప్రేమ అనే ముసుగులో దాడులకు పాల్పడుతూ అవతల వ్యక్తులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని వెల్లడించారు. చెడు సావాసాల వల్ల దయచేసి ఎవరు కూడా తమ భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఫోక్సో కేసులో 20 శాతం నిందితులు 18 సంవత్సరాలు లోపే వారే ఉంటున్నారని అన్నారు. 80 శాతం మంది నిందితులు 23 సంవత్సరాలు లోపు వారే ఉంటున్నారని వెల్లడించారు. చట్టాలపై అవగాహన లేక చాలామంది యువత దుందుడుకు స్వభావంతో పాల్పడుతున్నారని చెప్పారు. గంజాయి యువత భవిష్యత్ ను నాశనం చేస్తుందని అన్నారు. గంజాయి అలాగే డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. నేడు ఏయూలో చదవడం అనేది ప్రతిష్ఠాత్మకంగా కల అని చెప్పారు. రాజకీయాలకు తావు లేకుండా ఏయూకి వీసీగా రాజశేఖర్ ను నియమించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మహిళ రక్షణకు కలసికట్టుగా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. మహిళ రక్షణకు కలిసికట్టుగా కార్యక్రమానికి విశాఖలో శ్రీకారం చుట్టామని తెలిపారు. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ సీపీ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి, ఏయూ వీసి రాజశేఖర్ ,పోలీస్ అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకాల్లో విశాఖకు

# తొలి స్థానం రావాలి

(7వ పేజీ ఉంచి తరువాయి)

ప్రతి నియోజకవర్గానికి 10,000 గృహాలకు టార్గెట్‌గా ముందుకు సాగాలన్నారు. అండర్ గ్రౌండ్ కేబుల్స్ అమలు సమయంలో అన్ని శాఖల సమన్వయం ఉంటే రోడ్ల పై మరమ్మతుల అవసరం తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాలని, అవసరమైన చోట కొత్త కేంద్రాలకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. వర్షపు నీటి పారుదల, ఫ్లోరింగ్ సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. పీఎం పోషణ్, స్వచ్ఛ్ భారత్ మిషన్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, అంగన్వాడీ పునర్నిర్మాణం, ఆహార భద్రత వంటి పథకాలపై శాఖలతో సమీక్ష జరిగింది. బక్కన్నపాలెం, కొమ్మాది వంటి ప్రాంతాల్లో ఇళ్ల కేటాయింపులపై స్పష్టత అవసరమని ఎంపీ అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ, టిడ్కో ఇళ్ల అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని అన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ, కొత్త విద్యుత్ కనెక్షన్లలో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందని చెప్పారు. విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు నియోజకవర్గంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతిపాదనలు కేవలం కాగితాలపై కాక, ఆచరణలోకి రావాలని, అందుకోసం ప్రతి శాఖ బాధ్యతతో పనిచేయాలి అని అన్నారు.

## నమ్మక ద్రోహి...

# నా పెద్ద కొడుకు వంశీ

(7వ పేజీ ఉంచి తరువాయి)

వ్యక్తం చేశారు. తన మాటను కాదని వేరే పార్టీలో చేరడంపై నాగిరెడ్డి అసహనం, ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎల తన కుటుంబంలో జరిగిన పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉద్వేగంతో మాట్లాడారు. వైసీపీలో సముచిత స్థానం,అనేక పదవులు పొందిన తమ కుటుంబంలో పెద్ద కుమారుడు వంశీరెడ్డి తన మాటను సైతం లెక్కచేయకుండా జనసేనలో చేరాడని అన్నారు. తొలినుంచీ వంశీ వ్యవహార శైలి తనకు నచ్చలేదని అయినప్పటికీ సర్దుకుపోతూ వచ్చానని తెలిపారు. పార్టీ మారుతానని కానీ, ఆ ఆలోచనలు ఉన్నట్లు ఏరోజూ తనకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇంట్లో పెద్ద కుమారుడే ఇలా చేస్తాడని అనుకోలేదని ఇది తనను బాధించిందని అన్నారు. వంశీ వెళ్లినంత మాత్రాన వైసీపీకి జరిగే నష్టం ఏమీ లేదన్నారు. గాజువాకలో పార్టీ బలంగానే ఉందని మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై తన రాజకీయ వారసుడు దేవన్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఆది నుంచి తనతో దేవన్ మాత్రమే అండగా ఉన్నాడని అన్నారు. వంశీ పార్టీ మారుతున్నాడని తెలిసి మందలించడంతోగా తండ్రి అని కూడా చూడకుండా బూతులు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఎదుర్కొనే సత్తా తనలో ఉంది కనుక గాజువాక నుంచి జగన్ నన్ను బరిలోకి దించారని అన్నారు. జగన్ అంచనాలను వమ్ము చేయకుండా పవన్ కళ్యాణ్ ను ఓడించానని, అటువంటి జనసేనలో వంశీ చేరి కుటుంబ పరువు తీసారని అన్నారు. ఇకపై వంశీతో తమ కుటుంబం దూరంగా ఉంటుందని, తన ప్రాణం పోయే వరకూ జగన్ తోనే ఉంటానని, స్వలాభాల కోసం పార్టీలు మారే మనస్తత్వం తనకు లేదని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, పల్లా చిన్న తల్లి, కొండా దానియేల్, పరదేశి, రోజా రాణి, గౌను, కొయ్య భారతి, బొడ్డ గోవింద, ముఖ్య నాయకులు.. మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15 శాతం ఆస్తి పన్ను పెంపు

# నిలుపు చేయాలి

### ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ ఫెడరేషన్ వినతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :**

ఆస్తి పన్నుల పెంపు వల్ల కలిగే బాధల నుంచి ఉపశమనం పొందేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఈ మేరకు ఎమ్మెల్యే లు పి. గణబాబు, పల్లా శ్రీనివాసరావు లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ చట్టానికి సవరణ ద్వారా ఆస్తిపన్ను మదింపు పద్ధతి మార్చబడింది, అద్దె విలువ నుండి మూలధన విలువకు మార్చబడింది, దీంతో ఆస్తి యజమానులపై దీర్ఘకాలిక ఆర్థిక భారం పడిందని అన్నారు. ఆస్తిపన్ను మూలధన విలువకు అనుసంధానం చేయడం అంటే ప్రభుత్వం మార్కెట్ విలువను పెంచిన ప్రతిసారీ ఆస్తిపన్ను కూడా పెరుగుతుందని, ప్రస్తుతం ఆస్తిపన్ను ఏటా 15% పెరుగుతుంది. ఈ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుండి, పన్ను మొత్తాలు దాదాపు రెట్టింపు అయ్యాయని తెలిపారు. భవనంలో మార్పులు లేకపోయినా, ఖాళీగా ఉన్న ప్లాట్లు విక్రయించినా మూలధన (మార్కెట్) విలువపై పన్ను విధిస్తుండటంతో పెనుభారంగా మారుతోందని అన్నారు. నిర్మాణ అనుమతులు లేని కారణంగా భవనాలపై అదనపు పన్ను కూడా విధిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ నుండి షెడ్యూల్ చేయబడిన 15% ఆస్తి పన్ను పెంపును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఆలస్యమైన చెల్లింపులపై 24% పెనాల్టీని రద్దు చేయాలని, జూన్ చివరి వరకు జరిమానా లేకుండా చెల్లింపును అనుమతించాలని కోరారు. ప్రామాణిక పద్ధతులకు అనుగుణంగా భవిష్యత్ పెనాల్టీ వడ్డీని 12%కి పరిమితం చేయాలని, మార్కెట్‌లో తీవ్ర మాంద్యం నెలకొందని, ఉదా జీవీఎల్ వేలంలో ప్రాథమిక సబ్-రిజిస్ట్రార్ విలువకు 15%-20% ప్లాట్లను కూడా విక్రయించలేకపోయిందని తెలిపారు. రియల్ ఎస్టేట్ క్రాష్ అయ్యిందని, బిల్డర్లు ఇన్వెంటరీని విక్రయించలేకపోతున్నారని, ఈ సమయంలో ఆస్తిపన్ను, రేట్లు పెంచడం ఇళ్లు, ప్లాట్ల యజమానులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కసింకోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

కశింకోట మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కేవి నరసింగపల్లి సబ్ స్టేషన్ 11 కె.వి తాళ్లపాలెం ఫీడర్ %రావీ×% పి ఎమ్ ఐ పనులు కారణంగా తేది 18న శు క్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం2: గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురవానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదులపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యేనుగుతుని,%+% భీమవరం, సింగవరం, అచ్చెర్ల,కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకులవానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందనీ ఈఈ ఎస్. రామకృష్ణ తెలిపారు .తాళ్లపాలెం ఏ ఐ ఎల్ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు మార్పులు ఉదయం 4గంటల నుండి ఉదయం 8గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ ఇవ్వబడిందని, ఆయా గ్రామాల ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## భీమిలి జీవీఎంసీ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా...

### . జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలి

**భీమునిపట్నం ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**





భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ను ఉద్దేశించి సిఐటియు నాయకులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, కనీస వేతనం కూడా అమలు చేయడం లేదని, గత ప్రభుత్వం కార్మికులకు ఆప్కాస్ పద్ధతిని ప్రవేశ పెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని రద్దు చేయాలని చూస్తుందని, రద్దు నిర్ణయాన్ని వెంటనే విరమించాలని, ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని, కార్మికులకు జీవో నెంబర్ ఎంఎస్ 36 ప్రకారం కనీస వేతనాలు, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కాశీ పోస్టులలో కార్మికులను, వారి బిడ్డలకు ఆప్కోస్ ఉపాధి కల్పించాలని, జీవీఎంసీ మినిట్ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ, జీవీఎంసీలు పారిశుధ్య మలేరియా, చెత్త తరలించే ఎంఎస్ఎఫ్ డ్రైవర్లు, నీటి సరఫరా యుజీడి కార్మికులు, డేటా ఎంటర్ ఆపరేటర్లు నీ పర్మినెంట్ చేయాలని, జనాభా ఆధారంగా సిబ్బందిని పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించాలని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, క్లాప్ డ్రైవర్ ఎంప్లాయ్ గాకార్మికులను గుర్తించాలని, తదితర డిమాండ్లతో భీమిలి జోనల్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించారు. సమస్యలన్నీ పరిష్కారం చేయాలని, లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్. అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు, జి.సురేష్, ఎం. చిన్న బాబు, ఎం. శ్రీను, ఎర్న్ బాబు, జగన్నాథం, జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యం అరుంధతి నక్షత్రంలా మారింది

### కేసులతో ప్రతిపక్షాలు లేకుండా అణిచివేస్తున్నారు

### ప్రజా సమస్యలు వదిలేసి, వక్ఫ్ బోర్డు సవరణ దేనికి

### మాజీ కేంద్ర మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు చింతా మోహన్




**విశాఖపట్నం ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

దేశంలో ప్రజాస్వామ్యం అరుంధతి నక్షత్రంలా మారిందని, ప్రశ్నించేవారు లేకుండా ఈడీ - కేసులతో ప్రతిపక్షాలను అణిచి వేయాలని చూస్తున్నారని మాజీ కేంద్ర మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు చింతా మోహన్ అన్నారు. గురువారం ఉదయం దాబాగార్డెన్స్, విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ కోసం మాట్లాడటం చూసాను, ప్రభుత్వ కాంట్రాక్ట్స్ లో వర్గీకరణ కావాలని, ఆ దిశగా చంద్రబాబు చట్టం తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పనుల్లో ఎస్సీలకు ప్రాధాన్యత ఎక్కడుందో చంద్రబాబు చెప్పాలని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు చంద్రబాబు ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న పేదల కోసం బాబు ఆలోచించాలని, అన్ని రంగాల్లో వర్గీకరణ కావాలని కోరారు. ప్రభుత్వ పనుల్లో 24 శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న సమస్యలను వదిలేసి అంత తొందరగా వక్ఫ్ చట్టం ఎందుకు తీసుకొచ్చారని, వక్ఫ్ చట్టం నిలబడదన్నారు. హైకోర్టు జడ్జి నివాసంలో డబ్బు దొరికితే ఈడీ, సిబిఐ ఏం చేస్తుందని, ఈ అంశంపై పోలీసులు ఎందుకు కేసు కట్టలేదో, ఆ డబ్బు ఎక్కడిదో 24 గంటల్లో సమాధానం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఆ డబ్బు ఓ మాజీ ప్రధాన న్యాయమూర్తిది అంటున్నారని, మరి జడ్జి విషయంలో ఈడీ, సిబిఐ ఏం చేస్తున్నాయి అని మండిపడ్డారు. రాష్ట్రంలో సమస్యలు నిరుద్యోగ సమస్య నివారణకు సీఎం చంద్రబాబు పాటు పడాలని ఆయన సూచించారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొన్నారు.

# స్టీమ్ కోల్ దిగుమతిలో జంట రికార్డులు

(7వ పేజీ ఉంచి తరువాయి)

విజయాన్ని 14 ఏప్రిల్ 2025 మధ్యాహ్నం 2.00 గంటల నుండి 16 ఏప్రిల్ రాత్రి 9.00 గంటల మధ్య సాధించారు. మెస్సర్స్ జే.ఎస్.డబ్ల్యు %డ% భూషన్ వారు స్టీమ్కోల్లు దిగుమతి చేసుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ డా. ఎం. అంగముత్తు, ట్రాఫిక్ మేనేజర్ మరియు అతని బృందాన్ని ప్రశంసించారు. వీజీసీబీ యొక్క అత్యుత్తమ ప్రదర్శన మరియు సమర్థవంతమైన కార్గో నిర్వహణ పట్ల అభినందనలు తెలిపారు.

## రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా

# తగిన చర్యలు తీసుకోండి : సిఎస్

**విశాఖపట్నం,17 ఏప్రిల్: ప్రభాతవార్త**




ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి తాగునీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యాచరణ ప్రణాళిక,స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధిగమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లను సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ,మరమ్మత్తులు,తాగునీటి చెరువులను నీటితో నింపడం,చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ సెల్ లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి సకాలంలో వాటిపై స్పందించి తక్షణం పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు. అదే విధంగా తాగునీటికి సంబంధించి పబ్లిక్ గ్రీవియెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్(పిజిఆర్ఎస్),వివిధ ప్రసార మాధ్యమాలు,కరువు మానిటరింగ్ సెల్,కాంటాక్ట్ సెంటర్ టోల్-ఫ్రీ నంబర్ -1902 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి వాటిని సకాలంలో పరిష్కరించాలని సిఎస్ ఆదేశించారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లోను ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుని కాలువలకు అడ్డుకట్ట వేసి చెరువులకు నీటిని మళ్ళించి వాటిని పూర్తిగా నీటితో నింపాలని అన్నారు. భూగర్భ జల ఆధారిత ప్రాంతాల్లో బోర్ బావులను ఫ్లష్ చేయడం,లోతు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. చేతి పంపులు,పవర్ బోర్ లకు తక్షణ మరమ్మత్తులు నిర్వహించి అవి సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. ఇదే సమయంలో అన్నిమండలీటి పంపిణీ లైన్లు,పంపింగ్ మెయిన్‌లను పూర్తిగా తనిఖీ చేసి నీటి లీకేజీలను అరికట్టాలని,విద్యుత్ అంతరాయం కలిగితే నీటి సరఫరాలో ఆటంకం కలగకుండా స్టాండ్ బై జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తాగునీటికి ఇబ్బంది గల ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటి పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి పట్టణ స్థానిక సంస్థలోను తాగునీటికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల సెల్ ను ఏర్పాటు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. అంతేగాక ధాతలు,ఇతర సంస్థల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి కాలుష్యం వల్ల వ్యాధులు ప్రబల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు. అనంతరం స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ఆయన సమీక్షిస్తూ ప్రతినెలా స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా కార్యాలయాలు,పరిసరాలన్నిటినీ పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సిఎస్ విజయానంద్ చెప్పారు. ముఖ్యంగా వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్ధాల(ఇ-వేస్ట్)సక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని దీనిపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ-వ్యర్ధాల సేకరణపై శిక్షణ ఇవ్వాలని తద్వారా ఈ-వ్యర్ధాలు అన్ని విభాగాలలో గుర్తించి వాటిని సక్రమంగా పారవేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వారానికి ఒకసారి ఈ-వ్యర్ధాల సేకరణ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఈ-వ్యర్ధాల ప్రాసెసింగ్ పై సాంకేతిక సహకారాన్ని అందించేందుకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తగిన తోడ్పాటును అందిస్తారని తెలిపారు. ఈ-వ్యర్ధాలను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు పోస్టర్లు, కరపత్రాలు,ప్రకటనలు,సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కలిగించాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. ఈవీడియో సమావేశంలో జీవిఎంసి ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా,ఎంఏయుడి ఎవిఎఎస్,పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్,స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనగా వర్చువల్ గా వివిధ జిల్లాల కలక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 18 ఏప్రిల్ 2025








# 15 శాతం ఆస్తి పన్ను పెంపు నిలుపు చేయాలి

ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ ఫెడరేషన్ వినతి

6 లో

## మహిళల రక్షణకు..

# సర్కార్ భరోసా..!

- చెడు వ్యసనాలకు లోనై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు
- హోం మంత్రి వంగలపూడి అనిత



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :** చెడు వ్యసనాలకు లోనై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెూం మంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు. గురువారం విశాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వియంఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరినాలో మహిళల రక్షణకు కలిసికట్టుగా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో మొదటిసారిగా విశాఖ లో మహిళ రక్షణకు కలిసికట్టుగా

తరువాయి 6లో..

## నమ్మక ద్రోహి...

# నా పెద్ద కొడుకు వంశీ

వంశీ నా కొడుకు అయినందుకు సిగ్గు పడుతున్నా..

నా రాజకీయ వారసుడు దేవన్ మాత్రమే

నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకూ వైసీపీ లో కొనసాగుతా

సమావేశంలో కంటనీరు పెట్టుకున్న తిప్పల నాగిరెడ్డి...

**గాజువాక, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :** వైసీపీలో కార్పొరేటర్ గా కొనసాగుతూ తాజాగా నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జనసేనలో చేరిన 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి తీరుపై తండ్రి, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తీవ్ర ఆగ్రహం

తరువాయి 6లో..



## ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకాల్లో విశాఖకు

# తొలి స్థానం రావాలి

ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్

ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన విస్తృతంగా జరిగిన "దిశా" సమీక్షా సమావేశం

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చ



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :** విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ అధ్యక్షతన గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కో%-%ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్ రావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణు కుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చ జరిగింది. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనను ప్రజల వరకు తీసుకెళ్లేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,

తరువాయి 6లో..

## విశాఖలో ఇన్ ఛార్జ్ మంత్రి వీరాంజనేయస్వామి


# సుడిగాలి పర్యటన



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :** విశాఖ ఇన్చార్జి మంత్రి డాక్టర్ డోలా బాల ఆంజనేయ స్వామి గురువారం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తో కలిసి సుడిగాలి పర్యటన జరిపారు. ద్వారకా నగర్ లో ఉచిత డీఎస్సీ శిక్షణా కేంద్రం, మధురవాడలో కళాశాల ఎస్సి వసతి గృహం సందర్శించారు. డీఎస్సి శిక్షణ కేంద్రంలో క్లాస్ రూమ్ లో విద్యార్థులతో పాటు కూర్చుని సిబ్బంది బోధనా తీరును పరిశీలించారు. అభ్యర్థుల సమస్యలు, శిక్షణ కేంద్రంలో అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్సి అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పనకు మా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో 3,400 మంది పేద విద్యార్థులకు ఉచితంగా డీఎస్సి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో గురుకులాల్లో నీట్ శిక్షణ కేంద్రాల్ని 3 నుంచి 10 కి పెంచామన్నారు. ఎస్సి, ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేస్తామని, కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలోనే రూ. 300 కోట్లతో కొత్త ఎస్సి హాస్టల్ల నిర్మాణం, గురుకులాలు, వసతి గృహాల్లో మరమ్మతులు, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం

## స్టీమ్ కోల్ దిగుమతిలో

# జంట రికార్డులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :** విశాఖపట్నం పోర్టు అథారిటీ లో అంతర్భాగంగా ఉన్న విశాఖ జనరల్ కార్గో బెర్త్ , స్టీమ్ కోల్ నిర్వహణలో జంట రికార్డులను నెలకొల్పింది. 24 గంటల్లో రికార్డ్ స్థాయిలో స్టీమ్ కోల్, 74001 మెట్రిక్ టన్నుల రోజువారీ దిగుమతి రేటు ను నమోదు చేయడం, అనే రెండు అంశాలలో సరికొత్త రికార్డులు నమోదు అయ్యాయి. ఎంవీ గినా ఓల్డెన్ డ్రాఫ్ అనే కేప్-సైజ్ నౌక నుండి మొదటి 24 గంటల్లో రికార్డు స్థాయిలో 1,06,190 మెట్రిక్ టన్నుల స్టీమ్ కోల్ ను దిగుమతి చేసారు. మొత్తం 1,64,960 మెట్రిక్ టన్నుల స్టీమ్ కోల్‌ను కేవలం 53.5 గంటల్లో దిగుమతి చేయడం ద్వారా, వీజీసీబీ లో 74,001 మెట్రిక్ టన్నుల రోజువారీ నిర్వహణ రేటును నమోదు చేసింది. ఈ అద్భుత

తరువాయి 6లో..



## సంపత్ వినాయగర్

# హుండీ లెక్కింపు

వివరాలు 6లో..

# ఆరో వార్డులో వైకాపాకు గట్టి షాక్...!

వివరాలు 6లో..





## అవిశ్వాస తీర్మానం

# పారదర్శకంగా నిర్వహించాలి

6 లో

## వాట్సాప్ నెంబరు ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు

# పొందవచ్చు

వాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యతను తెలుపుతూ

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ, కలెక్టర్



**విశాఖపట్టణం, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన 9552300009 వాట్సాప్ నంబర్ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చని విశాఖ ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని, సులభతర రీతిలో సేవలు పొందాలని సూచించారు. హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారా ప్రజలు తమకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం కలెక్టరేట్లో ఎమ్మెల్యే పల్లా, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించిన వారు ఈ మేరకు సూచనలు చేశారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాల నుండి సౌత్ జోన్ యూనివర్సిటీ గేమ్స్‌కు నలుగురు విద్యార్థులు ఎంపిక



మాధవధార :ఏప్రిల్ 17 ప్రభాతవార్త

సత్య డిగ్రీ పీజీ కళాశాల నుండి సౌత్ జోన్ యూనివర్సిటీ గేమ్స్ 2024- 25 కు నలుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు.ఆంధ్రా యూనివర్సిటీ గేమ్స్ 2024-25 లో వీరు అంతర్ కళాశాల పోటీలలో విజేతలుగా నిలిచి సౌత్ జోన్ పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల సంచాలకులు శశి భూషణ రావు తెలిపారు.వీరిలో డిగ్రీ ప్రథమ సంవత్సరంకు చెందిన శ్రీవల్లి,రమ్య,వరలక్ష్మి,సేతు మాధవి ఎంపిక అయ్యినట్లు తెలిపారు.వీరు ఈ నెల 18 నుంచి 28 వరకు రాజస్థాన్ లో జరగబోయే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారన్నారు.నలుగురు విద్యార్థులు క్రీడలలో బాగా రాణించి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటలని అభినందించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి,ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## కేంద్రాలు నిర్వహణపై అంగన్వాడీ సిబ్బందికి అవగాహన





ఆనందపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయిలో పోషణ పక్సోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్న ప్రాసనలు, బరువు తక్కువగా ఉన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిమాణం గురించి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. బరువు తగ్గి సాధారణ స్థితికి వచ్చిన తొమ్మిది మందికి బహుమతులు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణిలకు, బాలింతలకు పిల్లలకు ఇచ్చే ఆహార పదార్థాలను ఎలా తయారు చేయాలి అన్న విషయాలపై స్టాల్ ను ఏర్పాటు చేసి తల్లులకు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఆనందపురం ఎంపీడీఓ వి. జానకి, సీడీపీఓ ఎం.శ్రీదేవి డీ.టీ ఎల్. చేతన్ కుమార్, సూపర్ వైజర్ పి.వి.వి. రత్నం, జె.రేఖవాణి, సీతవో శ్రీనివాసరావు, పార్వతమ్మ పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆందోళన



ఆనందపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

తమకు తాగు నీటి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లొడగలవాని పాలెం ఎస్సీ కాలనీ వాసులు గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర దళిత సంఘాల నాయకుడు భాగం గోపాలరావు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ వాసులకు చాలా ఏళ్లుగా తాగునీటి సమస్య ఉన్నా ఎవరూ పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ వాసులకు వెంటనే మంచి నీటిని అందించాలని లేదంటే ఆందోళన ఉదృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సియ్యాద్రి రాంబాబు, బోని సన్నిబాబు, ప్రసాద్, ముకుంద, యాగాటి రామారావు, శివ, దశరథ్ పాల్గొన్నారు.

## లేజర్ రిఫ్రాక్టీవ్ సర్జరీ ఒక లోతైన పరిశీలన

### నేత్ర వైద్యురాలు డాక్టర్ మరియాబషీర్



ఆరిలోవ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది లేజర్ సోర్స్ ఉపయోగించి కళ్ళలోని కార్నియా వొంపును సరిదిద్దడం ద్వారా రోగిని కళ్లద్దాల అవసరం లేకుండా సహాయపడే ఓ ప్రక్రియని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యులు డాక్టర్ మరియా బషీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లేజర్ రెఫెక్టివ్ సర్జరీలు అనేక రకాలుగా ఉంటాయని, కంటి నిర్దిష్ట అవసరాలు ఆధారంగా నేత్ర వైద్యులు సూచిస్తారు. లక్షలాది మంది సంతృప్త రోగులతో లేసిక్ 30 సంవత్సరాలకు పైగా నిర్వహించబడుతుందని ఈ చికిత్స ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు ఎన్నో దాఖలు అయ్యాయి అన్నారు. ఈ చికిత్స ద్వారా చాలామంది లేదా అంతకంటే మెరుగైన దృష్టిని పొందినప్పటికీ ఇది మీలో వృద్ధాప్యాన్ని రాకుండానో, మీ దేహంలో సహజ మార్పులు జరగకుండానో ఆపదని, అందువల్ల అరుదైన సందర్భాలలో దూరాలను చూడటానికి కళ్లద్దాల అవసరం కావచ్చు. లేజర్ రెపెక్టివ్ సర్జరీ అనేది అందరికీ ఒక విధంగా పనికొచ్చే పరిష్కారం కాదు ప్రతి ఒక్కరికి సరైన ప్రక్రియను నిర్ణయించడానికి కంటి పరీక్షలు పూర్తిగా చేసినప్పటికీ ఇది సంతృప్తికరమైన అద్భుత ఫలితాలను అందిస్తుందని మరియా బషీర్ తెలిపారు

# రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో అనకాపల్లి యువకునికి ద్వితీయ స్థానం



అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాత వార్త :

కృష్ణాజిల్లా గుడివాడలో ఈనెల 13న జరిగిన ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల పోటీలలో జూనియర్ విభాగంలో అనకాపల్లికి చెందిన అవినాష్ పవర్ జిమ్ సభ్యులు ఇళ్ల ప్రవీణ్ కుమార్ (59 కేజీల విభాగం )రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గురువారం అవినాష్ పవర్ జిమ్ లో ప్రవీణ్ కుమార్ ను జిమ్ చైర్మన్ , న్యాయవాది ఐ.ఆర్.గంగాధర్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ శారీరక ,మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అనకాపల్లి జిల్లాకి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన ప్రవీణ్ కుమార్ నీ అభినందించారు. ప్రవీణ్ కుమార్ ని ఆదర్శంగా చేసుకొని మరింత మంది పోటీలలో పాల్గొవాలని కోరారు. మంచి ఆహార అలవాట్లతో పాటు శారీరక దృఢత్వం కోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిమ్ మేనేజర్ గొర్లి స్వామి గౌడ్ ,యువ న్యాయవాది అవినాష్ ఇళ్ల, బుద్ధ గణేష్, పి.సంతోష్, శ్యామ్, కే . ప్రేమ్ ,ఏ .అనిల్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ముత్యాలమ్మ షటిల్ టోర్నమెంట్

చింతపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త.

ముత్యాలమ్మ ఆలయం మైదానంలో శుక్రవారం నుంచి షటిల్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్టు నిర్వా హకులు తారక్, రాము తెలిపారు. గురువారం నిర్వాహకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి జాతర పురస్కరించుకుని జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం ఐదు గంటలకు క్రీడాపోటీలు ప్రారంభంకానున్నాయన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 9491258204, 8500567056 నంబర్లకు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకొని క్రీడలు ప్రారంభసమయా నికి గంట ముందు హాజరుకావాలన్నారు. ఈక్రీడల్లో ప్రథమ స్థానం సొంతం చేసుకున్న క్రీడాకారుల కు రూ.25వేలు, ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులకు రూ.15వేలు నగదు బహుమతులు, జ్ఞాపిక అందజేయడం జరుగుతుందన్నారు.

## నేటి మీకోసం రద్దు

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్,17, ప్రభాతవార్త

ఈ నెల 28 వ తేదీబిశుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రభుత్వ సెలవు దినం పురస్కరించుకొని ప్రతి శుక్రవారం పాడేరు ఐటీడీఏలో జరగనున్న ప్రజా ఫిర్యాదుల విభాగం మీకోసం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలెవరు ఫిర్యాదులు విజ్ఞాపనలు అందజేయడానికి శుక్రవారం రావద్దని కలెక్టర్ సూచించారు

# నాదేండ్ల సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్న తిప్పల వంశీరెడ్డి

### వార్డ్ అభివృద్ధి కోసమే జనసేనలో చేరాను

### 74వ కార్పొరేటర్ వంశీ రెడ్డి

గాజువాక,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:

జీవీఎంసీ 74వ వార్డ్ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి,జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ,మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి జనసేనలో చేరినట్లు తెలిపారు. కాగా వార్డ్ అభివృద్ధి కోసం,అలాగే జనసేన సిద్ధాంతాలు,పవన్కళ్యాణ్ వ్యక్తిత్వం నచ్చి పార్టీ కండువా కప్పుకున్నానని వంశీ తెలిపారు.



## జీవీఎంసీ మేయర్‌పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం సమావేశంపై కలెక్టర్ సమీక్ష



విశాఖపట్నం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

19న శనివారం జీవీఎంసీ మేయర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నిర్వహించుచున్న కార్పొరేషన్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడ్డ రో అధికారులు మరియు ఐడెంటిఫికేషన్ అధికారులకు తగు సూచనలపై విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం జీవీఎంసీ అధికారులతో జీవీఎంసీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 19న జరుగబోవు జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడిన రో అధికారులు మరియు ఐడెంటిఫికేషన్ అధికారులకు విశాఖ జిల్లా కలెక్టర్ సంబంధించిన సూచనలను చేశారు. కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాగణంలోనికి ప్రవేశించిన పిదప తమ తమ మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవలసినదిగా సూచించామని, ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డ్ మెంబర్ల తో పాటు ఇతరులను ఎవరిని కూడా కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి అనుమతించబడదని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటి కార్డు తో హాజరు కాగలరని కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

## ఆస్తి, ఖాళీ జాగా పన్నుల చెల్లింపుదారులకు సదావకాశం

### జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు, ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వడ్డీ పై 50 శాతం రాయితీ 31 మార్చ్ 2025 తేదీతో ముగిసినప్పటికీ, ఆ నెలలో ప్రభుత్వ సెలవులు అధికంగా ఉన్నందున చాలా మంది తమ ఆస్తి పన్నుల చెల్లింపులను వినియోగించు కోలేనందున వారి కొరకు మరోక అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులపై 50 శాతం వడ్డీ రాయితీని ఈనెల 30 వరకు చెల్లించుకునేందుకు పొడిగించిందని, ఈ సదవకాశాన్ని ఆస్తి, ఖాళీ జాగా పన్నుదారులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అనగా ఈనెల 1వ తేదీ నుండి 2026 మార్చి 31 వరకు ఆస్తి, ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తంలో 30/04/2025 లోగా చెల్లించిన యెడల ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీను ప్రభుత్వం కల్పించిందని కావున గృహ మరియు ఆస్తి పన్ను చెల్లింపు దారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని కూడా వినియోగించుకోవాలని జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ తెలిపారు. నగర ప్రజల సౌకర్యం కొరకు ప్రతి వార్డు సచివాలయ పరిధిలోని ఇంటి యజమానులు వారి గృహం వద్దకు వచ్చే సచివాలయం కార్యదర్శిని సంప్రదించి ఆస్తి పన్ను బకాయిలను డెబిట్, క్రెడిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చని లేదా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ కార్యాలయాల సౌకర్యం కేంద్రాలలో గాని, ఐ.డి.బి.ఐ సిరిపురం, ఐ.సి.ఐ.సి.ఐ ద్వారకా నగర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధురవాడ, యాక్సిస్ బ్యాంక్ రామ్ నగర్ బ్రాంచీలలో చెల్లించవచ్చినని జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ తెలిపారు.

### నేడు పలు ప్రాంతాలకు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

ఆనందపురం 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవి పెద్దిపాలెం ఫీడర్, ఆనందపురం లైన్ మెయింటెనెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆపరేషన్, జోన్ -3,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా మండలంలోని ఆనందపురం సుఖీభవ లేఅవుట్, పొడుగుపాలెం, చందక, కుసులవాడ, గొట్టిపల్లి, జగన్నాధపురం, వెంకటాపురం, తదితర ప్రాంతాల గృహ , పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ ఈ శ్రీనివాసరావు తెలిపారు.

### మద్దిగ్రామంలో రామకోటి ఆశ్రమం, దుర్గాకాశీ విశ్వేశ్వరస్వామి

## ఆలయాల వార్షికోత్సవాలు



పద్మనాభం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :



మండలంలో మద్దిగ్రామంలో లక్ష్మినాయుడు కళ్లాల వద్ద ఉన్న రామకోటి ఆశ్రమం,దుర్గాకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాల వార్షికోత్సవాలు ఈనెల 23న నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త కనకల బంగారునాయుడు చెప్పారు. ఈ సందర్భంగా అఖిలాంధ్ర సాదు పరిషత్ అధ్యక్షులు,ఆశ్రమ పీఠాధిపతులు పరమాత్మనందగిరిస్వామి ఆధ్వర్యంలో పూజలు, సమావేశాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు జరుగుతాయని ఆయన అన్నారు. అదే రోజున మద్యాహ్నం ఆశ్రమ ఆవరణలో బారీ అన్నసమారాధన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ద్విచక్ర వాహన మోడల్ యువతకు హుందాతనం వస్తుంది

### వాహనాన్ని నడిపేటప్పుడు యువత మరింత జాగ్రత్తలు తీసుకోవాలి :ఎంపీ శ్రీ భరత్

విశాఖపట్నం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త




యువత ద్విచక్ర వాణి నడిపినప్పుడు తలకు హెల్మెట్ పెట్టుకొని ట్రాఫిక్ సిగ్నల్ పాటిస్తూ పక్క వాహనాలకు ఇబ్బంది కలగకుండా వాహనాన్ని నడపాలని శ్రీ భరత్ సూచించారు. గురువారం పెద్ద వాల్తేర్ లోగల ఓరా మోటార్స్ లో ఆయన క్రికెటర్ భరత్ తో కలిసి నూతన వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ యువతకు ద్విచక్ర వాహనాల్లో కొత్త మోడల్స్ ఒక హుందాతరాన్ని ఇస్తుందని వాటిని హుందాగానే వాడాలని ఆయన సూచించారు. ముందుగా వాహనాన్ని ప్రారంభించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రికెటర్ భరత మాట్లాడుతూ నోయల్లో రూపొందించిన మోడల్ అయినా ఆర్ఎస్ 457 ఎంతో ఆకర్షణీకరణంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ చందు తిప్పల, ఎం . క్రాంతి కుమార్, ఓరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి కృష్ణ కాంత్, అడుసు మల్లి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వనాల మధ్య జగన్మాత ఆలయం
## రేబాక వెళ్దాం..సమ్మర్‌లో సేద తీరుదాం
**-రోజు రోజుకూ పెరుగుతున్న భక్తుల తాకిడి -కోరిన కోర్కెలు తీర్చే గూడుపమ్మ తల్లి**



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



పచ్చగా వుండే పల్లెల్లోని పంట పొలాల్లో లే అవుట్లు, అపార్ట్మెంట్లు కనబడుతున్నాయి. చాలా చోట్ల తోటలను కూడా నరికి లే అవుట్లు వేసేస్తున్నారు. ఒక ఎప్పుడు వేసవి వచ్చిందంటే మాకేం పర్వాలేదు..మా తోటల కింద, చెట్ల కింద సేద తీరవచ్చు అనుకునే వారు. కానీ ఆ పరిస్థితి ఎక్కడా కన్పించలేదు. కానీ నక్కపల్లి మండలం రేబాక గ్రామం మాత్రం వేసవిలో స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర వాతావరణంతో పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. అందుకే వేసవి ఆరంభంలోనే రేబాక గ్రామంలోని గూడుపమ్మ ఆలయానికి భక్తులు కుటుంబాలతో వచ్చి, పచ్చని వనాల మధ్య సేద తీరుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ సందడి చేస్తున్నారు. 300 ఏళ్ల చరిత్ర వున్న గూడుపమ్మతల్లి ఆలయాన్ని ఇటీవల శక్తి కేంద్రంగా మార్పు చేశారు. అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో పాటు, అనేక దేవతామూర్తులను, 101 గ్రామదేవతలతో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు. అయితే ప్రధాన ఆలయం కట్టినప్పుడు గాని, ఉపాలయాలు నిర్మించినప్పుడు గానీ చెట్లను, వాటి కొమ్మలను కూడా తొలగించకపోవడం గొప్ప విషయం.అందుకే రేబాకలోని గూడుపమ్మ ఆల యం పచ్చని వనాల మధ్య అలరారుతోంది. విశాలమైన ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తుల విగ్రహాలతో పాటు, అనేక కట్టడాలు, ఉపాలయాలు పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఎండ తీవ్రత లేకుండా ఈ క్షేత్రం వద్ద రోజూ అనేకమంది సేద తీరుతున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు అమ్మవారిని దర్శించుకున్న తరువాత ఇక్కడే వంటలు చేసుకుని కుటుంబంతో కలిసి భోజనం చేసి, ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడుపుతున్నారు. ఆదివారం, మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఎక్కువ మంది ఇతర మండలాలకు చెందిన వారు ఇక్కడకు వస్తున్నారు.

**"ప్రకృతి ఆరాధనే పరమాత్ముని ఆరాధన.. శ్రీ హరిరాజు, ఆలయ ధర్మకర్త**

ప్రకృతి ప్రసాదించిన వృక్ష సంపదను తొలగించి ఆలయం నిర్మించడం కరెక్ట్ కాదనిపించింది. అందుకే ఒక్క చెట్టు కూడా తొలగించకుండా అమ్మవారి ఆశీస్సులతో చక్కని ఆలయం రూపుదిద్దుకుంది. ప్రకృతి ఆరాధన అంటే పరమాత్ముని ఆరాధనే. సృష్టికి మూలమైన ఆదిపరాశక్తి సన్నిధిలో ఒక పూట గడపడం కూడా ఆ తల్లి వరమేనని చెప్పాలి.

**ఇలాంటి ఆలయం ఎక్కడా లేదు - వియ్యపు విజయ్, ఎలమంచిలి**

రేబాకలో వున్న గూడుపమ్మతల్లి ఆలయాన్ని కొత్తగా నిర్మించారంటే చూడ్డానికి కుటుంబంతో వచ్చాం. కానీ ఈ క్షేత్రాన్ని చూశాక తెలిసింది. ఎన్నో ప్రత్యేకతలతో వున్న ఇటువంటి ఆలయం ఎక్కడా లేదని పించింది. పూర్తిగా శక్తి రూపాల క్షేత్రంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయాన్ని దర్శించుకోవడం నిజంగా చా లా సంతోషంగా వుంది. ఎంత సేపు చూసినా తనివి తీరడం లేదు.

## శారదానది ఘాట్‌ను సిద్ధం చేయండి ..

అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



హనుమాన్ శోభాయాత్ర ఏర్పాటులలో జీవీఎంసీ నుంచి పనులకు ఏ ఇబ్బంది లేకుండా చ్నూలంటూ ఈ మేరకు హిందూ సంస్థల ప్రతినిధులు గురువారం జీవీఎంసీ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సుంకర మెట్టు సత్యనారాయణ స్వామి దేవాలయం జంక్షన్ నుండి కొత్తూరు జంక్షన్ వద్ద హనుమాన్ దేవాలయం వరకు వేల సంఖ్యలో హిందువులు జైశ్రీరామ్ అనే నామస్మరణతో వేల సంఖ్యలో భక్తులు అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఆరు గంటలకి శారదా నది వద్ద గల వినాయక ఘాట్ వద్ద నుంచి హనుమాన్ హారతితో ఈ కార్యక్రమం ముగుస్తుందని కావున ఫోర్ రోడ్ జంక్షన్ (నెహ్రూ చౌక్) దగ్గర నుంచి శారదా నది వద్ద ఉన్న వినాయక ఘాట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని చక్కగా బ్లీచింగ్ తో ఆ ప్రాంతాలన్నీ ఎంతో శుభ్రంగా ఉండాలని కోరారు. హనుమాన్ హారతికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్, వినాయక ఉత్సవ నిమజ్జనొత్సవ కమిటీ, మరియు బజరంగ్ దళ్ హిందూ సంస్థల ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన సూపర్డెంట్ రమణ తక్షణమే శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఏ ఆటంకం లేకుండా పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవకమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ హనుమాన్ శోభాయాత్ర అనంతరం శారదా నది వినాయక ఘాట్ ప్రాంతం నుంచి హనుమాన్ హారతి కార్యక్రమం లో సుమారు 5000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ తో ఆధ్యాత్మిక నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సబ్బవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో సబ్బవరం-01, 02 సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి సబ్బవరం %ఄ% అంతకాపల్లి సబ్ స్టేషన్‌లో పిఎం ఐ కారణంగా 33 కె.వి సబ్బవరం ఫీడర్ ఎల్ సి ఇవ్వడం జరగుతుంది. కావున శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున సబ్బవరం అంతకపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు సబ్బవరం, తవ్వవనిపాలెం, అమృతాపురం, గొల్లలపాలెం, పైడివాడ, ఆసకపల్లి, ఇరువాడ, గొట్టివాడ, అరిపాక అంతకపల్లి, గుల్లేపల్లి, మొగలిపురం, మల్లునాయుడుపాలెం, అయ్యన్నపాలెం, బాగారమ్మపాలెం, నాయనమ్మపాలెం, ఎల్లప్పి, వంగలి, గాలిభేమవరం, అడ్డూరు పంచాయతీ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపిఈపిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా ఎస్ రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కసింకోట ఒక పర్యటనలో తెలిపారు.

## ప్రతిభా పరీక్షల విజేతలకు ప్రశంసాపత్రాలు.!



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలో పెదబోదు గల్లం హైస్కూల్‌లో గురువారం రాజ్ కమల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయరాం ఎర్రమిల్లి, వింగ్స్ వ్యవస్థాపకులు ఎమ్.ఆనంద్‌ల ఆధ్వర్యంలో గురువారం గణితం ప్రతిభాపరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రములు, నగదు ప్రోత్సాహకం, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ, వ్యవస్థాపకులు జయరాం ఎర్రమిల్లి, జయప్రకాష్‌ల చేతులమీదుగా అందజేశారు. వ్యవస్థాపకులు జయరాం మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నియోజకవర్గ స్థాయిలో గత కొంతకాలంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యశిబిరాలను నిర్వహించామన్నారు. ఇటీవల కాలంలో ఎన్.ఎమ్.ఎమ్.ఎస్‌పరీక్షలకు హాజరయిన పలు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ఒక్కొక్కరికి ఐదువందల రూపాయలు విలువచేసే స్టడీమెటీరియల్ అందించడం జరిగిందన్నారు.దీనితో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో గణితంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి గురువారం విజేతలకు బహుమతులను,ప్రశంసాపత్రాలను అందిం చడం జరిగిందన్నారు.పేద విద్యార్థులకు ఫీజులు అందించడం జరుగుతుందన్నారు. రాజ్‌కమల్, వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీ.హెచ్.సత్య నారాయణ, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు అభినందించారు.

## నక్కపల్లి మండల పెయింటర్స్ సొసైటీ అధ్యక్షుడుగా బండారు మణికంఠ



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పెయింటర్స్ సొసైటీ అధ్యక్షుడిగా నక్కపల్లి పట్టణం బండారుపేటకు చెందిన బండారు మణికంఠ ను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. గురువారం స్థానిక సుబ్బిరామిరెడ్డి కల్యాణమండపంలో శ్రీ వెంకటేశ్వర పెయింటర్స్ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా గుడాల శ్రీనివాసరావు, కార్యదర్శిగా కర్రి సతీష్, కోశాధికారీగా బాడుగుల నానీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండారు మణికంఠ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మణికంఠను అసోసియేషన్ సభ్యులు చేపల లోవరాజు, పేరిచర్ల సోమరాజు, సిరిపల్లి సింహాద్రి, మహబూబ్ సుభాన్‌లు అభినందించారు. పెయింటర్స్ సొసైటీకి తమ సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామని నక్కపల్లి ఏషియన్ పెయింట్స్ డీలర్ దేవవరపు వెంకటరమణ (వార్త రమణ) హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు సంఘ కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆ విధంగా పనిచేసినప్పుడు సంఘం మరింత బలోపేతం కావడానికి అవకాశం ఉంటదని ఆయన అన్నారు.

## మీ పిల్లలను పంపించండి ..ఉత్తమ బోధన అందిస్తాం: ఉపాధ్యాయులు



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అనేక అవకాశాలు బట్టి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉత్తమ బోధనందిస్తామని మండలంలోని ముకుంద రాజుపేట గ్రామంలో ఇంటింటికి ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పంపన బోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో ముందుగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి అనంతరం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బడిలో చేర్పించాలని తల్లిదం డ్రులకు పూర్తిస్థాయిలో తెలియజేశారు. మీ పిల్లలను బడికి పంపిస్తే మా పిల్లలాగే చూసుకొని ఉత్తమ బోధన అందిస్తామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఉపాధి హామీ కూలీలు వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ ఇంటింటి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల నాగరాజు, మాజీ ఎంపిటిసి దార్ల కృష్ణ, వైబోయిన హరికృష్ణ, బద్దాల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కేవీ రంగబాబు, సిహెచ్ .సతీష్, సిహెచ్. శివ, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్‌లు ఉన్నారు.



## తోటి విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన విద్యార్థినులు

నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినిలు కష్టంలో ఉన్న తోటి విద్యార్థినికి సహకారం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. తమతో పాటు డిగ్రీ మొదటి సంవత్సరం చదివే చింతకాయల అమ్మాజీ అనే విద్యార్థినికి ఇటీవలే కాళ్లు చొచ్చుబడి పోవడంతో క్లిష్టమైన శాస్త్ర చికిత్స వైద్యులు చేశారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థులు అమ్మాజీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులందరూ వారికి వచ్చిన ఉపకార వేతనంలో కొంత మొత్తం కేటాయించి అధ్యాపకుల సహాయంతో 12000 సహాయాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య చేతుల మీదుగా అందించారు. ప్రిన్సిపల్ డా.ఎం శివయ్య విద్యార్థులు నేరుగా వెళ్లి తోటి విద్యార్థినికి కొండంత ధైర్యాన్ని ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఎస్సీ వర్గీకరణతో దళితులకు మేలు
### నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు" కొప్పిశెట్టి వెంకటేష్"

నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ఎస్సీ కులాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నక్కపల్లి మండల టిడిపి అధ్య క్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యం లో దళిత నాయకులు సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా మండల ఎస్సి సెల్ కన్వీనర్ ఏడిద సత్యనారాయణ, కాంద్రకోట రాజారావులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియచేసారు.దళితుల పట్ల సీఎం చంద్రబాబుకి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని,ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ విజయానికి హెూం మంత్రి అనితమ్మ,మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో దళితులు ఐక్యతతో కష్టపడి పనిచేసి రుణం తీర్చుకుంటా మన్నారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ఎస్సీ నాయకులతో కలిసి ఆయన హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు.గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం,గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఎస్సీ ఉపకులాల ఏకీకృత, సమానమైన పురోగతి కోసం ఎస్సీ వర్గీకరణ ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలరని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.లోవరాజు,పి.లోవరాజు, డి.లోవరాజు, పి.ఈశ్వరావు, ఆర్. నూకరాజు, వి.రాజేష్,టి.నాని,వి బండేరావు,సి హెచ్ జి రాజు,పి.సామ్యూల్ తదితరులు ఉన్నారు.

## అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన

అగనంపూడి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త




అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024- 2025 సంవత్సరంలో ఇంటర్ ఫస్టియర్ ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీ, సీఈసీ, హెచ్ ఇ సి వోకేషనల్ కోర్సులో ఈఈటి, ఎంపీహెచ్డబ్ల్యూ (ఫిమేల్) గ్రూపుల్లో ఫస్ట్ మార్కులు సాధించిన విద్యార్థులకు జీవీఎంసీ 79వ వార్డు తెలుగు మహిళ అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని ముందుకు వచ్చి విద్యార్థులను, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఫోటో పొందుపరిచిన షీల్డ్, పెన్ను, స్వీట్‌తో సత్కరించి తిరి. అదేవిధంగా విశాఖ జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్లో తృతీయ స్థానం సెకండ్ ఇయర్‌లో ద్వితీయ స్థానం తీసుకువచ్చిన ప్రిన్సిపాల్ జి.సుధాకరబాబుని కూడా సన్మానిం చారు. ఆమె మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో మొదటిగా స్థాపించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అగనంపూడి దే దీని నిర్మాణం కొరకు పల్లా శ్రీనివాసరావు ఎంతో శ్రమించారని, విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతోమంది కృషి ఫలితంగా అగనంపూడి కాలేజీ ఏర్పడిందని. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల ఇంటర్ బోర్డు కార్యదర్శితో మాట్లాడి బైపిసి గ్రూపుకు పర్మినెంట్ అధ్యాపకులు ప్రిన్సిపాల్ నియమానకానికి మాట్లాడాలని, కాలేజీకి సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులకు అభినందిం చారు. కాలేజీ ప్రిన్సిపాల్ జి సుధాకర్ బాబు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గ్రామ పెద్దలు సహకారంతో కాలేజీ అభివృద్ధి చెందుతుందని ఏప్రిల్ 24 నుండి మే 31 వరకు కాలేజీ హాలిడేస్ అని ఏప్రిల్ 23న టెన్త్ రిజల్ట్స్ తర్వాత ఇంటర్లో విద్యార్థులు చేర్చాలని ఇచ్చుట ఉచిత బోధన, ఉచిత బుక్స్, బ్యాగు, అక్షయ్ పాత్ర ద్వారా మిడ్ డే మీల్స్ తల్లికి వందనం స్కాలర్షిప్స్ ఇస్తారని అన్నారు. కాలేజీ లెక్చరర్స్ డి దివ్య, ఎం శ్రీదేవి, డి మంగ, ఎస్.కె సమీరా, జిఆర్ఎస్ రూతు, కె అవినాష్, సిహెచ్ ఆదినారాయణ, ఎల్.శివ నాగేశ్వరరావు, జె.సూర్య ప్రదీప్, ఆర్.ద్రాక్షాయిని, పాల్గొన్నారు.

## బైకుపై నుంచి జారిపడి మహిళ మృతి!



నక్కపల్లి ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి జారిపడిన ఒక మహిళ మృతి చెందిన సంఘటన.! ఎస్సై సన్నీ బాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మునగపాక మండలం ఒంపోలు గ్రామానికి చెందిన దిమిలి వెంకటలక్ష్మి (46), ఆమె తన చిన్న కుమారుడుతో కలిసి ద్విచక్ర వాహనంతో కాకినాడ జిల్లా కత్తిపూడి గ్రామానికి బుధవారం ఉదయం బంధువుల ఇంటికి వెళ్ళింది. అక్కడ పని ముగించుకుని తిరిగి సాయంత్రం ఒంపులు గ్రామానికి బయలుదేరి సమయంలో మండలంలోని కాగిత- వేంపాడు టోల్ ప్లాజా సమీపంలో ఉన్న జాస్ హెూటల్ వద్దకు వచ్చేసరికి అతివేగంగా వాహనం నడపడం అదే సమయంలో ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో తల్లి వెంకటలక్ష్మి జారిపడి క్రింది పడటంతో తీవ్రంగా గాయపడింది. గాయపడిన వెంకటలక్ష్మి నక్కపల్లి యాభై పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు ఎస్సై చెప్పారు. పెద్ద కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్థానిక విలేకరులకు తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

నియోజవర్గంలోని రాంబిల్లి మండలం లోవపాలెం గ్రామంలో గురువారం నీటి పనులు పునరుద్ధరణ పథకాన్ని ఎమ్మెల్యే సుందరు విజయకుమార్ ప్రారంభించారు, ఏషియన్ పెయింట్స్ సిఎస్ఆర్ నిధులతో ఈ పనుల నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నీటిని సంరక్షించుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని గ్రామాల అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండలంలోని జిరాయితి చింతవ శివారు లోవపాలెం గ్రామంలో ఏషియన్ పెయింట్స్ సిఎస్ఆర్ సౌజన్యంతో చెరువు పునరుద్ధరణ పథకం ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ప్రారంభించారు ఏషియన్ పెయింట్స్ 18.20 లక్షల ఆర్థిక సహాయంతో ఈ పనులను చేపట్టారు ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ ప్రతినిధుల సమక్షంలో అంబుజా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం..సర్వం కోల్పోయిన బాధితులు..

ఎలమంచిలి,ఏప్రిల్ 17, ప్రభాతవార్త



పట్టణంలోని సైతాన్ పేట రోడ్డు కాకివాని వీధిలోనే బుధవారం అర్ధరాత్రి సుమారు మూడు గంటల సమయంలో ఎర్రంశెట్టి రాజేశ్వరి మిద్ది గల పూరి ఇంటిలో నివాసం ఉంటున్నారు. చిన్న టిఫిన్ కొట్టు తో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి ఉన్నట్టుండి ఒక్కసారిగా ఇంటికి నిప్పు అంటుకోవడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రాజేశ్వరితో పాటు వారు కొడుకు సురేష్ పిల్లలు కూతురు పిల్లలు కూడా ఆ సమయంలో ఇంట్లోనే ఉన్నారు సమయస్ఫూర్తితో వారందరూ ఇంటిలోంచి బయటికి రావడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. పూరిల్లు నిప్పంటుకోవడంతో స్థానిక అగ్నిమాపక అధికారికి సమాచారం ఇవ్వడంతో అజ్ఞామాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు ఇంతలోనే పూరిపాక పూర్తిగా దగ్ధమైంది. ఇంటిలోనే కూతురు భర్త వైద్య ఖర్చులు నిమిత్తం 80 వేల రూపాయలు నగదు మంటల్లో కాలిపోయిందని, బంగారం ,బట్టలు ,అన్నీ కూడా మంటల్లోనే పూర్తిగా ధ్వంసం అయ్యాయని బాధితులు బోరుమ ని విలపిస్తున్నారు. చుట్టుపక్కల వారు వీరిని చూసి కంటతడి పెట్టుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టిన సంఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. విశాఖపట్నం అగనంపూడి నుంచి రాజమండ్రి వెళ్తున్న కారు వెదుళ్ళ పాలెం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న శివకృష్ణ, మనోజ్ కుమార్, కే.రవి, ఎం.కృష్ణరాజులు గాయపడ్డారు. గాయపడినవారిని నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించారు నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.. ఎమ్మెల్యే సుందరపు..

ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



నియోజవర్గంలోనీ అచ్చుతాపురంలో నిర్మాణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిని గురువారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం జరిగేటప్పుడు నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏపీఐఐసీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

నియోజవర్గం అచ్చుతాపురం మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ, పూడి గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ పూడి, ఆర్ అండ్ ఆర్ కాలనీ, గ్రామంలో 10 సంవత్సరములుగా మంచినీరు పూర్తిగా పూర్తిగా తాగడానికి పనికిరాని విధంగా ఉన్న సంగతి మీ అందరికీ తెలుసని ,ప్రస్తుతం గ్రామంలో మంచినీరు టీడీఎస్ 1200 పైగా ఉందని ,ఈ ఆర్ అండ్ ఆర్ కాలనీ, పూడి గ్రామంలో ఇప్పటికే తాగునీటి జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి .గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటి వనరులు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మీ గ్రామాన్ని ఈ ఐదు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ ఆర్ ఓ ప్లాంట్ అందించిన ఐ ఎం ఈ ఆర్ వై ఎస్ యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ ఎం కొండలరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎందులోనూ తీసిపోని దివ్యాంగులు
### హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల

చోడవరం,ఏప్రిల్ 17, ప్రభాతవార్త




ప్రభుత్వం ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో గురువారం చోడవరం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాతయ్యబాబు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే చాలా మందికి చిన్న చూపనీ, కానీ అన్నీ ఉన్నవారికంటే వారు ఏ మాత్రం తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారన్నారు. దివ్యాంగులు వారి నైపుణ్యాలను,శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని పురోగతి వైపు అడుగులు వేయాలన్నారు. ముఖ్యమంత్రీ నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దివ్యాంగుల మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతికరంగాల్లో వారికి అవకాశాలను అందించడంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుందన్నారు.ఈ సందర్భంగా 23 బ్రైలీ కిట్లు, 09 బ్యాటరీ సైకిళ్ళు, 46 సీపీ కుర్చీలు, 9 ట్రై సైకిల్లు, ఎనిమిది రోలటర్లు 46, రొల్లటర్లు 8, టి ఎల్ ఎం 13, మరో ట్రై సైకిల్స్ 12, వీల్ కుర్చీలు 73, హీరింగ్ పరికరాలు 69 కలిపి మొత్తంగా 262 మంది లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి అప్పారావు నాయుడు, ఎస్ఎస్సి ఏపీసి జయ ప్రకాష్, ఐఈ కోఆర్డినేటర్ శకుంతల, తహసిల్దార్ రామరావు, ఎంపీడీఓ ఆంజనేయులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్, ఎంఈఓ సింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయుం ఐ.వెంకట రామిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సత్తిబాబు, ఎంపీటీసీ కొట్టాపు రూప జిల్లా, మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శక్తియాప్ పై విద్యార్థినులకు అవగాహన

రాజవొమ్మంగి, ఏప్రిల్ 17, ప్రభాత వార్త



శక్తి యాప్ ఒక రక్షణ కవచమని ట్రైనీ ఎస్.ఐ బషీర్ విద్యార్థినులకు వివరించారు. రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపా ధ్యాయులు గోపాలకృష్ణ అధ్యక్షతన అన్ని తరగతులు విద్యార్థినులకు శక్తి యాప్‌ను ఎలా అప్ లోడ్ చేసుకోవాలనే పద్ధతిని బషీర్ వివరించారు. ఆపద సమయంలో ఎస్.ఓ.ఎస్ బటన్ ను ఒక్కసారి నొక్కితే మహిళ ఉన్న ప్రాంతం వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సమాచారం చేరుతుందన్నారు. ఈ శక్తి యాప్‌లో కీలకమైన ఫ్యూచర్స్ ఉన్నాయన్నారు. ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు, మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్ ఇలా ఎన్నో అధునాతన ఫీచర్స్‌ను ఈ "శక్తి" యాప్‌లో పొందుపరిచింది ఏపీ పోలీసుశాఖ. కాగా, ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకురావడం జరిగిందన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఆటో, బస్సుల్లో ప్రయాణం చేసే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, రాత్రి వేళల్లో ప్రయాణం చేయాల్సి వస్తే ఏవిధంగా ఉండాలనే అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా ఉపాధ్యాయులకు కూడా శక్తి యాప్‌పై వివరించారు. కార్యక్రమంలో హెచ్ ఎం గోపాలకృష్ణ, ఎస్ అప్పారావు, రేష్మా, రాజమ్మ, ఏసు కుమారి, ఎం శాంతిప్రియ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

రాజవొమ్మంగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



విద్యార్థినులు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని జడ్డంగి పి. హెచ్.సి వైద్యాధికారి డా.నాగార్జున గిరిజన విద్యార్థిను లకు సూచించారు. గురువారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.శైలజ అధ్యక్షతన ఆరోగ్య జాగ్రత్తలు.. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై డా.నాగార్జున వివరించారు. శారీరక పెరుగుదలలో వచ్చే మార్పులు, నెలసరి శుభ్రత, పోషకాహార ఆవశ్యకతపై నాగార్జున తెలిపారు. శక్తి యాప్ ఉపయోగాలను మహిళా పోలీస్ నాగమణి విద్యార్థినులకు వివరించారు. హెచ్.యం.వి. శైలజ, డా.నాగార్జున, యం. పి. హెచ్.ఇ.ఓ. కోమలి లక్ష్మణరావు, హెచ్.వి చిన్నయ్యమ్మ, ఏఎన్.యం.లు సూకాలమ్మ, పాఠాల మంగయ్యమ్మ, మహిళా పోలీస్ బోడి నాగమణి, ఆశ వర్కర్లు వసంత కుమారి, అరుణకుమారి, వార్డెన్ కె. సత్య నారాయణమ్మ. సత్యవతి, వెంకటరత్నం వినయ, లక్ష్మమ్మ, శ్రీదేవి, జోష్ణ సూకరత్నం, పద్మ, దుర్గదేవి, సత్యనారాయణరెడ్డి, హైమా విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం స్ఫూర్తిదాయకం.. హెచ్.ఎం.వి. శైలజ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ప్రధానోపా ధ్యాయులు వి.శైలజ అన్నారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హెచ్. యం. శైలజ పూలమాలలు వేశారు. శైలజ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురువులకే గురువు అని అన్నారు. నాలుగు దశాబ్దకాలాలు పాటు ఉపాధ్యాయులుగా పని చేసిన ఆయన వైస్ చాన్సలర్, దౌత్యవేత్త, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా పనిచేశారని అన్నారు. ఆయన జీవితంలో కొని తెచ్చుకున్న గౌరవం కాదని, కొలిచి తెచ్చుకొన్న గౌరవమని వెల్లడించారు. విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరో హించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు వి.శైలజ, వార్డెన్ కె.సత్యనారాయణమ్మ, సత్యవతి, వెంకటరత్నం వినయ, లక్ష్మమ్మ, శ్రీదేవి, జోష్ణసూకరత్నం, పద్మ, దుర్గదేవి, సత్యనారాయణ రెడ్డి, హైమా విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సర్పంచులకు వినతులు..

ముంచంగిపుట్టు ఏప్రిల్ 17, ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా ముంచంగిపుట్టు యుటి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై గ్రామ పంచాయతీ సర్పంచుల కు వినతి పత్రాలు అందించారు. విద్యారంగ సమస్యలపై కార్యాచరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం!" నినాదంతో గ్రామ గ్రామాన తల్లిదండ్రులను చైతన్య పరుస్తూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌లకు, పంచాయతీ స్థాయిలో గ్రామ సర్పంచులకు మరియు నియోజకవర్గ స్థాయిలో శాసనసభ్యుల (ఎంఎల్ఏ)లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని



యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం ధర్మారావు, మండల అధ్యక్షులు ఎస్ రాజులు గురు వారం విలేకరులకు తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులకు జీవో 117, 128, 3, 4, 5 తరగతులను హై స్కూల్ లో విలీనం వంటి సంస్కరణలు చేపట్టిన కారణంగా ప్రభుత్వ విద్యా రంగం పెద్ద ఎత్తున నష్టపోయిన సంగతిని వివ రిస్తూ, మోడల్ స్కూల్స్ ఏర్పాటులో ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి ప్రతి పేద ఇంటి పిల్లవానికి నాణ్యమైన ఉచిత విద్య అవకాశాన్ని కల్పించాలని సర్పంచ్‌ల ద్వారా ప్రభుత్వానికి తెలియపరచా లని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. వేసవి సెలవుల్లో సైతం యుటిఎఫ్ కార్యకర్తలు అల్లూరి సీతా రామరాజు జిల్లా పక్షాన రూపొందించిన కరపత్రాలను తాము పనిచేసే పాఠశాల పరిధి గ్రామాల తల్లిదండ్రులకు అందజేస్తూ ప్రచారం నిర్వహిస్తామని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు, సీసా గోపీ, కూడా శ్రీనివాసుమూర్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. ధర్మారావు, కోశాధికారి కె. శ్రీనివాసమూర్తి, గౌరవ అధ్యక్షులు ఎం. అప్పల నాయుడు, కార్యవర్గ సభ్యులు వీరన్న, సూర్యనారాయణ, రఘుమణి, సత్యనారాయణ మూర్తి, శ్రీనివాసరావు, ఈశ్వర రావు, రాజేష్, కనకరాజు, ధనపతి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై ఛార్జిషీట్ చేసినదుకు నిరసన...

### కేసులు ఉపసంహరిచు కోవాలి -లిన్సేనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తులను కుట్ర పూరితంగా ఏకపక్షంగా జాప్తు చేసి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై ఛార్జిసీట్ ఫైల్ చేయడం దారుణం..

ఎటపాక, ఏప్రిల్ 17,ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న ఆధ్వర్యంలో డా.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శతకం బుల్లీ బాబు ఆదేశాల మేరకు ఈ నిరసన బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై ఇతర కాంగ్రెస్ నాయకులపై నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తుల విషయం కుట్రపూరితంగా ఛార్జిషీట్ దాఖలు చేయించారని అన్నారు. ఏకపక్షంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై వేసిన కేసులు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం..

### ప్రజాదర్బార్‌లో మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.. ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

పాడేరు,ఏప్రిల్17,ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కరించే వేదికగా ప్రజా దర్బార్ ఉపయోగ పడాలని ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేసారు. అల్లూరి జిల్లా కేంద్రంలో కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు వెల్లువెత్తున తరలివచ్చి వారి సమస్యలను మాజీ మంత్రి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి వినతి పత్రాలతో సమర్పించారు. ప్రజా దర్బార్‌కు ప్రజన నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే వేదికగా ప్రజాదర్బార్ ఉపయోగపడాలని ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు అనేక సమస్యలతో వస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఉందని ఆ దిశగా ముందుకు వెళ్తామని గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ అన్నారు. అయితే పెదబయలు మండలం కిముడు పల్లి పంచాయితీ డిఆర్ డిపో రిపేర్ చేయాలని విన్నవించగా వెంటనే ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను వెంటనే ఎస్టిమేషన్స్ వేసి పంపాలని చైర్మన్ ఆదేశించారు. అలాగే జిసిసిలో కారుణ్య నియామకాలు సుమారు 150 కారుణ్య నియామకాలు చేయవలసి ఉందని కారుణ్య నియామకాలు చేయాలని వినతి పత్రం ఇవ్వగా వెంటనే జిసిసి బోర్డు మీటింగ్లో పెట్టి నిర్ణయం తీసుకుంటానని న్యాయం చేస్తానని చైర్మన్ వారిని హామీ ఇచ్చారు. జిసిసి రిటైర్డ్ ఎంప్లాయ్ సేల్స్ మెన్, సింహాచలం నా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి పరిష్కరిస్తామని అయన హామీ ఇచ్చారు. అరకు వేలి మాడగడ్డ నుండి కిల్లో కళమ్మ పెన్షన్ రావటం లేదని అర్జీ పెట్టుకోగా వెనువెంటనే ఎంపీడీవోకి ఫోన్ చేసి వెంటనే అప్లోడ్ చేయాలని పెన్షన్ వచ్చే విధంగా చూడాలని శ్రావణ్ ఆదేశించారు. డుంబ్రిగూడ మండలం గసభలో సెల్ టవర్ కావాలని కోరగా ఉన్నత అధికారులను దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రోడ్లు మంచినీటి సమస్యపై అనేకమంది వినతి పత్రాలను స్వీకరించి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి నిధులు కేటాయించి పరిష్కరించే మార్గం చూస్తానని ఈ సందర్భంగా ప్రజా దర్బార్లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రజలను హామీ ఇచ్చారు. ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, టిడిపి డివిజన్ నాయకులు దారిల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, పద్మపురం ఎంపిటిసి సాయి ,మాజీ సర్పంచ్ వాసుదేవ్ ,ఎంపీటీసీ రమ ,మహిళ నాయకురాలు మహేశ్వరి, అరుకు మహిళ నాయకులు ద్రౌపతి ,మాజీ ఎంపీపీ అమ్మన్న, టిడిపి రాష్ట్రకార్యదర్శి,జిసిసి డైరెక్టర్ బొర్రానాగరాజు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, క్లస్టర్ ఇంచార్జి మురళి అచ్చిబాబు, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ నాగేశ్వరరావు, రమేష్, శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, మహిళా నాయకులు కళా, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ల్యాండ్ రెవిన్యూ సమస్యలన్నీ ప్రణాళికాయుతంగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్17,ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో ల్యాండ్ రెవిన్యూ సమస్యలన్నీ ప్రణాళి కాయుతంగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో రెవిన్యూ సమస్యలపై నిర్వ హించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ మాట్లా డుతూ ఇటీవల నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదుల పరిష్కారం పూర్తీ కాలేదని, ఇంకా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రెవిన్యూ పెండింగ్ సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించినందున ఇప్పటికే ఉన్న సమస్యలను నాణ్య వంతంగా పరిష్కరించాలని, అవి కాకుండా రెవిన్యూ అధికారులు గుర్తించిన సమస్యలను కేటగిరీల వారిగా విభజించి సత్వర పరిష్కారం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అలినేషన్ అఫ్ ల్యాండ్, మ్యుటేషన్, ఆర్ఓఆర్, ఇనాం ల్యాండ్స్ భూ స్థిరీకరణ, రి సర్వే తదితర సమస్యలను, ఆన్ లైన్, ఆఫ్ లైన్ తేడాలను, క్లరికల్ తప్పులను సరిదిద్దాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని సమస్యలు నిబంధల ప్రకారమే పరిష్కరించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి వారం వారం ప్రగతి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత పాడేరు డివిజన్ 11 మండలాల తహసిల్దార్లు, ఉప తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## హాట్ బజార్స్ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

పాడేరు,ఏప్రిల్17,ప్రభాతవార్త:



హాట్ బజార్స్ భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలనీ ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వర రావు, వి.ఎస్. ప్రభాకర రావులు అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సహకార కార్పొరేషన్, వెలుగు, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిదిలోని 44 హాట్ బజార్స్ మంజూరయ్యాయని చెప్పారు. సొంత భవనాలు లేని విడివి కేలు హాట్ బజార్స్‌ని ఉపయో గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక మినీ సూపర్ బజార్ మంజూరు అయిందిని, దానికి కావాల్సిన ఐటమ్స్ జిసిసి ఇస్తుందని చెప్పారు. పిఏం జన్‌మన్ లోమంజురైన 8 విడివికేలు ఉపయోగిచుకుని అక్కడ ప్రతి రోజు తెరచి పనులు మొదలు పెట్టమని ఎపిఎం లకు ఆదేశించారు. ప్రతి ఎపిఎంలకు యం0త్రాలు కొనుగోలుకు మంజూరు అయిన దానిలో ఎంత ఖర్చుచేసారు ఇంకా ఎంత మిగిలిందని అరా తీసారు. యంత్రాలు కొనుగోలు చేయలేని ఎపిఎంలకు త్వరగా యం0త్రాలు కొనమని ఆదేశించారు. డిఆర్ డిపోలలో ఉన్న పాత, కొత్త స్టాక్ వివరాలు సంపర్పిం చలని జిసిసి అధికారులని ఆదేశించారు. మరమ్మత్తు లో ఉన్న డిఆర్ డి పో లు, గోడౌన్‌లు, డి ఆర్ డి పోకం సూపర్ బజార్‌లు జాబితాను జిసిసి అధికారులను పంపవలసినిదిగా తెలిపారు. ఆర్థిక సంవత్సరం 25-26 లక్ష్య0లో ఎటువంటి మార్పులు ఉంటే కారణాలతో పాటు లక్ష్యాల వివరాలు పంపవలసిందిగా పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్‌లో ఉన్న హాట్ బజార్స్, గోకులాలు, మల్టీ పర్పస్ సెంటర్స్ మరియు రోడ్లు నిర్మాణాలు పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఆలస్యంగా ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ పాడేరు, అరకువ్యాలి జి. డేవిడ్ రాజు, కె.వేణుగోపాల్, జిసిసి డి ఏం పాడేరు, చింతపల్లి డి.సింహాచలం, పి దేవరాజు, డిఆర్‌డిఎ పిడి వి.మురళి, వెలుగు ఎపిఎం(ఫైనాన్స్) వి.ఎస్. ప్రసాద్ 11 మండలాల డిఇ లు, ఎఇ లు, వెలుగు ఎపిఎంలు, జిసిసి బిఏంలు పాల్గొన్నారు.

## ఏఎల్ పురం బీసీ కాలనీ డ్రైనేజీ నిర్మాణ పనులు

గొలుగొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గత కొన్ని నీళ్లుగా డ్రైనేజ్ నిర్మించాలంటే ఏఎల్ పురం బీసీ కాలనీ వాసులు కోర్టు వస్తున్న నేపథ్యంలో గురువారం డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టారు. పంచాయితీ, మండల పరిషత్ ఎంపీపీ నిధులతో ఈ డ్రైనేజీ పనులు చేపట్టినట్టు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు తెలిపారు. పంచాయతీ నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి కల్వర్టును ఎంపీపీ నేతలతో నిర్మిస్తామని అన్నారు. పంచాయతీ సర్పంచ్ లోతుల సుజాత,ఎంపీపీ గజ్జలపు మనీ కుమారి ఎంపిటిసిలు చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ పంచాయతీ బోర్డు మెంబర్ సుర్ల అన్వేష్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## రూ.12.67 లక్షలు విలువగల 362 కేజీలు ఎండు గంజాయి స్వాధీనం

### జీపు సీజ్..ఒక వ్యక్తి అరెస్ట్ -మరొక వ్యక్తి పరార్



పాడేరు,ఏప్రిల్17,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ రాహుల్ దేవ్ శర్మ ఆదేశాల మేరకు సి.మధుబాబు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిం టెండెంట్, ఎస్‌టిఎఫ్-2 విజయవాడ వారి ఆధ్వర్యంలో ఎస్‌టిఎఫ్ విజయవాడ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్స్, వారి సిబ్బంది ముందుగా వచ్చిన విశ్వనీయ సమాచారం మేరకు ఈ నెల 16వ తేదీ, పెదబయలు టు గుత్తులపుట్టు మార్గ మధ్యలో పెట్రోలింగ్ చేస్తుండగా ఏపీ 39 ఎంవై 2005 కమాండర్ జీపు ఆపి తనిఖీ చేయగా అందులో ఉన్న ఇద్దరిలో ఒక వ్యక్తి పారిపోగా మరొక వ్యక్తిని పట్టుకొని జీపును తనిఖీ చేయగా 362 కేజీలు ఎండు గంజాయి లభ్యమైంది. దీంతో వాహనంలో వున్న వ్యక్తి కిముడు దివాకర్ ను అదుపులోని కి తీసుకొని విచారణ చేయగా పారిపోయిన వ్యక్తి కిముడు అనిల్ అరడకోట గ్రామానికి చెందిన వ్యక్తిగా పేర్కొ న్నారు. గంజాయి రవాణా గురించి వివరాలు అడగగా భోగం పుట్టు గ్రామంలో అల్లంగి భగవాన్ వద్ద తీసు కొని వస్తుండగా అనిల్ పారిపోయాడని అధికారులు పేర్కొన్నారు. జీపు యజమాని వంతల ప్రభాకర్ గుర్తిం చినట్టు తెలిపారు. మిగిలిన వారికీ గురించి పాడేరు ఎక్సైజ్ సీఐ, ఎస్‌టిఎఫ్ ఆఫీసర్, సిబ్బంది ఆయా గ్రామా ల్లో విచారణ చేయగా పరారీలో ఉన్నారని వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని సిఐ ఆచారి తెలి పారు. ఈ దాడుల్లో సీఐలు సిహెచ్ బాల నరసింహం, పీ.భాను సత్యనారాయణ, పీ.ఈఎస్ సీ.మధుబాబు, సిబ్బంది తాళయ్య రాజ్, కుమార్, పూర్ణచంద్రరావు, బాలమురళి తదితరులు పాల్గొన్నారు. అదుపులో తీసుకున్న కిముడు దివాకర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ టివివిఎస్ఎన్ ఆచారి తెలిపారు.

## ఆన్ లైన్ ఆటలు ఆడి మోసపోవద్దు.. ఎస్.ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



యాప్‌ల్లో ఆన్ లైన్ ఆటలు ఆడి మోసపోవద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు యువకులకు సూచిం చారు. గురువారం జడ్డంగి మూడు రోడ్లు జంక్షన్ వద్ద జనమైత్రి కార్యక్రమంను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ గంజాయి సాగు, అమ్మడం, రవాణా, ప్రోత్సాహించడం నేరమని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, ట్రైనీ ఎస్.ఐలు భాగ్యశ్రీ, బషీర్, హెడ్ కానిస్టేబుల్ శాస్త్రి, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, హెూం గార్డు సింహాచలం, స్థానికులు పాల్గొన్నారు.

## 19న స్వచ్ఛ దివస్ - ఈ వేస్ట్ సేకరణ : ఎంపీడీవో లవరాజు

అరకులోయ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



అరకులోయలో ఈనెల 19వ తేదీ శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో లవ రాజు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈనెల 19వ తేదీ మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వన్ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంకు సంబంధించి ప్రజలందరికీ తెలియజేసేలా ముందుగా మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. 19న ఏఏ కార్యక్రమాలు ఏ ప్రదేశాలలో జరిగితాయో ప్రజలకు ముందుగానే తెలియ పరుస్తామన్నారు. వచ్చే శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను (ఈవేస్ట్) సేకరించే కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం, కార్యాల యాల్లో ఉండే కంప్యూటర్లు, ప్రింటర్లు, ఐటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రాక్‌లు, టేబుల్లు సామాగ్రిని శుభ్రం చేయడం, ఫైల్‌ను వరుసగా ఉండే విధంగా చక్కెదను వంటి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అన్ని కార్యాలయా లలో ఈ వేస్ట్‌కు సంబంధించిన వస్తువులను సేకరించి ప్రతి గ్రామపంచాయతీ లోనూ ఒక చోట ఏర్పాటు చేసే బుట్టల్లో ఉంచడం జరుగుతుందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఈ వేస్ట్ జనరేట్ చేసే సంస్థలు, ప్రజలందరూ పాల్గొని, దీనిపై అవగాహన పెంచుకుని, ఈ వేస్ట్ సేకరణను తమ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలన్నారు. ఈ వేస్ట్‌కు సంబం ధించిన గోడపత్రికలను జనసమూహ ప్రాంతాలలో ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన పరు స్తామని తెలి పారు. అలాగే దీనికి సంబంధించి అవగాహన ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## రాష్ట్రంలో తాగునీటి సమస్య లేకుండా చూడండి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

పాడేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసర మైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కల క్టర్లను ఆదే శించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి తాగు నీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యా చరణ ప్రణాళిక, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, అంశాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు, వేడి గాలులు వీచే అవకాశం ఉన్నందున ఆ పరిస్థితులను అధిక మించేందుకు కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. జిఏడి ముఖ్య కార్యదర్శి ముఖే శ్ కుమార్ మీనా, ఎండి ఎపిఐఐసి, పరిశ్రమలశాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జేసి డా.అభిషేక్ గౌడ, డిపిఓ, లవరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ జవహర్ కుమార్, డ్వామా పిడి విద్యాసాగర్, పాల్గొన్నారు.

## మూడు నెలలుగా విధులకు డుమ్మా కొడుతున్న గోమంగి సెక్రటరీపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు,ఏప్రిల్17,ప్రభాతవార్త

పెదబయలు మండలం గోమంగి గ్రామపంచాయతీ సెక్రెటరీ మూడు నెలలుగా విధులకు రాకుండా విధులకు దుమ్మ కొడుతున్న పంచాయతీ కార్యదర్శి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు రాధాకృష్ణ మాట్లాడుతూ పంచాయతీ సమస్యలు, క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ల విషయంపై పంచాయతీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఏ సమస్య చెప్పుకోవాలన్న పంచాయతీ కార్యదర్శి కనీసం ఫోన్‌లో రెస్పాండ్ అయ్యే పరిస్థితి కూడా లేదు, కనుక మూడు నెలలుగా విధులకు దుమ్మ కొడుతున్న గోమంగి పంచాయతీ కార్యదర్శి పై తక్షణమే చర్యలు తీసుకొని మరో కొత్త కార్యదర్శిని నియమించాలని వారు ఒక ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంతేకాకుండా గత ఏడాది డిసెంబర్ నెల నుండి నేటి వరకు కొంతమంది మరణించి ఉన్న వారికి డెత్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నేటి వరకు ఇవ్వకుండా మరియు సాలవేన్స్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో పక్క పంచాయతీ కార్యదర్శులు దగ్గర ఆశ్రయించవలసిన పరిస్థితి నెలకొని ఉందనీ తక్షణమే సమస్యను పరిష్కరించాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## వర్గీకరణ వల్ల ఎస్సీలందరికీ న్యాయం



చోడవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్సీ వర్గీకరణ, ఎస్సీ రిజర్వేషన్ వల్ల గతంలో ఎస్సీల్లో ఒక కులానికే చేకూర్చే విధంగా ఉండేవి. కానీ ప్రస్తుతం వివిధ వర్గీకరణ చేయడం వల్ల ఎస్సీల్లో ఎంతమంది అయితే జనాభా ప్రాతిపదికన ఉన్నారో వాళ్లకి ఈ రిజర్వేషన్ పూర్తిగా అందుతుందని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు యలకా మల్లిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ వల్ల గ్రామంలో ఉన్న ఎస్సీ లందరికీ మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి భావించి రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందని అన్నారు. అనకా పల్లి జిల్లా తరపునుండి అలాగే ఎస్సీ సంఘం నాయకులు కార్యకర్తలు తరపునుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేసారు. గతంలో చంద్రబాబు నాయుడు ఏబిసిడి వర్గీకరణ చేసినప్పుడు ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు సమాన అవకాశాలు కల్పించారని అప్పుడు సుమారు 24 వేల ఉద్యోగాలు మాదిగ మాదిగ ఉప కులాలు వారికి వచ్చాయన్నారు. దీనిపై కక్ష సాధింపుగా కొంతమంది స్వార్ధపరులు కోర్టుకు వెళ్లి కొట్టు వేయించడం జరిగిందని మల్లి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రతెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు మాట్లాడుతూ ఎస్సీలో 59 కులాలు ఉన్నాయని వారందరికీ న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ఈ దేశ ప్రధాని మోడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక నిర్ణయం తీసుకొని ఎస్సీలో ఉన్న అందరూ కులాలకు సమాన అవకాశాలు కల్పించారని మల్లు నాయుడు ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలక మల్లి బాబు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, రెల్లి హక్కుల పోరాట సమితి నాయకుడు వరప్రసాద్ మరియు ఎస్సీ సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన..



ఎలమంచిలి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఎలమంచిలి అగ్నిమా పక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం నియోజకవర్గం అచ్చుతాపురం లోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో పాఠ శాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి డి,రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విద్యా ర్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మంటలను ఆర్పటంలో మెలకువలను, మంటల్లో చిక్కుకున్నప్పుడు తప్పించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రాక్టికల్‌గా మంటలను ఆర్పడంపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశం చారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు పూర్తిచేసి నిర్ధేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్ధేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏ ఒక్క కేసు పెండింగ్‌లో ఉండ కూడదన్నారు, కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ లకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మెలగాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రాయితీ రుణాలు సత్వరమే అందించడం జరుగు తోందని, వారికి మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాల న్నారు. కమిటీ సభ్యులు విన్నవించిన సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2025 జనవరి నెల నుంచి మార్చి నెల వరకు 25 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయ్యని. ఇందులో 23 కేసులకు సంబంధించి రూ. 34.25 లక్షలు పరిహారం మంజూరు చేయ డం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన 3 కేసులకు సంబందించి పరిహారం మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నమన్నారు. నిర్ణిత సమయంలో ఛార్జ్ షీట్లు వేసి బాధి తులకు సత్వరమె న్యాయం జరిగేలా చూస్తామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. డి ఆర్ఓ వై సత్యన్నారాయణ రావు, అనకపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి శిరీషా రాణి, ఇతర జిల్లా అధికారులు, డీఎస్పీలు, కమిటీ సభ్యులు ఆర్ మధు బాబు, గంగాధర్ మరియమ్మ, బి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడ్డ నాటు సారా, నల్ల బెల్లం ధ్వంసం



చోడవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గత ఆరు నెలలుగా వివిధ కేసుల్లో పట్టుకున్న నాటు సారా, మద్యం బాటిల్స్, నల్లబల్లాన్ని ఎక్సైజ్ అధికా రులు గురువారం ధ్వంసం చేశారు. విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ టి.రాజ శేఖర్ ఆధ్వర్యంలో చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వి పాపునాయుడు మధ్య వర్తుల సమక్షంలో 3329 కేజీల నల్ల బెల్లము, 85.89 లీటర్ల నాటు సారాయి, 305 (180ఎంఎల్ పరిమాణం) మద్యం బాటిల్స్, 7 బీర్ బాటిల్స్ (650ఎంఎల్ పరిమాణం)ను ధ్వంసం చేసారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కే హనుమంతు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## తాడి గ్రామం సమస్య పరిష్కారానికి చర్యలు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

పరవాడ మండలం ఫార్మసిటీలో గల తాడి గ్రామం సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో ప్రధాన సమస్య లైనా తాడి తరలింపు, పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూ సమస్యపై గురు వారం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూ బాధితులు మరియు తాడి నాయకులతో సమావేశం నిర్వహించారు. తాడి గ్రామం, పెదముసిడివాడ నిర్వాసితుల సమస్యల పరిష్కారం గుర్చి గతంలో తీసుకున్న చర్యలను శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ 20 ఏళ్లుగా తమ గ్రామం తరలించాలంటూ తాడి ప్రజల చేస్తున్న పోరాటం తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎయిర్ పోర్ట్ లో నిర్వహించిన సమావేశంలో తాడి తరలింపు పై నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తాను కూడా 2024 ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాడి గ్రామాన్ని తరలిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పటికే అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడానని తెలిపారు. అయితే అనుకున్న సమయంలో తాడి తరలింపు జరగకపోయినా ఇప్పటికైనా గ్రామ తరలింపు విషయంలో స్పీడు పెంచాలని కలెక్టర్ గారిని కోరారు. నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ నేరుగా సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో గ్రామ తరలింపు పై జరిగిన సర్వేలో తేల్చిన లబ్దిదారుల జాబితాను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నివేదికలు తయారు చేయాలని, అదేవిధంగా ఈ 20 ఏళ్లలో లబ్దిదారులు కూడా పెరిగారని, తాడి తరలింపుకు కేటాయించిన స్థలానికి సంబంధించి కూడా నివేదిక తయారు తయారుచేసి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని, దీనిపై మరల పూర్తి సర్వే చేసి అతి తొందరలో గ్రామ తరలింపు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా పెద్దముసిడివాడ ల్యాండ్ పూలింగ్ రైతులతో జరిపిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి తొందరలో పెద్దముసిడివాడ ల్యాండ్ పూలింగ్ లబ్ధిదారుల విషయంలో నిజమైన హక్కుదారుల కు త్వరగా న్యాయం జరిగేటట్టు కృషి చేస్తానని, ఆక్రమణదారుల విషయంలో విజిలెన్స్ ఎంక్వయిరీ నడుస్తున్నందున ఎంక్వయిరీ రిపోర్ట్ అనంతరం సమస్య పరిష్కారంకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి హెచ్ డి సి అనిత, అనకాపల్లి జిల్లా ఆర్డీవో షేక్ అయేషా, పరవాడ మండలం ఎమ్మార్వో అంబేద్కర్, మండల పార్టీ అధ్యక్షులు, బొద్దపు శ్రీనివాస్, తాడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లిఅప్పారావు, గనిరెడ్డి కనకరాజు, గొల్లవిల్లి అచ్చిబాబు, తదితరులు పెదముసిడి వాడ పంచాయతీ నుండి బలిరెడ్డి అప్పారావు కరణంనర్సింగరావు, అర్హి అప్పారావు, బొంద అచ్చిబాబు, రావడా నాయుడు, శివశంకర్, కనక నాగేశ్వరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదని తల్లిదండ్రులపై కుమారుడు హత్యాయత్నం

అనకాపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జులాయిగా తిరిగే కుమారుడు తన ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వలేదని హత్యాయత్నంకు తెగబడిన ఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే... పట్టణంలోని గాంధీనగరం అంజయ్య కాలనీ లో నివశం వుంటున్న యిల్లపు నూకేశ్వర రావు, యిల్లపు లక్ష్మి దంపతుల చిన్న కుమారుడైన యిల్లపు ప్రతాప్ సాయి ఉరప్ ప్రతాప్ (28) గత పది సం., రాల నుండి చదువు మానేసి ఎటువంటి పని లేకుండా ఇంటి దగ్గర ఖాళీగా వుంటూ, తన స్నేహితులతో జల్సాల కి అలవాటై, తన ఖర్చుల నిమిత్తం డబ్బుల కోసం, తల్లిదండ్రులతో గొడవలు పడుతూ ఎల్లప్పుడు వేదిస్తూ ఉండేవాడు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం 08.30 గంటలకి టిఫిన్ కోసమై తనకు డబ్బులు ఇవ్వాలంటూ తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. వారిని కడతేర్చి, అడ్డు తొలగించుకొంటే, స్వేచ్ఛ గా, ఆస్తులను అనుభవించవచ్చు అనే దురుద్దేశంతో ఇంటిలో వున్న ఐరన్ రాడ్డుతో తన తల్లిదండ్రులను చంపడానికి దాడి చేసాడు. తల్లిదండ్రులు కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారి రాకను చూసి, అక్కడ నుండి ప్రతాప్ పరారయ్యాడు. జరిగిన విషయమై యిల్లపు లక్ష్మి రిపోర్ట్ ఇవ్వగా, అనకాపల్లి టౌన్ సీఐ టీ.వీ. విజయకుమార్ కేసు నమోదు చేసి ఎస్.ఐ. ఈశ్వరరావు కు దర్యాప్తు బాధ్యతను అప్పగించారు. దర్యాప్తు లో బాగంగా సదరు హత్య ప్రయత్నం చేసిన యిల్లపు ప్రతాప్ సాయిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ కి తరలించారు.

## వాహనాలను తనిఖీ చేసిన సీఐ స్వామి నాయుడు

కసింకోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కసింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. గురువారం మండలంలోని తాళ్లపాలెం జంక్షన్ వద్ద తన సిబ్బందితో సిఐ స్వామినాయుడు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్ల పై వారి కుటుంబ సభ్యులు అంతా ఆధారపడి ఉంటారని, వారిని దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ.!



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఎస్ రాయవరం నక్కపల్లి సర్కిల్ పరిధిలో వివిధ రహదారి ప్రదేశాల్లో సీఐలు కే.కుమార్ స్వామి, ఎల్. రామ కృష్ణల ఆధ్వర్యంలో ఎస్సైలు విభీషణరావు, సన్నిబాబులు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై కేసులు నమోదు చేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ,హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఇరు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోడపత్రిక విడుదల



నక్కపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి వారి బంగారు భవితకు బాటలు వేయండి అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి యూటీఎఫ్ విశాఖ జిల్లా కమిటీ ముద్రించిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ గోడ పత్రికను గురువారం సాయంత్రం విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమా కుమార్ ,డిప్యూటీ డీఈఓ ఎ. సోమేశ్వరరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రచారంలో భాగంగా యూటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయని ఈ సందర్భంగా డీఈఓ యూటీఎఫ్ నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి ఆర్ అంబేద్కర్, కోశాధికారి కె. రాంబాబు,కార్యదర్శులు రియాజ్ అహ్మద్, టి.జగన్ తదితరులు పాల్గొన్నారు.


## విషయ విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన



సబ్బవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

2024-25 ప్రైమరీ స్కూల్ విషయ విజ్ఞానంపై గురువారం సబ్బవరం మండల విద్యాశాఖ అధికారి ఎంఔ రవీంద్రబాబు ఆధ్వర్యంలో మండలంలో గల 5 ఎంపిక చేయబడిన ప్రాథమిక పాఠశాలల నుండి 5బాలికలు 5గురు బాలురు మొత్తం 10మంది విద్యార్థుల ను ఆయాపాఠశాలఉపాధ్యాయులు ఎస్.కె. అజారుద్దీన్, బి.పావని, డి.నాగేశ్వరరావు, ఈ.వెంక ట్రావు, కె.వి రమణ సిఆర్ఎంటి ఎన్ కళాభారతి తో కలిసి మండలం లో గల మండల గ్రంథాలయం పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫైర్ స్టేషన్లను సందర్శించడం జరిగినది. లైబ్రరీ శిరీష, స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.రమణ, వైద్య అధికారిని ఎం.సత్యదీపిక, డెంటల్అసిస్టెంట్ ఆప్తమాలజిస్ట్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కె.అప్పలనాయుడు ఆయా శాఖలకు సంబంధించిన విషయజ్ఞానాన్ని విద్యార్థులకు అందిం చారు. విద్యార్థులు ఆయాశాఖలకుసంబంధించిన అంశాలను తెలుసుకోవడానికి ఆసక్తి ప్రదర్శించారు. ఆనం దించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ఎంఈఓ బట్టర్ మిల్క్, బిస్కెట్ ప్యాకెట్స్, డ్రింక్స్ అందిం చారు.

## పీటీజీ గిరిజనులకు పాదరక్షల పంపిణీ



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారత భావాన్ని చాటుకున్నారు. ఈనెల 7న పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడులో ఆయన పర్యటించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించిపోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పాంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్ఆర్జీఎస్ ఉన్నత యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు. ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు ఆవరసమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రామునాయుడు సమక్షంలో పాదరక్షులు పంపిణీ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారతకు ఆ గ్రామ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. 87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షులు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు



చింతపల్లి ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ముత్యాలమ్మ జాతరలో భక్తులకు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు అన్నారు. గురువారం ఉత్సవ కమిటీ వివిధ సంఘాలు, గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 27 వరకు నిర్వహించే అమ్మవారి జాతరను అత్యంత వైభంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామ న్నారు. ఈజాతరకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు హాజరుకానున్నట్టు అంచనా వేయడం జరిగింద న్నారు. అమ్మవారి ఆలయంలో భక్తుల కోసం మండపం, క్యూలైన్ పాటించేందుకు బారికెడ్లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. భక్తుల సౌకర్యార్థం హనుమాన్ జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు తాత్కాలిక మరుగుదొడ్లు, రక్షిత మంచి నీటి పథకాలు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరడం జరిగిందన్నారు. పారిశుధ్యం మెరుగుపర్చేందుకు పంచాయతీ అధికారులు అదనపు కార్మికులను ఏర్పాటు చేదంతోపాటూ నీటి సమస్య తలె త్తకుండగా ట్యాంకర్లతో సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. నాలుగు రోజులు జిల్లా పరిషత్, సబ్ జైల్, అమ్మవారి ఆలయం వద్ద మూడు సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు ఏర్పాటు చేశామని, ప్రతి రోజు సాయంత్రం వినోద కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈఏడాది డిగ్రీ కళాశాల నుంచి హను మాన్ జంక్షన్ వరకు విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎటువంటి సమస్య తలెత్తకుండగా ఉత్సవ కమిటీ సభ్యులు జాతరలో పని చేస్తారన్నారు. జాతర విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పెది రెడ్ల బేతాళుడు, కమిటీ సభ్యులు నూరు. చేరా రమణ పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

**టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ పిల్లి నరేష్,** తండ్రి: శ్రీ పిల్లి సుబ్బారావు, డి.నెం.14-152, నెహ్రూ నగర్, ఆరిలోవ పోలీసు స్టేషన్ దగ్గర, సెక్టార్-3, విశాఖపట్నం-530040, **వేరొక చిరునామా: శ్రీ పిల్లి నరేష్,** తండ్రి: శ్రీ పిల్లి సుబ్బారావు, #ఫ్లాట్ నెం.401, మూడవ అంతస్తు, డి.నెం.2-80 దగ్గర, "శ్రీ భగవాన్ హిల్ వ్యూ", బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530048. **వేరొక చిరునామా: శ్రీ పిల్లి నరేష్,** తండ్రి: శ్రీ పిల్లి సుబ్బారావు, #సరితా నిర్మా & జియో స్ట్రక్చర్స్", డి.నెం.50-27-18, రెండవ అంతస్తు, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి పిల్లి లోవదేవి,** భర్త: శ్రీ పిల్లి నరేష్, డి.నెం.14-152, నెహ్రూ నగర్, ఆరిలోవ పోలీసు స్టేషన్ దగ్గర, సెక్టార్-3, విశాఖపట్నం-530040. **వేరొక చిరునామా: శ్రీమతి పిల్లి లోవదేవి,** భర్త: శ్రీ పిల్లి నరేష్, #ఫ్లాట్ నెం.401, మూడవ అంతస్తు, డి.నెం.2-80 దగ్గర, "శ్రీ భగవాన్ హిల్ వ్యూ", బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530048.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 16-03-2024న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.16-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 40,24,897/-** (అక్షరాల నలభై లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది. 17.03.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.21.05.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 24-05-2024న (ప్రజాశక్తి : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **టైమ్స్ ఆఫ్ ఇండియా: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.16-03-2024న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ మరియు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చినగదిలి మండలం, మధురవాడ, బక్కనపాలెం గ్రామం మరియు పంచాయితీ, సమీప డోర్ నెం. 2-80, సర్వే నెం. 36 భాగం, జిరాయితీ పట్టా నెం. 174లోని మొత్తం 1630.50 చ॥గ॥లు లేదా 1363.80 చ॥మీ॥లలో 320 చ॥గ॥లు లేదా 267.61 చ॥మీ॥లలో 60.00 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటా స్థలంతో "శ్రీ భగవాన్ హిల్ వ్యూ", మూడవ అంతస్తులోని 1455 చ॥అ॥లు (కామన్ ఏరియాలు, ఉపయోగమైన కారిడార్స్, మెట్లు, బాల్కనీలు, లిఫ్ట్ ఏరియాలతో సహా) పరిధిలో గల ఫ్లాట్ నెం. 401 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఆస్తి శ్రీ పిల్లి నరేష్, తండ్రి: శ్రీ పిల్లి సుబ్బారావు గారికి చెందినది. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4338/2018, తేది:23.08.2018** ప్రకారం). **స్థలంకు హద్దులు: తూర్పు:** శ్రీమతి చిట్టూరి రత్న కుమారి గారి స్వాధీనంలో వున్న సొంత భూమి, **దక్షిణం:** 40 అ॥ల రోడ్డు, **పడమర:** ఇతరుల ఖాళీ భూమి, **ఉత్తరం:** కొండ, **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఎంట్రన్స్ మరియు కామన్ కారిడార్, **దక్షిణం:** ఫ్రంట్ సెట్-బ్యాక్, **పడమర:** సైడ్ సెట్-బ్యాక్, **ఉత్తరం:** ఓపెన్ డక్. **కొలతలు: తూర్పు వైపు:** 142.'06", **దక్షిణం వైపు:** 103.'00", **పడమర వైపు:** 142.'06", **ఉత్తరం వైపు:** 103.'00".

తేది: 16-04-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## అగ్ని ప్రమాదాలపై అవగాహన

గరివిడి ఏప్రిల్,17 ప్రభాతవార్త

స్థానిక ఒక ప్రైవేటు పాఠశాలలో చీపురుపల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం అధికారులు నిర్వహించారు. అగ్ని ప్రమాదం నుండి బయట పడే మార్గాలని అగ్నిమాపక అధికారి డి.సోమసుందర్. సిబ్బంది వివరించారు. అగ్నిప్రమాదాలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అగ్నిమాపక అధికారి సోమసుందర్ పేర్కొన్నారు.

## మంచి పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డకి ఆరోగ్యం

గుర్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మంచి పౌష్టికాహారంతో తల్లి బిడ్డలు ఆరోగ్యాంతలుగా ఉంటారని గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ ప్రతినిధులు రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ అప్పలరాజు తెలిపారు.గుర్ల సెక్టార్ పరిధిలో గల గురువారం పోషణ పట్వాడపై గురు వారం అవగాహన కార్యక్రమం జరిగింది. అంగనవాడి సూపర్వైజర్లు పద్మావతి, శకుంతల,రాధిక పాల్గొని మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తోనే పిల్లలకి, గర్భిణీలకి మంచి ఆరోగ్యం అని తెలిపారు. అంగనవాడి కార్యకర్తలు, అంగన్వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



## మహిళ అనుమానాస్పద మృతి

రావాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలో రావాడ గొల్లపేటలో మహిళ అనుమానస్పద మృతి ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూ వివాదమై భార్య ఇప్పిలి అంకయ్యమ్మకు భర్త రమణకు తరచూ వివాదం జరిగేదని గ్రామస్తులు వాపోతున్నారు. తరచు భర్త నానా హింసలకు గురి చేస్తున్నట్లు ఆ బాధలు తల లేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఒక కోణంలో అలానే భర్త రమణ, మృతురాలి బావ నర్సమ్మ,చిన్న కుమారుడు ఇప్పిలి వెంకటేష్‌కు ఈ ఘటనలో వున్నారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మృతురాలి బావ అయినటువంటి ఇప్పిలి నరసింహకు వివాహం జరిగి విడాకులు తీసుకోవడం జరిగింది. మృతురాలి భర్త,బావ అయినటువంటి ఇప్పిలి నరసమ్మ ఒకే ఇంట్లో ఉంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు పోలీసులు ప్రారంభించారు.

## గ్రామ మండల సమాఖ్యల్లో ఆదాయం పెంచాలి



పాచిపెంట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గ్రామ, మండల సమాఖ్యల్లో ఆదాయం పెంచాలని వెలుగు ఏపీ డి వై. సత్యం నాయుడు సూచించారు. మండల కేంద్రమైన మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో సీసీ లకు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు స్వంత నిధులు సిఐఎఫ్, విఓఆర్ఎఫ్ నిధులు అప్పులు ఇచ్చి మండల సమాఖ్య ఆదాయం పెంపొందించాలని సూచించారు. సభ్యులు తీసుకొన్న అప్పులు తప్పనిసరిగా జీవనోపాధి కోసం మాత్రమే వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు, మండలంలో వీడీవికే సభ్యులకు శిక్షణలు ఇచ్చి యాక్టివిటీ జరిగే విధంగా అవగాహన కల్పించాలని కోరారు.

## 21న మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్ష

కురుపాం,ఏప్రిల్ 17, ప్రభాతవార్త

స్థానిక ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల కురుపాం 2025-26 విద్యా సంవత్సరమునకు ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్షలు ఈ నెల21 న జరగనున్నట్లు ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్షలు కోసం 240 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారుఅని ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష 21/4/2025 ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకూ కురుపాం ఆదర్శ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ ద్వారా హాల్ టిక్కెట్‌ను డౌన్లోడ్ చేసుకోవలని పరీక్ష కేంద్రానికి ఉదయం 8.00 గంటలకు చేరుకోవలెను ఆమె అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 9290452055, 76748 58698 ను సంప్రదించవలసిందిగా కోరారు.

## విధుల్లో చేరిన నూతన కమిషనర్ తారక్ నాథ్

నెల్లిమర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీ నూతన కమిషనర్ నియమితులైన ఎ.తారక్ నాథ్ గురువారం విధుల్లో చేరారు. ఎఫ్ఎసి కమీషనర్‌గా ఇంత వరకు బాధ్యతలు నిర్వర్తించిన విజయనగరం మునిసిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ కె.అప్పల రాజు ఆయనకు స్వాగతం పలికి బాధ్యతలు అప్పగించారు. కార్యాలయ సిబ్బంది నూతన కమిషనర్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ తారన్నాద్ విలేకర్లతో మాట్లాడుతూ నగర పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అందరి సహకారంతో ముందుకు వెళ్తానని అన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలు చేపడతానని అన్నారు.

## దళితులు చంద్రబాబుకు రుణ పడి ఉంటారు..



నెల్లిమర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఎస్సిల వర్గీకరణకు కేబినెట్ ఆమోదం ద్వారా పచ్చ జెండా ఊపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్రంలోని దళితులు రుణ పడి ఉంటారని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది పోతల రాజప్పన్న అన్నారు. నెల్లిమర్లలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని జనాభా ప్రాతిపదికన షెడ్యూల్ కులాలు మూడు వర్గాలుగా వర్గీకరణ చేయడం సమంజసమని అన్నారు. త్వరలోనే విడుదల కానున్న డిఎస్‌సి నోటిఫికేషన్‌కు ఈ కొత్త రిజరేషన్లు అమలులోనికి వస్తాయని అన్నారు టిడిపి సి సెల్ నాయకులు దన్నాన గోవింద్, కింతాడ కళావతి,పొడుగు కృష్ణవేణి పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన వైకాపా నేత దేముడు



గజపతినగరం ఏప్రిల్ 17, ప్రభాతవార్త

వైకాపా నాయకుడు, రిటైర్డ్ ఇరిగేషన్ డిఈ డి.దేముడు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.రాజమండ్రి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో ఆయన బిజెపిలో చేరారు పురందేశ్వరి కం దువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, గజపతినగరం నియోజకవర్గం ఇంచార్జ్ సరిది దుర్గా ప్రసాద్, మాజీ మండలం అధ్యక్షులు అరిశెట్టి ఏడుకొండలు, రాజాన రమణ పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ్ పక్షోత్సవ అవగాహనా ర్యాలీ



వియ్యంపేట, ఏప్రిల్17, ప్రభాతవార్త


ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల ముసిరామ్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. ఉమాదేవి, అడిషనల్ పిఓ.లక్ష్మిభాయి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు సూపర్‌వైజర్స్ రమణమ్మ, స్వర్ణలత తెలిపారు. ముఖ్యఅతిధిగా కొత్తవలస మండల అధ్యక్షులు నీలం శెట్టి గోపమ్మ పాల్గొన్నారు. 1000 రోజులు పిల్లలు సంరక్షణ ప్రాముఖ్యత వివరించారు. సర్పంచ్ చింతల పైడినాయుడు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రసాద్, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, ఎమ్. ఎల్. హెచ్. పి. ధనలక్ష్మి, ఏ. ఎన్. ఎమ్. గౌరీ, క్లస్టర్ అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## మంచి జీవనశైలే ఆరోగ్యవంతమైన జీవితానికి నాంది : ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

మెరకముడిదాం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మంచి జీవనశైలితో ఆరోగ్యవంతమైన జీవితానికి నాంది పలక వచ్చుని ఐసిడిఎస్ పర్యవేక్షరాలు శ్రీదేవి అన్నారు. పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా గురు వారం మండలంలో గల చెల్లాపురంలో గర్భిణీలకు తల్లు లకు ఆమె ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం నేత మాజీ సర్పంచ్ రెడ్డివరం మాట్లాడుతూ ప్రభుత్వం మాతా శిశువుల సంరక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని వీటిని సద్వినియోగపర్చుకోవాలన్నారు. పాఠశాల సిబ్బంది ముత్యాల నాయుడు, సత్యనారాయణ, తల్లులు, గర్భిణీలు,. సెక్రటరీ జి సంతోష్ ఏఎన్ఎం వెంకటరమణమ్మ, ఆషా బి శ్రీదేవి అంగన్‌వాడీ టీచర్స్ కె జయమ్మ,బి ఆదిలక్ష్మి, బి లక్ష్మి,డి సింహాచలం, ఆయా కె.నాగమణి పాల్గొన్నారు.



## దుక్కి యంత్రాల పంపిణీ

గజపతినగరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలోని కొత్తబగ్గం, కొనిస గ్రామాలలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు అందించిన దుక్కి యంత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల వద్ద ఆగ్రోస్ జిల్లా ప్రబంధకులు చంద్రశేఖర్ బాబు, గజపతినగరం సహాయ సంచాలకులు కే.మహారాజన్, మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి ఆన్లైన్ పద్ధతి ద్వారా దుక్కి యంత్రాలు రైతులకు అందించు విధానంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయాధికారి లోకేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, భార్గవి, రైతులు, ఆగ్రోస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుగుబిల్లి సచివాలయంలో పేరుకే ఆధార్ కేంద్రం

**దాదాపు సంవత్సరం నుంచి అందని ఆధార్ సేవలు -మరమ్మతులకు గుర్రైనా పట్టించుకోని సచివాలయ సిబ్బంది -ఇది గురుగుబిల్లి సచివాలయం సిబ్బంది తీరు -ఉల్లిభద్ర,రావివలస, ఆధార్ కేంద్రాలకు వెళుతున్న ఈ ప్రాంత ప్రజలు**

గురుగుబిల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలోని ఆధార్ కేంద్రం మూతపడి దాదాపు సంవత్సరం పైపడు తున్నప్పటికీ పట్టించుకునే అధికారులు కరువయ్యారు. దీంతో ఆధార్ సేవలు నిమిత్తం ఈప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయినప్పటికీ అధికారులకు చీమకుట్టి నట్లయినా లేదని పలువురు పేర్కొంటున్నారు. ఏదో విధులకు హాజరయ్యామా లేదా అన్న చందంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారు తప్ప ఆధార్ కేంద్రం ద్వారా సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లిన దాఖలాలు లేవని పలువురు అంటున్నారు. మూతపడిన అధార్ కేంద్రమును తెరిచి సేవలు అందించు దామన్న కనీస బాధ్యతను విస్మరించారని పలువురు అంటున్నారు. ప్రస్తుతం గరుగుబిల్లి, పెద్దూరు, రావుపల్లి, గొట్టివలస, తదితర ప్రాంతాలకు చెందిన వారు ఆధార్ సేవలు నిమిత్తం ఉల్లిభద్ర, రావివలస, గ్రామ సచియాలకు వెళు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## క్యూ ఆర్ కోడ్ ద్వారా గంజాయిపై సర్వే చేపట్టాలి



నెల్లిమర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గంజాయి లభ్యతకు సంబంధించిన సర్వే క్యూఆర్ కోడ్ను గ్రామాల్లో ప్రతి వాట్సాప్ గ్రూపులో పోస్టు అయ్యేలా మహిళా పోలీస్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్ఐ బి.గణేష్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం మండలంలోని అందరు మహిళా పోలీస్లతో సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సూచనలుచేశారు.శక్తి యాప్ ఉపయోగాల గురించి వివరించాలని అన్నారు.

## నందబలగ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

తెర్లాం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మండలంలో నందబలగ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిధిగా ఎస్ఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు పాల్గొన్నారు. ప్రధాన ఉపాధ్యాయుడు ఏ.ఈశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని వివిధ పోటీలలో నిర్వహించి విద్యార్థుల ప్రతిభ పాటలను ప్రదర్శిస్తున్నామని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీవిద్య, గోపాలరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎల్ క్రికెట్ టోర్నీ విజేత కురుపాం కింగ్స్

కురుపాం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

కురుపాం సాయిబాబా గుడి ఏదురుగా ఉన్న గ్రౌండ్ వద్ద కురుపాం ప్రీమియర్ లీగ్ ఆర్గనైజర్స్ దొనక నవీన్, పెద్దింటి ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో గత నెల రోజులగా జరుగిన క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. గురువారం ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ ల్లో కొండవాడ టీమ్ పై కురుపాం కింగ్స్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కొండవాడ టీం 16 ఓవర్లకు 10 వికెట్లు నష్టానికి 110 పరుగులు చేసింది. విరామం అనంతరం బ్యాటింగ్‌కి దిగిన కురుపాం కింగ్స్ టీం నాలుగు వికెట్లు మిగిలి ఉండగానే 111 రన్స్ చేసి కొండవాడ జట్టుపై విజయంసాధించింది. విన్నర్స్‌కు ప్రైజ్ మనీ 40,000 తో పాటు ట్రోఫీని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన కొండవాడ జట్టుకు 20,000 రూపాయల ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీతోని మాజీ జెడ్పిటిసి అందవరపు కోటేశ్వరరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదిల్,శెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ జి.రమణమూర్తి, వంశి, రమేష్ సుకేష్ చంద్ర పండా, త్రిపుర, తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా వాహన తనిఖీలు

మక్కువ ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

మండల కేంద్రం మక్కువ పరిధిలోని సువర్ణముఖి నది వంతెన వద్ద పోలీసు శాఖ తనిఖీలు గురువారం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని సరైన ధ్రువపత్రాలు లేని వారి పై అపరాధ రుసుములు వేశారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు అన్ని ధ్రువపత్రా లు కలిగి ఉండడం కాకుండా హెల్మెట్ ధరించి నడవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. శిక్షణ పొందు తున్న ఎస్సైలు నాగరాజు, గోపీ, ఏఎస్ఐ హెచ్ సి రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలు నివారించకోవచ్చు

శృంగవరపుకోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



అప్రమత్తత తోనే అగ్ని ప్రమాదాలు నివారించకోవచ్చని ఎస్.కోట ఫైర్ స్టేషన్ ఎస్ఐ.షేక్ మదినా తెలిపారు.అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని భవానీనగర్‌లో డా.వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.ఎస్ఐ షేక్ మదినా పాల్గొని మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ జానకీ దేవి, ఉపాధ్యాయులు, విధ్యార్దులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం.. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు..



చీపురుపల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూటమి ప్రభు త్వం నిర్వీర్యం చేస్తుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. గురువారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశము నకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శాఖల వారీగా అధికారులను ప్రశ్నిస్తూ ఉపాధి హామీ అధికారులను కూడా పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలు వారిగా వలసలను నివారిస్తూ ప్రతి ఒక్కరికి పనిని కల్పించి ఉపాధిని అందజేయాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధి హామీ పథకం చట్టానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. సకాలంలో పనులు కల్పించలేక, బిల్లులు చెల్లించకపోవడంతో పాటు శ్రమకు తగ్గ వేతనం లభించకపోవడం తో వేతనదారులంతా వలస బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, మండల ఉపాధ్యక్షురాలు కరిమజ్జి వెంకటమ్మ, డిఎల్‌డివో హేమ్ సుందర్రావు, ఎమ్మార్వో ఎన్ రాజారావు, ఎంపీడీవో సురేష్, పాల్గొన్నారు.


## రక్తదానం ప్రాణదానంతో సమానం : చింతల రామకృష్ణ

రామభద్రపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



గ్రామానికి చెందిన పూడి సత్యనారాయణ స్మారక సందర్భంగా పూడి వీధికి చెందిన యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి అధ్యక్షులుగా వ్యవహరించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ రాకధానం గొప్ప దానం అన్నారు ఇందులో వందమందికి పైగా రక్తదానం చేశారు. తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి చింతల్ రామకృష్ణ తహశీల్దార్ సులోచన రాణి ఎస్సై వెలమల ప్రసాద్ రావు ఎంఈఓ తిరుమల ప్రసాద్ స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడాలి : మాజీ డి సీఎం



సాలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

సాలూరు పట్టణ బంగారమ్మ కాలనీలో కొలువై ఉన్న శ్రీ బంగారమ్మతల్లి అమ్మవారి 18 వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులు పాటు గుడి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అమ్మవారిని దర్శించుకుని అలాగే అక్కడ జరిగిన పూర్ణాహుతి హెూ మంలో పూజలో పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పలనాయుడు, మాజీ వైస్ చైర్మన్ గిరిరఘు ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వంతోనే ఎస్సీలకు సామాజిక న్యాయం : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, ఏప్రిల్17, ప్రభాతవార్త




ఈ ఉమ్మడి ప్రభుత్వం లోని ఎస్సీలకు సామాజిక న్యాయం లభిస్తుందని విజయ్ చంద్ర అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేయడంపై ఎస్సీ కులస్తులు ఎమ్మెల్యేతో కలిసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ కులస్తులకు సామాజిక న్యాయం తమ అది నాయకుడు నారా చంద్రబాబు కృషి ఎంతో ఉందని అన్నారు . ఎస్సీలులో పలు ఉపకులాలు ఉన్నాయని అందులో ప్రధానంగా మాల, మాదిగ, రెల్లి కులస్తులకు మాత్రమే సమాజంలో సమన్యాయం జరుగుతుందని, కానీ తమ నాయకుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం అందులో ఉన్న ఉపకలాలకు కూడా సమన్యాయం జరగాలని ఆశించి ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపటం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వలన ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. డీఎస్సీ లో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ నాయకులు టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## రాజకీయ పబ్బం గడుపుకోవడానికే వైసిపి డ్రామాలు

**ఇది నచ్చకే వాళ్ళని 11 సీట్లకే పరిమితం చేశారు : కిమిడి నాగార్జున**



విజయనగరం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి

మతాలు, కులాలు, వర్గాలను రెచ్చగొట్టే మనస్తత్వం వైసీపీదేనని విజయ నగరం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున విమర్శించారు. విజయనగరంలోని అశోక్ బంగ్లాలో ఆయన గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 2019లో విద్వేషాలు రెచ్చగొట్టి వైసిపి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఏ వర్గానికి మేలు చేయకపోవడంతో ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా, అధికారం కోల్పోయినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేద న్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి నేపథ్యంలో మతాలు మధ్య విధ్వంసం సృష్టించాలని వైసిపి ప్రయత్నించిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు. వైసీపీకి హిందూ మతం అంటే గౌరవం ఉందా అని ప్రశ్నించారు. పాత్రికేయుల సమావేశంలో పార్టీ నాయకుడు కర్రోతు నర్సింగరావు కూడా పాల్గొన్నారు.



**సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు పార్టీ క్యాడర్ కుపిలుపునిచ్చారు. సీఎం పుట్టినరోజు నేపథ్యంలో ఆమె గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.**

**విజయనగరం, ప్రభాతవార్త ప్రతినిధి**

## ఏకలవ్య పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మక్కువ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అనస భద్ర ఏ కలవ్య పాఠశాలలో ఆరో తరగతి ప్రదేశాలు ఈనెల 21 నుండి ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ బి ఎర్రు నాయుడు తెలిపారు. గతంలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు పాల్గొన్న విద్యార్థులకు మెరిట్ ఆధారంగా ఆయా పాఠశాలలకు జాబితాలు వచ్చాయనరు అర్హులైన విద్యార్డులకు మొబైల్ ఫోన్ ద్వారా ఎస్ఎంఎస్‌లు కూడా పంపడం జరిగిందన్నారు. అవసరమైన ధ్రువపత్రాలు పట్టుకుని పాఠశాలను సంప్రదించాలని ఆయన అన్నారు.

## దళితులు పక్షపాతి చంద్రబాబు.. దళిత నేతల హర్షం..



గజపతినగరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితుల పక్షపాతి అని మరోసారి రుజువు చేసుకున్నారని టిడిపి నేత, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, దళిత నాయకులు, మాజీ ఎంపీపీ బి. దేవుడమ్మ, సున్నపు రామస్వామి, గణేష్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, ఎస్సిల వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు. గత పాలకులు దళితులను నిర్లక్ష్యం చేశారని, చంద్రబాబు హయాంలోని కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలోనే ఎస్సీ వర్గీకరణకు పచ్చ జెండా ఊపడం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్రంలోని దళితులు రుణపడి ఉంటారన్నారు డా.బి.ఆర్ అంబేద్కర్ తరువాత దళితులకు చంద్రబాబు నాయుడే నాయకుడన్నారు. షెడ్యూల్ కులాలను మూడు వర్గాలుగా వర్గీకరణ చేయడం ఆమోదయోగ్యమైన నిర్ణయము అన్నారు. ఈ వర్గీకరణ వలన రాజకీయ, ఉద్యోగాల్లో దళితులకు మరింత సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, చప్ప చంద్రశేఖర్, వైకుంఠం ప్రదీప్ కుమార్, శ్రీరమ్రెడ్డి రామ్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 1800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం..4గురు అరెస్ట్

కురుపాం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



కురుపాం ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ సీఐ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు గురువారం స్టేషన్ పరిధిలో గల చిన్న మేరంగి దాడులు నిర్వహించగా నాటు సారా తయారీకి సిద్ధముగా ఉన్న 18 వందల లీటర్ల బెల్లపు ఓటను అలాగే 40 లీటర్ల నాట్ సారాను స్వాధీనం చేసుకుని నేలపాలు చేసినట్లే సి ఐ శ్రీనివాసరావు చెప్పారు. అందుకు సంబంధించిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారుచేసిన ఎవరైనా సారా తయారీకి అవసరమైన ముడి సరుకులు విక్రయించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు ఈ దాడుల డిటీఎఫ్ సిఐ శేఖర్ బాబు, ఎస్ ఐ రాజశేఖర్, చంద్రకాంతు, సిబ్బంది పాల్గొనట్లు ఆయన తెలిపారు.

## నిరభ్యంతర పోరంబోకు భూమిలో ఇళ్లు కట్టుకున్న పేదలకు ఇళ్లపట్టాలకై దరఖాస్తు ఆహ్వానం



లక్కవరపుకోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలములో అన్ని గ్రామాలలో ఎవరైతే నిజమైన పేదలు ఆయా గ్రామాలలో ఎవరైతే నిరభ్యన్తర ఫోరమ్ బోకు భూములలో ఇల్లు కట్టుకుని జీవిస్తున్నారో వారి భూములను ప్రభుత్వ జి ఓ ఎం ఎస్ నెంబర్ 30 ప్రకారము రెగ్యులర్ చేసి అర్హత వున్నవారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుంది అని ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద రావు తెలిపారు గురువారం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వి ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం ఎటువంటి నివాస స్థలాలను రెగ్యులర్ చేయనుందో వివరాలు తెలియజేసారు 150 గజాలలోపు పక్కా ఇల్లు లేదా రేకుల షెడ్ లేదా పక్కా ఇల్లు నిర్మించుకున్న వారికీ ఎటువంటి రెజిస్ట్రేషన్ రుసుము లేకుండా పట్టా ఇస్తాము అని బి పీ ఎల్ కుటుంబానికి చెంది నెల ఆదాయం 10 వేలు లోపు వున్నవారికి ఆయా కుటుంబాలలో ప్రభుత్వ వుద్యోగస్తులు లేని వారికీ స్వంత నాల్గు చక్రాల వాహనాలు (టాక్సీ బోర్డ్ మినహాయింపు )లేని వారు అర్హులు అని ఆయా గ్రామము 150 నుంచి 450 గజాల నిరభ్యంతర ఫోరమ్ బోకు స్థలాలను ప్రభుత్వ రిజిస్ట్రేషన్ నిబంధనలు అనుసరించి రెగ్యులర్ చేసి పట్టా ఇస్తామని తహసీల్దార్ తెలిపారు అర్హత వున్నా పేదవారు దరకాస్తు చేసుకునేలా ప్రిత్సహించాలని వి ఆర్ ఓ లకు సూచించారు ఈ సమావేశం లో డి టి రమేష్ ఆర్ ఐ సన్యాసిరావు విఆర్ఓలు పాల్గొన్నారు


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
రీజనల్ ఆఫీస్, 2వ అంతస్తు, లలిత టవర్స్, కలెక్టరేట్ జంక్షన్ దగ్గర, పవర్‌హౌస్ ఎదురుగా, ఎస్.కోట రోడ్డు, విజయనగరం-535003.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకున్నారు. రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపిన నోటీసు వారి ... తేది. 24.04.2025 లోపు ... తేది. 25.04.2025 మ॥ 12.00 గం॥ల నుండి 02.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. ...

| క్ర.స | బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు & చిరునామా | ఖాతా నెం. | లోన్ యొక్క తేదీ |
|---|---|---|---|---|
| 1 | మెయిన్ బ్రాంచ్, రాజాం ఫోన్: 7702249933 | శ్రీ. వారణాసి ప్రసాద రావు, S/o భరత్ 0-00, మారుతీ నగర్, ..., పొనుగుటివలస, శ్రీకాకుళం, A P-532127 | 183616540003291 | 12.06.2024 |
| 2 | భైరిపురం ఫోన్: 9642459242 | శ్రీ కందుల రాజేష్ C/o K కామేశ్వరరావు, 37-7-39, సత్య నగర్, శివాలయం టెంపుల్ దగ్గర, ఎదురుగా, 5వ టౌన్ పోలీస్ స్టేషన్, కంచరపాలెం, విశాఖపట్నం (అర్బన్), ఎ.పి.-530 008 | 234716540002359 | 01.11.2023 |

నియమ నిబంధనలు: (1) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (2) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 17.04.2025, స్థలం: విజయనగరం సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సాంఘిక మాధ్యమాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : కవిటి ఎస్సై రవివర్మ



కవిటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఎస్సై రవివర్మ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఈగల్ టీంను పరిచయం చేసి విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు, మత్తుపదార్దాలకు దూరంగా ఉండి, విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో ఉంటూ సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకుంటూ క్రమశిక్షణతో చదువుకుంటూ ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఇటీవల విద్యార్థులు భాగోద్వేగాలకు లోనై క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇలా చేసి వారి బంగారు జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, ప్రధానోపాధ్యాయులు బెందాళం మల్లేశ్వరరావు, ఎఎస్ఐ కూర్మారావు, ఉపాధ్యాయులు జానకిరావు, వెంకటరావు, వాసుదేవరావు, గిరిబాబు, భగవతి కృష్ణశర్మ, అరుణకుమారి,ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ కొండవలస పాఠశాల పరిశీలన



రేగిడి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండలంలో గల కొండవలస మండల పరిషత్ ఉన్నత పాఠశాలను కొండవలస పాఠశాలను గురువారం మండల విద్యాశాఖాధికారి 1 ఎం.వి.ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు పిల్లల మధ్యాహ్న భోజన తయారీ విధానం, ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు తదితర రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులు 74 మందికి 74, ఉపాధ్యా యులు 5గురికి 5 హాజరు చూసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు చుక్కా వైకుంఠరావుకు అడ్మిషన్ డ్రైవ్ పూర్తి చేయాలని వీలైనంత ఎక్కువ మందిని పాఠశాలల్లో చేర్పించేటట్లు చూడాలని ఇతర ఉపాధ్యాయులతో సైతం వేసవి సెలవుల్లో పిల్లలను పాఠశాలల్లో జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వైకుంఠరావు, చిట్టూరు నారాయణ రావు, జి.లక్ష్మీనారాయణ, ఎస్.అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

## అంతా విష(మ)మే...

### యువత కల్తీ ఆహారంపై దృష్టి సారించాలి



నరసన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

విద్యార్థులు, యువత కల్తీ ఆహారంపై దృష్టి సారించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ పొన్నాడ గణేష్, ఆహార కల్తీ నిరోధక జిల్లా అధికారి రత్నం పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల సందర్భంగా గురువారంర నరసన్నపేట స్థానిక రాజావేణుగోపాల ప్రైవేట్ ఐటిఐ కళాశాల నందు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆహార ధాన్యాల నుంచి పప్పు దినుసుల వరకు ప్రతి చోటా కల్తీ జరుగుతుందని దీనిపై శ్రద్ధ వహించాలని అన్నారు. రోడ్డు మీద అమ్మే నానా రకాల నాశిరకం ఫుడ్‌పై ఆలోచన కలిగి కల్తీకి దారి తీసే ఆహారాలపై దృష్టి సారించాలని కోరారు ఫ్రూట్ షాపుల్లో అనేకమైన పండ్లుపై రసాయనాలు చల్లి త్వరగా పండే విధంగా కొనుగోలుదారులు ఆలోచన కలిగి ఉన్నారని, కాబట్టి పండ్లు కొనేటప్పుడు శుభ్రంగా కడిగి వాటిని తీసుకోవాలని అన్నారు. ఈ రోజు పెద్ద మొత్తంలో యువత అంతా కూడా రోడ్డు మీద దొరికే ఆహార పదార్థాలకు అలవాటయ్యారని, వాటిని తినడం ద్వారా అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత అంతా కూడా కూల్ డ్రింక్స్, ఫాస్ట్ ఫుడ్స్‌కు అలవాటై వారి ఆరోగ్య సమస్యలకు వారే కారణం అవుతున్నారని, అదే విధంగా జిల్లాలో ఉన్న అనేక హోటల్స్‌లో కనీసం ఫుడ్ క్వాలిటీ పాటించకుండా నిల్వ ఉన్న ఆహార పదార్థాలను కస్టమర్లకు పంపిణీ చేస్తూ పెద్ద మొత్తంలో సొమ్మును దోచుకుంటున్నారని వాటిని వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు నిలువరించాలని కోరారు. రాజా వేణుగోపాల ఐటిఐ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల విచక్షణతో కల్తీ ఆహారంకు దూరంగా ఉండి అనేక మందికి కల్తీ ఆహారం వలన జరిగే అనారోగ్య సమస్యలు తెలియజేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వాసు, క్రాంతి, వేణు, రాజారావు పాల్గొన్నారు.

## కార్డియో ఆరోగ్యంకు బాదం తోడ్పాటు

గార, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కొత్త పీర్ రివ్యూడ్ ప్రచురణలో ప్రపంచంలోని ప్రముఖ ఆరోగ్య, పోషకాహార నిపుణులు ప్రతిరోజూ బాదం తినడం కార్డియో మెటబాలిక్ ఆరోగ్యానికి అర్థవంతమైన ప్రయోజనాలను అందిస్తుందని డాక్టర్ రోహిణి పాటిల్, పోషకాహార నిపుణులు షీలా కృష్ణస్వామి తెలిపారు. గురువారం స్థానిక హోటల్‌లో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ పదకొండు మంది శాస్త్రవేత్తలు, వైద్యులు బాదం మరియు కార్డియో మెటబాలిక్ ఆరోగ్యంపై పరిశోధనలు చేయడంతో పాటుగా బాదం ప్రయోజనాలపై ఏకాభిప్రాయానికి వచ్చారన్నారు. ప్రతిరోజూ బాదం తినడం వల్ల గుండె ఆరోగ్యం, బరువు నిర్వహణ, గట్ మైక్రో బయోమ్‌కు మేలు జరుగుతుందని నిపుణులు కొనుగొన్నారన్నారు.

## జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గురువారం జరిగిన మండలస్థాయి చిత్రలేఖనం పోటీలలో నలుగురు విద్యార్థులు విజయం సాధించి జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ తెలిపారు. ఆలివ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన నిమిత్తం నిర్వహించిన ఈ పోటీల్లో మండలం నీలంపేట జిల్లా పరిషత్ పాఠశాల నదుంచి అన్నెపు ఝాన్సీ, కోటబొమ్మాళి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి నందిగాం నవ్య, కోటబొమ్మాళి జెడ్పీ బాలికోన్నత పాఠశాల నుంచి ఆర్.రమ్య మరియు ఎంజెపి బాలుర రెసిడెన్షియల్ స్కూల్ నుంచి బి.భగవాన్‌లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి.గోవిందరావు, ఉపాధ్యాయులు జి.పాపారావు, కె.భాస్కర్‌లు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం హర్షణీయం



ఆముదాలవలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెల్పడం హర్షణీయమని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్ తోట రాములు అన్నారు. ఆముదాలవలస పట్టణ టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి సీఎం చంద్రబాబునాయుడు రుజువు చేసి చూపించారన్నారు. గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించిందని, వీటి ప్రకారం 200 పాయింట్లు రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ కింద గ్రూప్1లో 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్ 2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ఆమోదం తెలిపిందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలు దళిత సంఘాల నాయకులు రాడా విజయ్‌కుమార్, గొల్లపల్లి సింహాద్రి, పొన్నాడ అప్పలసూరి, షన్ముఖరావు, దళిత కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలివ్‌రిడ్లే తాబేళ్లు సంరక్షణపై చిత్రలేఖన పోటీలు



కంచిలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కంచిలి మండలంలో మండలస్థాయి ఆలివ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మండలంలో గల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పోటీ నిర్వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరగాంకు చెందిన 9వ తరగతి చదువుతున్న సింహాద్రి హాసిని ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డీజీపురంనకు చెందిన 8వ తరగతి చదువుతున్న ప్రత్యూషనాయక్ కైవసం చేసుకున్నారు. ఈ చిత్రాలు పరిశీలించగా సాగరాలు మానవులు కారణంగా ఎంతలా కాలుష్యానికి గురి అవుతున్నాయో తెలియజేస్తున్నాయి. మండల విద్యాశాఖాధికా రులు ఎంఈఓలు శివరాంప్రసాద్, చిట్టిబాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక వంశధార విద్యా సంస్థలో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు పాటించడంలో గల మెలుకవులను తెలుసుకోవాలని స్థానిక అగ్నిమాపక అధికారి పీఆర్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విధానాలు ప్రకారం విద్యాసంస్థల్లో అగ్నిమాపక నివారణ పరికరాలు ఉండాలని, అవసరమైన పరిస్థితిలో వాటిని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది కె.రామారావు, విద్యాసంస్థల వ్యవస్థాపకుడు చింతాడ అనిరుద్రుడు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ 22వ తేదీలోగా ఇంటర్ ఫీజులకు తుది గడువు

### రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించిన ఇంటర్‌బోర్డు .. ఫీజులు చెల్లింపులు

### త్వరితగతిన జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్స్‌దే : డీవీఈఓ మంజులవీణ



వీరఘట్టం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు, ఇంప్రూవ్మెంట్ కోసం ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఇంటర్ బోర్డు పేర్కొన్న నిర్ణీత గడువులోగా ఫీజులు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి డి.మంజులవీణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 22వ తేదీలోగా ఫీజు చెల్లించేందుకు తుది గడువు అనే విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఇదే విషయాన్ని పలు యాజమాన్యాలు ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ కోర్సులను నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. ఫీజులు వివరాలను ఆమె తెలియజేశారు. ప్రథమ సంవత్సరం లేదా ద్వితీయ సంవత్సరంలో గ్రూప్ సబ్జెక్టులకు సంబంధించి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులు రూ.600లు చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. సబ్జెక్టుల వారీగా ఇంప్రూవ్మెంట్‌కు హాజరయ్యే విద్యార్థులు 600 రూపాయలతో పాటు అదనంగా ఒక్కో సబ్జెక్టుకు 160 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రాక్టికల్స్‌కు హాజరయ్యే విద్యార్థులు 275 రూపాయలు, ఒకేషనల్ బ్రిడ్జ్ కోర్సులు హాజరయ్యే విద్యార్థులు 165 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. బ్రిడ్జ్ కోర్సు ప్రాక్టికల్స్‌కు 275 రూపాయలు చెల్లించాల్సి ఉంటుం దన్నారు. ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు ధరఖాస్తు చేసుకునే సదుపాయం ఇంటర్ బోర్డు కల్పించిందన్నారు. రీ కౌంటింగ్‌కు 260 రూపాయలు, రీ వెరిఫికేషన్‌కు 1300 రూపాయలు చెల్లించాలన్నారు. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 22వ తేదీలోగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

### మే 12వ తేదీ నుంచి సప్లమెంటరీ పరీక్షలు:

ఇంటర్మీడియెట్ సప్లమెంటరీ పరీక్షలను మే 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు డీఐఈఓ మంజులవీణ తెలిపారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించిన పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరంకు సంబంధించిన పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్స్ పరీక్షలు మే 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైతికత మరియు మానవ విలువలు పరీక్ష జూన్ 4వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1.00 వరకు, పర్యావరణ విద్య పరీక్ష జూన్ 6వ తేదీ ఉదయం 10 నంఉఇచ 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## మట్టి నమూనా సేకరణ వేగవంతం చేయాలి -మండల వ్యవసాయాధికారి గోవిందరావు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

2025-26 సంవత్సరానికి సంబంధించి మండలంలో 27 రైతు సేవా కేంద్రాల నుంచి 1667 మట్టి నమూనాలను సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మండలం చిట్టివలస పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మండలంలో సేకరించిన మట్టి నమూనాలను ఆముదాలవలస భూసార పరీక్షా కేంద్రంకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టివలస వీఏఏ టి.శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పిద్దాం



జలుమూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండలంలోని శ్రీముఖలింగంలో మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అధ్యక్షతన ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పిద్దాం అనే నినాదంతో శ్రీముఖలింగం జెడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మీనకేతన్‌దాస్ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ జరిపారు. దీనికి నిదర్శనం ఒకేరోజు ఆరవ తరగతికి 42 అడ్మిషన్లు జరిగినట్లు హెచ్ఎం తెలిపారు. ఈ విధంగా అడ్మిషన్స్ జరగడానికి ప్రధాన కారణం పాఠశాల అభివృద్ధితో పాటు మెరుగైన పరీక్ష ఫలితాలను సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయులు చేసిన కృషికి ఒక తార్కానంగా చెప్పవచ్చునని పలువురు అంటున్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంలో ప్రధానోపాధ్యాయుని పాత్ర ఎంతైనా ఉందని చెప్పవచ్చునని తల్లి దండ్రులు అంటున్నారు. బుధవారం వరకు మండలంలో ఒకటో తరగతి వరకు 172 అడ్మిషన్లు జరిగినట్లు ఎంఈఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 ఎంవిఆర్ ఎస్.ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## వంజంగి సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ



ఆముదాలవలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు తెలిపారు. మండలంలో వంజంగి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వర్క్‌ఫ్రమ్ హోమ్, హౌస్ హోల్డ్ జియో కోఆర్డినేట్‌ను ఇంటింటా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బియ్యం కార్డు ఈకేవైసీ చేయించుకోవాలని లబ్ధిదారుల జాబితా ఆధారంగా వారిని గుర్తించి వేలిముద్ర చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మన మిత్ర వాట్సాప్ సర్వీసెస్ గురించి ప్రభుత్వం విశేష సేవలను సులభంగా అందజేస్తుందని, దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి వద్ద నుంచే ఫోన్ ద్వారా సులభంగా ప్రభుత్వ సేవలు, ధృవపత్రాలు పొందడానికి వీలు కలుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. సచివాలయ కార్యదర్శి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ పరిశీలనలో సచివాలయ కార్యదర్శి సీపాన హరీష్, సిబ్బంది ఉన్నారు.

## ఆలీవ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన



జలుమూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలివ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు చిత్రలేఖన పోటీలను మండలస్థాయిలో శ్రీముఖలింగం జెడ్పీహెచ్ స్కూల్‌లో గురువారం నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. శ్రీముఖలింగం జెడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం మీనకేతన్ దాస్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన రావాడ భాగ్యశ్రీ జెడ్పీహెచ్ఎస్, యలమంచిలి విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు, వీరికి మండలస్థాయిలో బహుమతి ప్రధానం చేశారు. జిల్లాస్థాయిలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీకాకుళంలో 10 గంటలకు బహుమతి ప్రధానోత్సవం మరియు తాబేళ్లను సముద్రంలో విడిచే కార్యక్రమం జరుగుతుంది. 19వ తేదీన కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొందురు.

## బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలి

### నిర్వహణ ఏర్పాట్లుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



సోంపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఈ నెల 19, 20 తేదీల్లో బారువలో బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి బుధవారం సోంపేట మండలం బారువ హరిత బీచ్ రిసార్ట్‌లో బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లుపై సీమక్షించారు. ముందుగా సంబంధిత అధికారులతో కలిసి బీచ్ పరిసరాలు పరిశీలించి చేపట్టవల్సిన ఏర్పాట్లుపై జిల్లా పర్యటక శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హరిత బీచ్ రిసార్ట్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 19వ తేదీన ప్రారంభం కానున్న బీచ్ ఫెస్టివల్‌కు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొంటారని తెలిపారు. ఆరోజు ఉదయం 5.30 గంటలకు తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెట్టి కార్యక్రమం ప్రారంభిస్తారని పేర్కొన్నారు.బీచ్ ఫెస్టివల్‌తో పాటు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీచ్ క్లీనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సోంపేట మండలంలో పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి చెందిందని కలెక్టర్ అన్నారు. బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించాలని ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు రాకుండా కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలాస ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఎస్ఈ జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అనిత, మత్స్యశాఖ ఉపసంచాలకులు సత్యనారాయణ, డిఎస్‌డిఓ శ్రీధర్ జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణరావు, అటవీశాఖ అధికారి నాయుడు, మండల తహశీల్దార్ అప్పలస్వామి, హరిత బీచ్ రిసార్ట్స్ ఎండి విశ్వనాథ్, మేనేజర్ సందీప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం



వార్త

## నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాల భరోసా



కవిటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు బాసటగా నిలుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని విద్యా వసతులు, సౌకర్యాలు కల్పిస్తుందని, ఉచిత ఏకరూప దుస్తులు, స్కూల్ బ్యాగు, పాఠ్యపుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ విద్యార్థులకు అందుబాటులో ఉంచిందని దాన్ని వినియోగించుకుని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట ప్రధానోపాధ్యాయురాలు జి.శాంతి అన్నారు. కపాసుకుద్ది పంచాయతీ పరిధిలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను పాఠశాల సిబ్బందితో కలిసి నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేటలో ఆరు నుంచి పది తరగతులలో ప్రవేశాలు పొంది నాణ్యమైన విద్య పొందాలని ఇంటింటా తిరిగి తల్లిదండ్రులకు తెలియజేశారు. పాఠశాలలో సైన్స ల్యాబ్, ఐఎఫ్‌సి పానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ విద్యే అందించబడుతుందని, అనుభవజ్ఞులైన సబ్జెక్టు ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలి యజేశారు. ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, మొర్రి గోపి, సిఆర్ఎంటి పొల్లాయి హేమరావు, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం : మాజీ ఎంపీపీ కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. గురువారం తోటాడ, సరుబుజ్జిలి మండలంలో తురకపేట, తెలికిపెంట గ్రామాల్లో పలు రకాల బాధితులు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కులను పంపిణీ చేశారు. ప్రమీల మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం నిరంతరం పేదల కోసమే పని చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారి చేపట్టి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తారని అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్తున్నారని అన్నారు. అనంతరం సుమారు రూ.12లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద బుడుమూరు ఈశ్వరమ్మ, మొయ్య మీనాక్షి, చెంచు లక్ష్మి, తదితరులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని నాని, హనుమంతు బాలకృష్ణ వీవీకే రాజు, నందివాడ గోవిందరావు, అంబల్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పది కిలోల గంజాయితో ఇద్దరు తమిళనాడు యువకులు అరెస్ట్



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్ వద్ద 10.500 కిలోల గంజాయిని తరలిస్తున్న తమిళనాడుకు చెందిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. తమిళనాడు తిండుగల్ జిల్లా అయాన్ కొత్తప్పూర్ గ్రామానికి చెందిన నరేష్ శేఠి, అదిపుర్వాడ గ్రామానికి చెందిన డి.గోపినాధన్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిరువురు తమిళనాడులో నివాసం ఉంటున్న ఒరిస్సాకు చెందిన లారెన్స్ ప్రధాన్ అనే వ్యక్తితో పరిచయమై ఇవాల్‌మజ్జి అనే వ్యక్తి నుంచి గంజాయి కొని 7వేలు రూపాయలు రవాణా నిమిత్తం బేరం కుదుర్చుకుని తరలించేందుకు సిద్ధంగా ఉండగా టౌన్ ఎస్సై ముకుందరావు అరెస్ట్ చేసి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఒరిస్సా మద్యం అక్రమ రవాణాపై దృష్టి సారించండి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఒరిస్సా నుంచి మద్యం అక్రమంగా రవాణా కాకుండా దృష్టి సారించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. ఆయన పురుషోత్తపురం చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేశారు. మద్యం, నాటుసారా గంజాయి అక్రమ రవాణా జరగకుండా దృష్టి సారించాలని చెప్పారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి సమీక్ష నిర్వహించారు. నవోదయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. మద్యం దుకాణాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాలని, పెండింగ్ కేసులు తగ్గించి చార్జి షీట్‌లు దాఖలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో సీఐలు దుర్గాప్రసాద్, సివి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కవిటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండలం బెజ్జిపుట్టుగ పంచాయతీ, బొగిడియాపుట్టుగలో సుమారు 3 లక్షలు పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఉపసర్పంచ్ బోగిడియా మంగమ్మ, భవానిస్వామి, చందు, కృష్ణ, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

## బెల్లుపడ యజ్ఞం నేపథ్యంలో పోలీస్ ట్రాఫిక్ ఆంక్షలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ గ్రామంలో తారకరామ మహాయంత్ర సహిత పంచకుండాత్మక యజ్ఞం ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఈ నెల 18 శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 24 రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని చెప్పారు. ఈదుపురం నుంచి జాతీయ రహదారి నుంచి ఇచ్ఛాపురం పట్టణంలోకి పట్టణంలోకి ప్రవేశించే భారీ వాహనాలకు ప్రైవేటు, ఆర్టీసీ బస్సులకు లారీలకు అనుమతి లేదని చెప్పారు. ఆర్.సువాని జంక్షన్ మీదుగా ఎఎస్‌పేట నుంచి పట్టణంలోకి ప్రవేశించాలని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి కంచిలి వెళ్లే వాహనాలు కూడా ఎఎస్‌పేట మీదుగా ఆర్.సువాని మీదుగా స్కైడ్రాప్ జంక్షన్ నుంచి జాతీయ రహదారి మీదుగా వెళ్లాలని సూచించారు. యజ్ఞం నేపథ్యంలో ప్రజలు, వాహనదారులు సహకరించాలని కోరారు.

## ఆలివ్‌రిడ్లే తాబేలు సంరక్షణపై చిత్రలేఖన పోటీల నిర్వహణ



కవిటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు చిత్రలేఖన పోటీలను కవిటి మండల స్థాయిలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల నుంచి సుమారు 30 మంది విద్యార్థులు పోటీలో పాల్గొని బొమ్మలు గీసి, ఆలివ్ రిడ్లే సంరక్షణపై అవగాహన కల్పించారు. తాబేలు సంరక్షణ మన భావి జీవితానికి ఎంతో అవసరమని సముద్రంలో తాబేళ్లను ఎప్పుడు రక్షిస్తూ ఉండాలని కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయమజ్జి తెలియజేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతి జి.రోషిణి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలగాం), ద్వితీయ బహుమతి కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని దుద్ది లిఖిత సాధించారు. వీరికి బహుమతులను ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు, కవిటి మండల ఎంఈఓ ధనుంజయ మజ్జి అందజేశారు.

## కళ్యాణిలో సర్వేపల్లి వర్ధంతి



కవిటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కవిటి మండల కేంద్రం శ్రీకళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం టీచర్ సంతోష్ సర్వేపల్లి యొక్క జీవితం, అతను ఉపాధ్యాయ వృత్తి, అతనికి శిష్యులు చేసిన సత్కారాల గురించి వివరించారు. అనంతరం ప్రతి ఒక్క విద్యార్థి, ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# పిల్లల ఇష్టాలను గుర్తించాలి

పిల్లల ఇష్టాలను గుర్తించాలి! పిల్లల ఇష్టాలను పక్కనబెట్టి డాక్టర్, ఇంజనీర్ చేయాలని తల్లిదండ్రులు కలలుకంటుంటారు. తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్దుతుంటారు. తాము చెప్పిన కోర్సు చేయాలని ఒత్తిడి చేస్తుంటారు. దీంతో తమ కోరికలను పక్కనబెట్టి తల్లిదండ్రులు చెప్పిన కోర్సులో చేరి రాణించలేకపోతున్న వారు ఎందరో. పిల్లలు ఏది ఇష్టపడుతున్నారో గుర్తించి అందుకు వారిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని తెలుసుకోవాలని తల్లిదండ్రులు గ్రహించాలి. కాని కొంతమంది తాము చెప్పిన దుస్తులు ధరించాలని, తాము చెప్పిన చోటికి వెళ్లాలని కూడా ఒత్తిడి తెస్తుంటారు. ఇలా పిల్లల మీద అధికార దర్పం ప్రదర్శిస్తే వాళ్లు నిరాశకు గురవుతారు. చిన్నప్పటి నుంచే వారు ఏ అంశం మీద మక్కువ చూపుతున్నారో గమనించాలి. చదువులో కాని, ఆర్ట్స్‌లో కాని వారు దేనిమీద ఇష్టం ప్రదర్శిస్తున్నారో గ్రహించి వారికి అందుకు తగిన ఏర్పాట్లు చేయగలిగితే వారు ఆనందంగా తమ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుంటారు. తమ ప్రతిభను ప్రదర్శించగలుగుతారు. అలా వారిలో వెలుగు చూసిన ప్రతిభ వారి ఎదుగుదలతో పాటు పెరుగుతుంది. చదువుతో పాటు ఏదైనా కళలో కూడా వారు రాణించగలుగుతారు. సాధారణంగా ప్రైమరీ చదివే పిల్లలకు డ్రాయింగ్, ఆటలు వంటి వాటిలో వేటిలో ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారన్న విషయాన్ని గ్రహించి ప్రోత్సహిస్తే చదువుతో పాటు సమానంగా తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటారు. దాంతో వారిలో మంచి నడవడిక, క్రమశిక్షణ అలవడుతుంది. అంతేగాక చదువు పట్ల ఆసక్తి ఉంటుంది. ఇతర అంశాల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉంటారు. ఇక చదువు విషయానికి వస్తే విద్యార్థి దశలో ఇంటర్ కీలకం. ఈ దశలో పడిన అడుగు జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అటువంటి సమయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంటుంది. వారి ఆసక్తిని తెలుసుకోవాలి. వారు అనుకున్న రంగంలో రాణించగలుగుతారో లేదో వారి చర్చించి వారి ఆసక్తి, వారికున్న ఆలోచనా విధానం ఎటువంటిదో వారి నుంచే రాబట్టాలి. వారు అనుకున్నది సరైనదే అయిదే ఆ దిశగా పిల్లలను ప్రోత్సహిస్తే వారు అనుకున్నది సాధించడంతో పాటు తమ అభిప్రాయాలను ధైర్యంగా చెప్పగలుగుతారు. ఈ విషయంలో నైనా తగిన శ్రద్ధ చూపగలుగుతారు. ఏది మొదలుపెట్టినా వారిని సంప్రదించడం మంచిది.



# లోక'రక్షణ'కై బలైన యేసుక్రీస్తు

## నేడు 'గుడ్‌ఫ్రైడే'

నేడు 'గుడ్‌ఫ్రైడే'. ప్రపంచమంతా క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువలో మరణించిన దినాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనను ఆరాధించేందుకు సిద్ధపడుతున్నారు. అవును మనం 'క్రిస్మస్' పండుగను జరుపుకుంటాం. అంటే ఆయన ఈలోకంలో జన్మించిన దినాన్ని 'క్రిస్మస్' పండుగగా మనం జరుపుకుంటాం. అయితే మనం ఆర్భాటాలతో పండుగ జరుపుకునేందుకు ప్రభువు రాలేదు. కానీ మనం 'రక్షణ' పొంది సదాకాలం ప్రభువుతో సహవాసం కలిగివుండాలనే గొప్ప ప్రణాళికతో ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ముప్పైమూడున్నర సంవత్సరాలు ఆయన లోకంలో జీవించి, సిలువలో మరణించాడు. దీనే 'శుభశుక్రవారం' లేదా 'గుడ్‌ఫ్రైడే' అని అంటాం. ఈ గుడ్‌ఫ్రైడేనాడు ప్రభువు సిలువలో పలికిన యేడుమాటల్ని జ్ఞాపకం చేసుకుని, ఆయనను ఆరాధిస్తారు. ఆ మాటలు ఏమిటో మనం తెలుసుకుందాం.

'యేసు తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పును' (లూకా 23:34). ఏపాపం చేయని దేవుడిని ఒక నేరస్తుడిగా చిత్రికరించి, ఆయనను సిలువలో చంపారు. కానీ ఆయన మనందరి కోసం మరణిస్తున్నాడనే సత్యాన్ని గ్రహించక అజ్ఞానంతో ఆయనను హతమారుస్తున్న విధానాన్ని చూసి, తన తండ్రిని మననిమిత్తం వేడుకున్నాడు. మనల్ని క్షమించమని మాత్రమే కాదు, దేవాదిదేవుడిని హతమార్చడం ఎంత పాపమో ఆయన గ్రహించి, క్షమించమని వేడుకున్నాడు.

'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43). సిలువలో ఆయనతోపాటు ఇద్దరు దొంగలను హతమారుస్తున్నప్పుడు ఒక దొంగలో మారుమనసు పొంది, యేసుక్రీస్తును క్షమించమని మాత్రమే కాదుకానీ, నీ రాజ్యంలో నన్ను జ్ఞాపకం చేసుకోమని వేడుకున్నాడు. అందుకు ప్రభువు నేడే నాతోకూడా పరదైసులో ఉంటామని హామీ ఇచ్చాడు.

'అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను. తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27). తన మరణం తర్వాత తన తల్లి అనాధగా ఉండకూడదని, తను ప్రేమించిన శిష్యుడికి తల్లి బాధ్యతలను అప్పగించాడు. ప్రభువుకు సహోదరులు ఉన్నప్పటికీ వారిని విశ్వసించలేదు.





'నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివని చెప్పెను' (మత్తయి 27:46). మన దోషం బట్టి పాపిగా మార్చబడిన యేసుక్రీస్తు తన తండ్రితో వున్న అనుబంధం తెగిపోయినప్పుడు చేసిన ఆర్తధ్వని ఇది.

'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28). ప్రభువు మన పాపం నిమిత్తం సిలువలో వ్రేలాడుతున్నప్పుడు, దప్పిగొని, దాహమవుతున్నదని చెప్పాడు. మనకు జీవజలాన్ని ఇచ్చేందుకు ప్రభువు దాహంగా వుండాల్సి వచ్చింది.

6.'సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను' (యోహాను 19:30) ప్రభువు మరణిస్తున్నప్పుడు తన కార్యం సంపూర్తిచేసి, సమాప్తమైందని చెప్పి మరణించాడు.

7.'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46). చివరికి సిలువలో ప్రభువు తన ప్రాణాలను దారపోసాడు. ప్రభువు కేవలం మనకోసమే ఈలోకానికి వచ్చాడు. చివరికి మనందరి దోషాలను తనపై వేసుకుని, మరణించాడు. ఇప్పుడు మన కర్తవ్యం ఏంటి? ఈ సత్యాన్ని గ్రహించి, ఎవరైతే ఆయనను నిజమైన దేవుడని విశ్వసించి, తమ పాపాలను క్షమించమని వేడుకుని, ఆయనను వెంబడించేందుకు తీర్మానించుకుంటారో వారందరికీ నిజమైన 'గుడ్‌ఫ్రైడే'. తన మరణం ద్వారా పాపం లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు గొప్ప రక్షణ లభించడం బట్టి ఇదే శుభశుక్రవారమని లేదా గుడ్‌ఫ్రైడే అని అంటారు. ఈ సత్యాన్ని తెలుసుకోకుండా ఆచారంగా, సంప్రదాయంగా పండుగను జరుపుకుంటే ఎలాంటి లాభం, సంతోషం కలుగదు.

- పి. వాణిపుష్ప

## ఆధ్యాత్మికం

# పాదులకు ప్రాచుర్యం

పురాణాల్లో లేకపోయినా జనబాహుళ్యం ప్రాచుర్యాన్ని పొందిన గొప్ప ఆధ్యాత్మిక బోధతో కూడిన కథ ఇది. శ్రీమహావిష్ణువు శిరస్సు పై శోభాయమానంగా ఉండే కిరీటం స్వామి పాదరక్షలను చూసి పరిహసించిందట. నేను మహావిష్ణువు నుంచి మహా రాజుల వరకు ప్రతి ఒక్కరి శిరస్సు పై ఉండి, ఎంతో గౌరవాన్ని పొందుతాను. మీకు అలాంటి గౌరవం ఎప్పటికైనా దక్కుతుందా? మిమ్మల్ని ఎప్పుడూ అధమం గానే చూస్తారు. ఇంటి బయటే విడిచి లోనికి వస్తారు. నాది పూజలందుకొనే భాగ్యం, మీది సాధారణమైన స్థానం! అని అవహేళన చేసిందట. పాదరక్షలు ఎలాంటి వాదానికి దిగకుండా లోపలే కుమిలిపోయాయట. ఒక రోజు ఆ లక్ష్మీనారాయణుడు ఆభరణాలు, కిరీటం పక్కన పెట్టి చెప్పులు వేసుకొని అలా వ్యాహ్యాళికి బయలుదేరాడు. సరైన సమయమని స్వామి ముందు పాదరక్షలు తమ గోడు వెళ్లబోసుకున్నాయి. మీకూ ఆరాధనలు అందుకొనే రోజు వస్తుంది. రామావతారంలో ఆ కిరీటం కూడా. అసూయ పడేలా మీకు గొప్ప ప్రాచుర్యం కల్పిస్తాను అని వరమిచ్చాడట. త్రేతాయుగంలో ఆ క్షీరసాగర శయనుడు తారక రాముడి అవతారాన్ని దాల్చాడు. తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేశాడు. అప్పుడు తమ్ముడు భరతుడు అన్న రాముణ్ణి బతిమాలి అయోధ్యకు తీసుకురావడానికి అడవులకు వెళ్లాడు. కానీ, రామచంద్రుడు సున్నితంగా తిరస్కరించడంతో ఆయన పాదుకలను తీసుకొని అయోధ్యకు తిరిగి వచ్చాడు. ఆ పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలనను ఆరంభించాడు. భరతుడు ప్రతిరోజూ సింహాసనం ముందు కూర్చొని తల వంచి పాదుకలకు నమస్క రించినప్పుడల్లా, ఆయన శిరస్సు పై ఉన్న కిరీటానికి తన మాటలు గుర్తొచ్చేవి.

పాదరక్షలను అవమానించడం తలచుకొని అది పశ్చాత్తాపపడేది, ఎవరినీ చులకన చేస్తూ అవమానించకూడదని, ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతుందని.. ముఖ్యంగా కాలం చేసే మాయలు విచిత్రంగా ఉంటాయని ఇది తెలియ జేస్తుంది.

# 'దానిమ్మ'లో ప్రయోజనాలు

దానిమ్మ పండులో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దానిమ్మ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తప్రసారాన్ని మెరుగుపరచి, రక్తపోటును తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఇతర పోషకాలు రోగ నిరోధకశక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అలాగే శరీరం తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా రక్షిస్తుంది. దానిమ్మ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# దుస్తులపై మరకలకు..

ఒక్కోసారి బట్టలపై అనుకోని విధంగా మరకలు పడుతుంటాయి. సబ్బుతో ఉతికినా, వాషింగ్ మెషిన్‌లో వేసినా అవి పోవు. కొన్ని చిట్కాలు పాటించి మొండి మరకలను సైతం సులువుగా పోగొట్టుకోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం! .బట్టలపై సిరా మరకలు పడితే వాటి మీద రుద్దాలి. ఒక చెంచా బేకింగ్ సోడాని నీళ్లతో తడిపి ముద్దలా చేసి ఈ మిశ్రమంతో రుద్దినా సిరా మరకలు వెంటనే పోతాయి. మరక మీద కొద్దిగా డేటాలో వేసి అయిదు నిమిషాలు అలాగే ఉంచాలి.తరువాత టూత్ బ్రష్‌తో రుద్దితే మరక పోతుంది. బట్టల మీద టీ లేదా కాఫీ ఒలికి మరకలు పడుతుంటాయి. అలాంటప్పుడు ఒక గిన్నెలో చెంచా నిమ్మరసం వట్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రయంతో మరకమీద రుద్దితే ఫలితం ఉంటుంది. మరమీద టూత్‌బ్రష్ పేస్ట్ రాసి పదినిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత నీళ్లతో కడిగి సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి.



పార్క్‌లో కూర్చున్నప్పుడు లేదా తోట పని చేసినప్పుడు బట్టల మీద మరకలు ఏర్పడుతుంటాయి. అరబకెట్ నీళ్లలో అయిదు చెంచాల వెనిగర్ వేసి బాగా కలపండి.ఆ నీళ్లలో గంటసేపు బట్టలను నానబెట్టి తరువాత సబ్బుతో ఉతికితేమరకలు పోతాయి., టమాట, తుప్పు, జ్యూస్ ,రక్తం మరకలను కూడా ఈ విధంగా పోగొట్టవచ్చు.. చాక్లెట్ల మరకలైనప్పుడు ఆ బట్టలను బట్టల సోడా కలిపిన నీళ్లలో అరగంటసేపు నానబెట్టి సబ్బుతో ఉతికితే చాలు. బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసినప్పుడు కొన్నిటి రంగులు మిగతా వాటితో అంటుకుంటాయి. సబ్బుతో రుద్దినా ఆ మరకలు పోవు. వాటి మీద 90శాతం అల్కహాల్ ఉన్న ద్రావణాన్ని చల్లి వాటిమీద దూదితో రుద్దితే రంగుల మరకు పోతాయి. నూనె మరకలు పడినపుడు వాటిమీదర డిష్ వాషింగ్ లిక్విడ్ లేదా బేకింగ్ సోడా చల్లి అరగంట తరవాత టూత్‌బ్రష్‌తో రుద్దితేచాలు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా విశాఖ-కర్నూలుల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 17,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల డిమాండ్ మేరకు రైల్వే శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా విశాఖపట్నం-కర్నూలు-విశాఖపట్నంల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్న నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 08545ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 7గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి దువ్వాడ 19-28/30,అనకాపల్లి 19-48/50,తుని రాత్రి 8-28/30, అన్నవరం 8-43/45, సామర్లకోట 9-58/10-00,ఏలూరు 11-28/30, విజయవాడ అర్ధరాత్రి 12-30/40,గుంటూరు 1-35/40, నరసరావుపేట 2-28/30,వినుకొండ 2-58/3-00,మార్కాపురం 3-58/04, కంభం 4-28/5-00,గిద్దలూరు 5-08/10,దిగువమెట్ట 5-30/40,నంద్యాల 6-25/30,డోన్ 7-50/8-00,కర్నూలుకు బుధవారం ఉదయం 9-35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08546ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4-10గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి డోన్ 5-20/25,నంద్యాల 6-55/7-00, దిగువమెట్ట 7-50/8-00,గిద్దలూరు 8-18/20,కంభం 8-58/9-00, మార్కాపురం 9-28/30, వినుకొండ 9-58/10-00,నరసరావు పేట 10-33/35, గుంటూరు 11-25/30, విజయవాడ అర్ధరాత్రి 12-10/20, ఏలూరు 1-08/10,రాజమండ్రి 1-30/40, సామర్లకోట 3-23/25,అన్నవరం 3-53/55, తుని 4-08/10,అనకాపల్లి 4-38/40,దువ్వాడ 6-58/7-00,విశాఖపట్నంకు గురువారం ఉదయం 8గంటలకు చేరుకుంటుంది.

# ఏడాదిలో గోశాలలో 191 గోవులు మృతి

## - భూమన సవాల్‌కు ఆధారాలు వెల్లడించిన గోశాల డైరెక్టర్
## - మూడునెలల చిట్టా విప్పిన టిటిడి ఇఒ

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలకు టిటిడి అధికారులు అసలు వాస్తవాలను గురువారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. గోశాలలో గోవులు మృతిచెందాయనే ఘటన రాజకీయంగా తీవ్రస్థాయిలో ఉద్రిక్తతగా మారడంతో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు గోశాల ఆవరణ పోలీసు బలగాలతో రచ్చగా మారింది. భూమన వ్యాఖ్యలపై కూటమి నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం, నిరూపణకు సవాల్ విసిరిన విషయం విదితమే. దీంతో ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేసు నమోదు చేయాలంటూ బిజెపినేత, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఇదే సమయంలో ఎస్వీగోశాలను వరుసగా టిడిపి నేతలు, సిపిఐ నారాయణ సందర్శించారు. గోవుల మరణాలపై ఆరా తీశారు. రాజకీయాలకు టిటిడిని వాడుకోవడం సహేతుకం కాదని అన్నారు. అయితే 24గంటల్లోనే తిరుపతిలోని ఎస్వీగోశాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆదేశాలతో ఫారమ్ మేనేజర్ భువన్ పేరుతో ఏడాది కాలంలో ఎన్ని గోవులు మృతి చెందాయనే ఆధారాలతో సమాచారం వెల్లడించారు. గత ఏడాది 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి ట్రస్ట్‌భోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్‌నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్‌నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. టిటిడి నూతన ఇఒగా శ్యామలరావు, అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టారు. నవంబర్‌లో ట్రస్ట్ బోర్డు బిఆర్‌నాయుడు ఛైర్మన్‌గా కొలువుదీరింది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15,సెప్టెంబర్‌లో 21గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో మృతి చెందాయనేది గోశాల అధికారుల వాదన. మరీ ఈ లెక్కలనే వైసిపి నేత భూమన చెప్పారనేది ఇప్పుడు బలం చేకూరుస్తోంది. ఏడాది కాలంలో 191 గోవులు సహజమరణాలనేది టిటిడి అధికారుల వివరణ, గత మూడునెలల్లో 43గోవులు మృత్యువాత పడ్డాయని టిటిడి ఇఒ అధికారిక సమాచారం. కాగా టిటిడిలో తిరుమల శ్రీవారికి దేశీయగోవుల నుండి స్వచ్ఛమైన పాలు పితికి దేవునికి అభిషేకం,నవనీతసేవ,



నెయ్యి వినియోగించాలని గతంలో గుజరాత్,రాజస్థాన్ నుండి దేశీయగోవులను గిర్‌జాతి, సహివాల్, పుంగనూరు జాతి ఆవులను దాతలు విరాళంగా అందజేశారు. ఈ గోవులు ఇక్కడి వాతావరణానికి తట్టుకోలేక వయోభారం, వ్యాధులతో మరణిస్తున్నాయని కూడా గోశాల వర్గాల కథనం. మరీ ఇలా ఎప్పటినుండో గోవులు మృతి చెందుతున్నా ఇప్పుడే వెలుగులోకి తీసుకురావడం వైసిపి కుట్రగానే టిడిపి కూటమి ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. ఆయన ఆరోపణలు విఫలమయ్యాయని గురువారం సంఘటనతో తేటతెల్లమైందని పేర్కొన్నారు.



# ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు: గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు.ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఓ. డి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలు,సూనలలతో చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:** మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామ దేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:** ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరఫున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.రెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

# రాష్ట్రంలో బయో గ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటు

## వ్యవసాయ వ్యర్థాల వినియోగం - వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బయో గ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే వ్యవసాయ వ్యర్థాలను పర్యావరణహితంగా మార్చేవిధంగా సన్నాహకాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు దీనికి సబంధించి గురువారం హైదరాబాద్‌లో బయో గ్యాస్ ప్రాజెక్టుకు సంబంధించి రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా 3 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 15 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్‌లతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ 50:50 భాగస్వామ్యంగా అమలు చేయనుందన్నారు. ఒక్కో ప్లాంట్ 15 టన్నుల రోజువారి ఉత్పత్తి సామర్థం కలిగి ఉండగా, మొత్తం 225 టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి, వనపర్తి, మహబూబ్‌నగర్, కామారెడ్డి, నిజామాబాద్ లలో ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ప్లాంట్ కోసం 20 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, వరి గడ్డి మరియు నాపియర్ గడ్డిని నిల్వ చేయడానికి అదనంగా 25 ఎకరాలు అవసరమని తెలిపారు. కాగా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల వరి గడ్డి వినియోగించబడుతుందన్నారు దీని ద్వారా ఏటా 82,125 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి అయ్యే వీలుందని చెప్పారు. ఇది సుమారు 57.84 లక్షల గృహ గ్యాస్ సిలిండర్లకు సమానమని ప్రాథమిక అంచనాగా చెప్పారు. అంతేకాకుండా 3 లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల వ్యవసాయ రంగంలో మట్టి నాణ్యత మెరుగవడంతోపాటు సేంద్రియ వ్యవసాయానికి బలమైన తోడ్పాటు లభిస్తుందని వివరించారు. ఇప్పటికే తెలంగాణలో సుమారు 70 శాతం సాగు భూముల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. వానాకాలంలోనే 65 లక్షల ఎకరాల్లో వరి, 43 లక్షల ఎకరాలలో పత్తి సాగైందని, తదనుగుణంగా దాదాపు 13 నుండి 14 కోట్ల క్వింటాళ్ల వరకు వరి కొయ్యలు, మరియు 8.6 కోట్ల క్వింటాళ్ల వరకు పత్తి కట్టే అవశేషాలు మిగులుతాయని, వీటిని రైతులు కాల్చకుండా ఈ సంస్థ వారికి అమ్ముకున్నట్టయితే పర్యావరణానికి మేలుతో పాటు, రైతులకు ఆదాయ మార్గంగా ఉంటుందని పేర్కొన్నారు.

18-4-25 TERA PAGE 8.qxd:18-4-25 TERA PAGE 8.qxd 1/1/02 6:48 AM Page 1



# 'అఖండ 2' యాక్షన్ ప్లాన్

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా తన బ్లాక్ బస్టర్ హిట్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం అఖండ 2 కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం మొదటి భాగానికి సీక్వెల్‌గా వస్తుండగా పాన్ ఇండియా లెవెల్లో దీనిపై సాలిడ్ బజ్ నెలకొంది. అయితే ఈ చిత్రం కోసం బోయపాటి శ్రీను మరింత కేర్ స్క్రిప్ట్ నుంచి చాలా అంశాల్లో తీసుకుంటున్నారు. ఇక బోయపాటి సినిమాల్లో యాక్షన్ ఎపిసోడ్స్‌కి ఒక సెపరేట్ ట్రాక్ రికార్డు ఉంటుంది. ప్రతీ సినిమాకి కూడా కొత్త కొత్త యాక్షన్ ఎపిసోడ్స్‌ని తాను డిజైన్ చేయించుకుంటారు.



ఇలా అఖండ 2 యాక్షన్ సీక్వెన్స్‌లపై కూడా క్రేజీ టాక్ వినిపిస్తుంది. దీనితో ఈ మొత్తం సినిమాకి నాలుగు స్టంట్ డైరెక్టర్స్ వర్క్ చేస్తున్నారట. రామ్ లక్ష్మణ్ సోదరులు అలాగే పీటర్ హెయిన్ సహా మరో ప్రముఖ స్టంట్ మాస్టర్ రవి వర్మలు అఖండ 2లో యాక్షన్‌లు తెరకెక్కిస్తున్నారట. అయితే వీరిలో రవి వర్మతో బోయపాటి మరింత స్పెషల్‌గా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. గతంలో సరైనోడులో కూడా రవివర్మ సాలిడ్ వర్క్ అందించారు. రామ్ చరణ్‌తో ధృవ సినిమాకి కూడా తాను వర్క్ చేశారు. సో ఇలా అఖండ 2లో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా వేరే లెవెల్లో బోయపాటి ప్లాన్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

# 'డియర్ ఉమ' ప్రిరిలీజ్

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరా మెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత, నిర్మాత, హీరోయిన్ సుమయ రెడ్డి మాట్లాడుతూ, అనంతపూర్ నుంచి వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచి గుమ్మడి కాయ కొట్టే వరకు సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మీడియానే మా ఈవెంట్‌కు ముఖ్య అతిథి. సాయి రాజేష్ గారు నేను చెప్పాల్సిందంతా చెప్పేశారు. తెలుగమ్మాయిలు ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎక్కువగా వస్తున్నారు. నేను ఓ అడుగు ముందుకు వేసి సినిమాని నిర్మించాను. అందరూ నాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నేను రాసిన, తీసిన షార్ట్ ఫిల్మ్‌కు మంచి ఆదరణ దక్కింది. ఆ తరువాత సాయి రాజేష్ గారితో మళ్లీ డియర్ ఉమకు పని చేశాం. నాకు అండగా నిలిచిన మధు, చక్రవర్తిలకు థాంక్స్. నవీన్ వల్లే రదన్ మా ప్రాజెక్టులోకి వచ్చారు. ప్రతీ ఒక్కరూ వారి వారి డ్రీమ్ ప్రాజెక్టుకి పని చేసినట్టుగానే వర్క్ చేశారు. ప్రతీ మగాడి విజయం వెనుక ఆడది ఉన్నట్టే.. ప్రతీ అమ్మాయి విజయం వెనకాల ఓ అబ్బాయి ఉంటాడు. నగేష్ ఈ ప్రాజెక్ట్ స్టార్టింగ్ నుంచీ నాతో పాటే ఉన్నారు. మీ కోసం మీరు నిలబడకపోతే, మీ కోసం ఎవరూ నిలబడరు. ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్టును ఇక్కడి వరకు తీసుకు వచ్చాను. ఏప్రిల్ 18న మా చిత్రం థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూసి సినిమాని విజయవంతం చేయండి అని అన్నారు. పృథ్వీ అంబర్ మాట్లాడుతూ, డియర్ ఉమ సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఎంతో సపోర్ట్ చేసిన టీంకు థాంక్స్. నా దియా చిత్రాన్ని ఇక్కడ అందరూ ఆదరించారు. మొదట్లో తెలుగు అంతగా అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు తెలుగు నేర్చుకుంటున్నాను. సుమయ రెడ్డి ఈ చిత్రం కోసం చాలా కష్టపడింది. డియర్ ఉమ సినిమాను ఏప్రిల్ 18న అందరూ చూడండి అని అన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ, డియర్ ఉమ



చిత్రం కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. బుర్రకథ చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అక్కడే సుమయ రెడ్డిని కలిశాను. ఆ తరువాత ఓ షార్ట్ ఫిల్మ్‌కి పని చేశాం. కరోనా టైంలో సుమయ రెడ్డి ఓ కథ రాశారు. అది నాకు చాలా నచ్చింది. అలా డియర్ ఉమ చిత్రం మొదలైంది. మేం ఈ కథను నమ్మి చాలా మంది వద్దకు తిరిగాం. కానీ కథలో చాలా మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది.

# మోడల్‌గా, నటిగా ఫేమస్ 'ప్రగ్యా జైస్వాల్'



ప్రగ్యా జైస్వాల్ మోడల్‌గా, నటిగా బాగా ఫేమస్. ఆమె తెలుగు, తమిళం, హిందీ భాషా చిత్రా లలో ఎక్కువగా నటిస్తుంది. ఆమెకు చిన్న ప్పటి నుంచి నటన, నాటకాల పట్ల మక్కువ ఎక్కువ. తెలుగు కంచె, ఓం నమో వెంకటేశాయ, జయజానకి నాయక, అఖండ, వంటి విజయవంతమైన సినిమాల్లో నటించింది. తెలుగు తన నటనకి అవార్డులు కూడా అందుకుంది. తాజాగా ఆమె షేర్ చేసిన సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. 12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో జన్మించింది ప్రగ్యా జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పుణెలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. సింబయాసిస్ యూనివర్శిటీలో చదువుతున్న సమయంలో ఆమె వివిధ అందాల పోటీల్లో పాల్గొని విజయ వంతమైన మోడల్‌గా మారింది. 2014లో కళ, సాంస్కృతిక రంగంలో ఆమె సాధించిన విజయానికి సహజీవన సాంస్కృతిక పురస్కారాన్ని అందుకుంది. అందాల పోటీ ఫెమినా మిస్ ఇండియా 2008 ద్వారా మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్ మరియు మిస్ ఫ్రెండ్ ఎర్త్ టైటిల్‌లను గెలుచుకుంది.



మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

# 'చౌర్య పాఠం' ట్రైలర్ లాంచ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కారణాలు ఏమైనా ఈ మధ్యకాలంలో ఆడియన్స్ థియేటర్స్ రావడం తగ్గింది. ఇలాంటి సమయంలో అంతా కొత్త వారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే. అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. నిర్మాత మీద విపరీతమైన గౌరవం పెరిగింది. మౌత్ పబ్లిసిటీపై నమ్మకంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. మేము వయసుకు వచ్చాం అలానే లిమిటెడ్ థియేటర్స్‌లో రిలీజ్ తర్వాత మౌత్ టాక్‌తో ఆ సినిమా చాలా పెద్ద విజయం సాధించింది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేస్తున్నాం. దయచేసి ఆడియన్స్‌ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సినిమా చూడండి. కార్తీక్ చెప్పిన కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. తను చెప్పిన కాన్సెప్ట్ అసలు క్రైమ్ లేని ఊరు. ఒక్క కేసు కూడా ఫైల్ అవ్వలేదు. నాకు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. దాన్ని బేస్ చేసుకుని ఒక కథ చేశాం. చోర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు. ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న ప్రాసెస్‌లో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ. ఇది టెక్నికల్‌గా నన్ను చాలా ఇంప్రెస్‌చేసింది. దీనికి అద్భుతమైన లవ్ స్టోరీ రాసాడు నిఖిల్. దేవ్ జాండ్ బెస్ట్ సాంగ్స్ ఇచ్చాడు. పెద్ద సినిమా విజువల్స్ లా ఉంటాయి. జీరో లెవల్ ఆక్సిజన్ షూట్ చేశాం. ఇది ఒక డార్క్ కామెడీ ఫిలిం. టెక్నికల్‌గా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. 14 సెట్స్ వేశాం. చాలా కష్టపడి సినిమా తీశాం. అందరూ చాలా సపోర్ట్ చేశారు. రోల్ రీడ చాలా మంచి ప్రమోషనల్ సాంగ్ ఇచ్చాడు. నేను స్వయంగా రీ రికార్డింగ్ దగ్గర ఉన్నాను. చాలా అద్భుతంగా వచ్చింది. చాలామంది డిస్ట్రిబ్యూటర్స్‌కి ఈ సినిమా చూశారు. అందరూ ముక్తకంఠంతో మ్యూజిక్ డైరెక్టర్‌ని మెచ్చుకున్నారు. ప్రేక్షకులందరికీ చేతులెత్తి నమస్కరించి అడుగుతున్నాను. ఈ సినిమా కోసం థియేటర్స్‌కి రండి. చూడండి. నచ్చితే నలుగురికి చెప్పండి. మీరు సినిమా చూస్తేనే మేము సినిమా తీగలం. 25న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. మీరంతా ఫ్యామిలీస్‌తో రండి. వాళ్ళందరికీ మంచి ఫ్యూచర్ మీరు ఇస్తారని భావిస్తున్నాను. ఇంద్ర చాలా కష్టపడ్డాడు. సినిమాలో చాలా ఎక్సలెంట్‌గా ఉంది. నిఖిల్ చాలా అద్భుతంగా ఈ సినిమా రాశాడు. ఈ సినిమాని చూసి మా అందరిని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా చాలా అద్భు తంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది. త్రినాథ్ ధమాకాతో 100 కోట్లు సినిమా కొట్టారు. ఆయన అనుకుంటే చాలా పెద్ద స్టార్ కాస్ట్ తో ఈ సినిమా చేయొచ్చు.



# 'ఎల్‌సిసి' ట్రైలర్ రిలీజ్

సినీ అభిమానులకు సంతోషకరమైన వా! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన ఏ ఎల్ సీ సీ (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రెయిలర్ విడుదలైంది. కడపలోని కే.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా. చంద్ర ఓబులరెడ్డి ట్రెయిలర్‌ను రిలీజ్ చేశారు. ట్రెయిలర్ చూసిన ప్రేక్షకులు సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జె.పి నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహా సుమారు 6,000 మంది హాజరయ్యారు.



త్వరలో ఈ ఏ ఎల్ సీ సీ సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది. ఇతర చిత్ర తారగణం: దనుష్ దేవర పోలి; శ్రీకర్ కొమాండూరి; కమల్; డి శ్రీనివాసులు రెడ్డి; శామ్ నాయక్; నేత్ర, రాజీవ్ కోలార్, ఇ. రామేశ్వరం, హరినాధ రాజు, తదితరులు. కథ,మాటలు, చిత్రానువాదం, నిర్మాత, దర్శకత్వం: లేలీధర్ రావు కోలా సంగీతం: జస్వంత్ పి సినిమాటోగ్రఫీ: యెస్ చరణ్ తేజ మేకప్: ఆరవ్.

# 'సారంగపాణి జాతకం' నుంచి ట్రైలర్


కోర్ట్ చిత్రంతో కెరీర్ బెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూపా కొడవాయూర్, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు పోషించిన వెన్నెల కిషోర్, వైవా హర్ష, సాయి శ్రీనివాస్ వడ్లమాని, ఆదిత్య మ్యూజిక్ ప్రతినిధి నిరంజన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సినిమా 25 తేదీన రిలీజ్ అవుతున్నది. జెంటిల్మన్, సమ్మోహనం తర్వాత మోహన్ కృష్ణతో మరోసారి సినిమా చేశాను. ఈ సినిమా అవుట్ పుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమా హిట్ కావడం గ్యారెంటీ. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, వడ్లమాని శ్రీనివాస్, వీకే నరేష్ ఈ సినిమాకు అస్సెట్. ఓ మంచి ఫ్యామిలీ సినిమాను డెలివరీ చేస్తున్నాం అని అన్నారు. హీరోయిన్ రూపా మాట్లాడుతూ, సారంగపాణి జాతకం గురించి చెప్పాలంటే.. నేను స్వతహాగా జాతకాలు నమ్మను.కానీ ఈ సినిమా చేసిన తర్వాత జాతకాలను నమ్మడం మొదలుపెట్టాను. విజయవాడలో డాక్టర్‌గా పనిచేసుకొందామంటే, నన్ను యాక్టర్ చేశారు. సారంగపాణి జీవితంలో ట్విస్టులు ఈ సినిమాలో వినోదాన్ని పండిస్తుంది. సారంగపాణి జాతకంతో ప్రియదర్శి హ్యాట్రిక్ కొట్టబోతున్నాడు. దర్శకుడు ఇంద్రగంటి బంగారం లాంటి వారు. తెలుగు భాష పట్ల ఎంత ప్రేమ ఉంటుందో చెప్పలేం. ఆయన సినిమాలో నటించడం గర్వంగా భావిస్తున్నాం అనిఅన్నారు. దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణ మాట్లాడుతూ, సారంగపాణి జాతకం సినిమా కామెడీ, క్రైమ్ చిత్రం. క్రైమ్ అంశంతో కామెడీ సినిమాను అందించాం. నిర్మాత కృష్ణ ప్రసాద్ ఎంతో ప్రోత్సాహం అందించారు. నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన చిత్రం. మీడియా వల్ల నా సినిమాలు ప్రజల్లోకి వెళ్లాయి. ఈ సినిమాను కూడా మీడియా వీలైనంత మేరకు ప్రేక్షకులకు చేరువయ్యేలా ప్రమోట్ చేయాలని కోరుకొంటున్నాను. కేవలం తెలుగు నటీనటులు నటించిన అచ్చ తెలుగు సినిమా సారంగపాణి జాతకం. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, ఈ సినిమా ఏప్రిల్ 25వ తేదీన రిలీజ్ అవుతున్నది. ఇంద్రగంటితో పనిచేయా లనే కోరిక నెరవేరింది. ఈ టీమ్‌తో మరోసారి వర్క్ చేయాలనే కోరిక కలిగింది. మంచి టీమ్‌తో ఈ సినిమా రూపొందింది. మండు వేసవిలో చల్లని ప్రశాంత మైన వాతావరణం కలిగితే ఎంత ఆనందం ఉంటుందో.. ఈ సినిమా కూడా అలాంటి అనుభూతిని కలిగిస్తుంది.



# 'ముత్తయ్య' నుంచి సాంగ్


కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ ముత్తయ్య. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో ముత్తయ్య సినిమా ఈటీవీ విన్‌లో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. స్టార్ హీరోయిన్ సమంత చేతుల మీదుగా ఈ సినిమా నుంచి అరవైల పడుసోడు.. పాటను రిలీజ్ చేశారు. అరవైల పడుసోడు.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ సూపర్ హిట్ ట్యూన్‌తో కంపోజ్ చేశారు. శివకృష్ణ చారి ఎర్రోజు క్యాచీ లిరిక్స్ రాయగా, విద్యాసాగర్ బంకుపల్లి ఆకట్టుకునేలా పాడారు. అరవైల పడుసోడు.. పాట ఎలా ఉందో చూస్తే, అరవైల పడుసోడు ఎగిరెగిరి పడతాడు తుమ్మాకో తంబాకో తెలవదులేండి.... ఇరవైలా ముసలోడు ఎవ్వనికీ ఇనడీడు తుండేసి బండేసె ఆగం సుండి.... ఎర్రి సోమరికాడు ఎడ్డి కొండడు కాడు జర్ర కిర్రాకు జేస్తాడు మట్టున జూడు... మల్లీ సోపతిగాడు ఈడో ఎచ్చులపోడు ఈళ్ళు ఒతాన కూడిర్రో అంగడె సూడు.... అంటూ సాగుతుందీ పాట.

నటీనటులు: కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: రచన, దర్శకత్వం: భాస్కర్ మౌర్య, నిర్మాతలు: వంశీ కారుమంచి, వృందా ప్రసాద్, బ్యానర్స్: హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి సహ నిర్మాత: దివాకర్ మణి, అసోసియేట్ నిర్మాత: హేమంత్ కుమార్ సిఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) సినిమాటోగ్రాఫర్: దివాకర్ మణి సంగీతం కార్తీక్ రోడ్రిగ్స్ ఎడిటర్: సాయి మురళి, సౌండ్ డిజైన్ మిక్సింగ్: వంశీ ప్రియ రసినేని ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వెంకట్ కృష్ణ ఆర్ట్: బాలు.



# అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ 'మధురం'

ఆచార్య, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మధురం చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వం వహించారు. వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై యం.బంగార్రాజు నిర్మించారు. ఎ మెమొరబుల్ లవ్ ట్యాగ్ లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలను గురించి ఇలా ముచ్చటించారు. చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమా ల్లోకి వచ్చాను. తర్వాత ఆచార్య షూటింగ్ టైమ్‌లో ఆయన మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో మధురం చిత్రంలో హీరోగా చేశా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్ల మాత్రమే తాగాను. డైరెక్టర్, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం. హీరోయిన్‌గా తెలుగమ్మాయిని తీసుకోవాల నుకున్నా.. కొన్ని ప్రయత్నాలుచేశాం కానీ కుదరలేదు. అయితే వైష్ణవి సింగ్ మాత్రం చాలా బాగా పెర్ఫార్మ్ చేసింది. మధు, రామ్‌ల ప్రేమాయణమే ఈ మధురం చిత్రం. దర్శకుడు రాజేష్ చికిలే ఈ కథను చాలా అందంగా తీర్చిదిద్దారు. నాకు ఏదీ అంత ఈజీగా రాలేదు. చాలా కష్టపడితే కానీ అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విషయంలోనూ కొన్ని సమస్యలు ఫేస్ చేశాను. కానీ నిర్మాత బంగార్రాజు అన్ని విషయాల్లో సపోర్ట్‌గా నిలిచి నాకు ధైర్యాన్ని ఇచ్చారు. నాతో పాటు దర్శకుడు రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణతో సహా అంతా కొత్త వాళ్లమైనా అందర్నీ ఎంకరేజ్ చేస్తూ చాలా డేరింగ్‌గా ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్, ట్రైలర్ చూసిన వాళ్లు చాలా ప్లెజెంట్‌గా ఉందని కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందంగా అనిపిం చింది. అలాగే పాటలకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందిం చారు. సినిమాపై నమ్మకంతో నిర్మాత బంగార్రాజు సొంతంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా విషయంలో చాలా మంది నాకు సపోర్ట్‌గా నిలిచారు. ముందుగా విశ్వక్ సేన్ పోస్టర్ లాంచ్ చేశారు. తర్వాత నితిన్ టీజర్‌ను, వీవీ వినాయక్ ట్రైలర్‌ను విడుదల చేసి సపోర్ట్‌గా నిలిచారు. వినాయక్‌ని కలవడం, ఆయన నా గురించి చెప్పిన మాటలు నాకు చాలా ఆనందాన్ని ఇచ్చాయి.



18-4pg10exBWT.qxd:18-4pg10exBWT.qxd 1/1/02 7:14 AM Page 1



## మహిళల గ్రాండ్‌ప్రీలో
# హంపి, హారిక తొలి విజయం





**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో మూడో రోజు భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక సత్తా చాటారు. వీరిద్దరూ ఈ టోర్నీలో తొలి విజయాన్ని అందుకున్నారు. పూణేలో జరిగిన మూడో రౌండ్ గేముల్లో ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి తెల్ల పావులతో ఆడుతూ 53 ఎత్తుల్లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్‌ను ఓడించింది. తొలి రెండు రౌండ్ గేముల్లో నెగ్గిన దివ్యకు ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. మరో గేమ్‌లో హైదరాబాద్‌కు చెందిన హారక 68 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాపై గెలిచి ఈ టోర్నీలో తొలి గెలుపు రుచి చూసింది. భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు రెండో డ్రా నమోదు చేసుకుంది. ఇక రష్యాకు చెందిన సొలీనా షువలోవాతో జరిగిన మూడో రౌండ్ గేమ్‌ను వైశాలి63 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. మరోవైపు మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 34 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా ష్లిన్‌స్కాయాపై గెలుపొందగా, చైనాకు చెందిన జు జినెర్-జార్జియాకు చెందిన మెలియా సలోమ మధ్య గేమ్ 76 ఎత్తుల్లో డ్రా గా ముగిసింది.

## టేబుల్ టెన్నిస్ ప్రపంచ కప్‌లో
# మనిక, శ్రీజ నిష్క్రమణ





**న్యూఢిల్లీ:**న ఐటీటీఎఫ్ ప్రపంచకప్‌లో భారత స్టార్ ప్యాడ్లర్లు ఆకుల శ్రీజ, మనికా బాత్రా పోరాటం ముగిసింది. తొలి రౌండ్‌లో అలవోక విజయాలు సాధించిన ఈ ఇద్దరూ రెండో మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేయడంతో భారత్‌కు నిరాశే ఎదురైంది. గ్రూప్ స్టేజ్‌లో భాగంగా మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 0-4తో రోమేనియాకు చెందిన ప్రపంచ 13వ ర్యాంకర్ బెర్నడెట్టె చేతిలో చిత్తుగా ఓడింది. మరో పోరులో మనికా1-3తో బ్రున టకహాషి (బ్రెజిల్)కి తలవంచింది. మనికా, శ్రీజ ఓటములతో ఈ టోర్నీలో భారత పోరాటం కూడా ముగిసినైట్టింది. మానికా బాత్రా, తమ గ్రూప్ 16 మ్యాచ్‌లో ప్రపంచ 24వ ర్యాంకర్ బ్రెజిల్‌కు చెందిన బ్రూనా తకాహషి చేతిలో 3-1 (13-11, 11-8, 11-4, 10-12) తేడాతో ఓడిపోయింది. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల మొదటి రౌండ్‌లో ఇద్దరు ఆటగాళ్ల గతంలో తలపడిన ఏకైక మ్యాచ్‌లో తకాహషి 4-3 తేడాతో భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడిని ఓడించాడు. ఇక ప్రపంచ 35వ ర్యాంకర్ మరియు కామన్వెల్త్ గేమ్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతక విజేత శ్రీజా అకుల గ్రూప్ 9లో రోమేనియాకు చెందిన బెర్నాడెట్ స్జోక్స్ చేతిలో 4-0 (11-8, 11-6, 11-9, 11-8) తేడాతో ఓడిపోయింది.

# క్వార్టర్స్‌లోకి బోపన్న, బెన్ జోడీ




**న్యూఢిల్లీ:** ఏటీపీ500 ఈవెంట్ అయిన బెవేరియన్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీలో భారత ఆటగాడు రోహన్ బోపన్న, బెన్ షెల్టన్ (అమెరికా) జోడీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. సోమవారం రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఈ ఇండోఅమెరికన్ ద్వయం 6-4, 6-3తో జెమీ ముర్రే (ఇంగ్లండ్)రాజీవ్ రామ్ (అమెరికా)ను ఓడించింది. ఇదే టోర్నీలో మరో భారత ఆటగాడు యుకీ బాంబ్రీ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టాడు. ఈ మ్యాచ్‌లో రోహన్ మరియు షెల్టాన్ ద్వయం అద్భుతమైన సర్వింగ్ గేమ్‌ప్లేను ప్రదర్శించారు, ఏడు ఏస్‌లను సంధించారు, ఇది వారి ప్రత్యర్థుల కంటే 6 ఎక్కువ, మరియు మొదటి సర్వ్‌లో 84 అద్భుతమైన ఖచ్చితత్వాన్ని కలిగి ఉంది. రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంతో మ్యాచ్ ఘనంగా ప్రారంభమైంది, మరియు ప్రారంభ సెట్ టైబ్రేకర్ వైపు వెళుతోంది, కానీ ఆ తర్వాత సెట్ యొక్క చివరి గేమ్‌లో రాజీవ్‌జామీ తమ సర్వీస్‌ను వదులుకోవడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. తొలిసెట్‌గెలిచిన తర్వాత ఇండో అమెరికన్ జంట ఆత్మవిశ్వాసంతో ఉప్పొంగిపోయింది, రెండవ సెట్‌లో తొలి బ్రేక్‌తో దాన్ని రెట్టింపు చేసింది మరియు బ్రిటిష్‌అమెరికన్ జంటకు చాలా బాగా కనిపించింది. అయితే, వారు తర్వాతి గేమ్‌లోనే మ్యాచ్‌లో తొలి బ్రేక్‌ను కోల్పోవడం ద్వారా చిన్న ఎదురుదెబ్బ తగిలింది, కానీ ఆరో గేమ్‌లో బ్రేక్ ఇచ్చి వరుస సెట్లలో మ్యాచ్‌ను ముగించడంతో బలంగా పుంజుకుని మళ్లీ ఆధిక్యాన్ని సంపాదించింది.



# ఈ ప్లేయర్స్‌కు జాక్‌పాట్

## వరించిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్
## వెటరన్స్‌కు ప్రాణం పోసిన ఐపిఎల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 ఆటగాళ్లకు ఒక వరంలా మారింది. ఈ ఐపీఎల్ కొందరు వెటరన్ ప్లేయర్స్‌కి ప్రాణం పోసింది. గత కొన్నేళ్ళుగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నోచుకోని ఆటగాళ్లు ఇప్పుడు పోటీ పడుతున్నారు. అందుకు గాను ఇప్పుడు అద్భుత ఆటతో మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మన్స్ ఇస్తున్నారు. ఎన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న వారి నిరీక్షణ ఇప్పటికి సఫలీకృతం అయింది.

ఈ నేపథ్యంలో ఏడుగురు ప్లేయర్స్ జీరో నుంచి హీరోగా అయ్యారు. క్రికెట్ హిస్టరీలో మహేంద్ర సింగ్ ధోని, కర్ణ్ శర్మ, జోఫ్రా ఆర్చర్, నితీష్ రాణా, శ్రేయాస్ అయ్యర్, క్వింటన్ డికాక్, యుజ్వేంద్ర చాహల్ జట్లు విజయాల్లో కీలక పాత్ర పోషించి వరుసగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కించుకున్నారు. ప్రస్తుత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతోన్న కర్ణ్ శర్మ సుమారు 8 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అతడు చివరిసారిగా ఐపీఎల్ 2017లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు. కర్ణ్‌తో పాటు ఈ ఊపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న జోఫ్రా ఆర్చర్ కూడా 7 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అటు జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా 23 సీజన్లలో ఐపీఎల్ ఆడలేదు. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన నితీష్ రాణా 4 సంవత్సరాల తర్వాత ఈ సీజనులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అతను చివరిసారిగా కేకేఆర్ తరపున ఆడినప్పుడు ఈ అవార్డును సాధించాడు. మహేంద్ర సింగ్ ధోని ఐపీఎల్ 2025లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు.

అంతకముందు 2019 తర్వాత తొలిసారిగా ధోని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించాడు. డికాక్ మాదిరిగానే మూడు సంవత్సరాల తర్వాత పంజాబ్ కింగ్స్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అలాగే 4 సంవత్సరాల తర్వాత ఐపీఎల్ 2025లో శ్రేయాస్ అయ్యర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందిన క్వింటన్ డికాక్‌కు కూడా 3 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.

## వరల్డ్ కప్ టోర్నీలో అదరగొట్టిన
# షూటర్ సురుచి
## 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణాలు
## కాంస్యంతో సరిపెట్టిన మనూ



**న్యూఢిల్లీ:** అర్జెంటీనాలో గత వారం అదరగొట్టిన భారత్ టీనేజ్ పిస్టర్ షూటర్ సురుచి ఇందర్ సింగ్ అదే జోరును పెరూలో పునరావృతం చేసింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ రెండో టోర్నమెంట్ మహిళా విభాగంలో హరియాణకు చెందిన 18 ఏళ్ల సురుచి 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలతో మెరిసింది.. భారత్ కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటాక జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేఏషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 243.6 పాయింట్లు స్కోరు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి గత ఏడాది పారిస్ ఒలింపిక్‌సలో రెండు కాంస్య పతకాలు నెగ్గిన భారత్ స్టార్ మనూ భాకర్ రజత పతకంతో సంతృప్తిపడింది. మనూ భాకర్ 243.3 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 34 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లో సురుచ 582 పాయింట్లతో రెండో స్థానంలో, మనూ భాకర్ 578 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. తాజాగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ సురుచి గురి లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఈవెంట్ ఫైనల్లో సురుచి-సౌరభ్‌చౌదర ద్వయం విజేతగా నిలిచి పసిడి పతకాన్ని సాధించింది. ఫైనల్లో సురుచి-సౌరభ్ జోడీ 17-9తో చైనాకు చెందిన కయాన్ జున్ యావో-కాయ్ హు జంటను ఓడించింది. కాంస్య పతక మ్యాచ్‌లో మనూ భాకర్-రవీందర్ సింగ్ జోడీ 6-16తో చైనా ద్వయం కియాన్‌కె మా-యిఫాన్ జాంగ్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# టారిఫ్‌లతో తీవ్ర పరిణామాలే...యుఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ సీరియస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం విదితమే. భారత్, చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 70కిపైగా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా కంపెనీలు, పరిశ్రమలపై పెను ప్రభావం చూపుతోంది. దీంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే అమెరికాలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగిన కాలిఫోర్నియా, ట్రంప్ యంత్రాంగంపై న్యాయ పోరాటానికి దిగిన విషయం విదితమే. తాజాగా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ చైర్మన్ జోరోమ్ పావెల్ కూడా ట్రంప్ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు, ఊహించిన దానికంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. ట్రంప్ టారిఫ్ విధానాలతో అమెరికాలో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరకుంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్‌పాలనలో విధానపరమైన మార్పులు ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.




# అమ్మకాల్లో ఐఫోన్స్ టాప్ రికార్డ్..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ఐ ఫోన ఎగుమతుల్లో 25వ త్రైమాసికంలో 3 మిలియన్ యూనిట్లను అధిగమించి ఆపిల్ కంపెనీ భారత దేశంలో అతిపెద్ద మొదటి త్రైమాసిక షిప్‌మెంట్‌లను నమోదు చేసిందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అలాగే నో కాస్ట్ ఈఎంఐలు, క్యాష్‌బ్యాక్, ఈటైలర్ డిస్కౌంట్‌లు వంటి కారణాల వల్ల రెండంకెల వృద్ధిని ప్రోత్సహించాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. విస్తృత డిస్కౌంట్లు, ధరల కోతల వల్ల ఈ త్రైమాసికంలో భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ మధ్యలో సింగిల్ డిజిట్ కుదించే అవకాశం ఉన్నప్పటికీ ఈ మైలురాయిను ఆపిల్ సాధించింది. బడ్జెట్ అనుకూలమైన ఐఫోన్ 16ఈతో సహా కొత్తగా ప్రారంభించిన ఐఫోన్ 16 సిరీస్ అమ్మకాల పెరుగుదలకు కారణమవుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే ఎగుమతుల్లో కూడా సగానికి పైగా వీటి వాటా ఉందని చెబుతున్నారు. 2024 నుంచి భారతదేశంలో ఐఫోన్ మార్కెట్ వృద్ధి కొనసాగు తుంది. ఆ సమయంలో ఐఫోన్ 15, 13 మోడల్స్ అమ్మకాలు వేగంగా సాగాయి. అయితే ఐడీసీ ఇంకా పూర్తి డేటాను విడుదల చేయనప్పటికీ జనవరి, ఫిబ్రవరి నెలల గణాంకాలు సంవత్సరానికి



8.1 శాతం తగ్గుదలని సూచిస్తున్నాయి. ముఖ్యంగా డిస్కౌంట్లు ప్రకటించినా వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే భారతదేశంలోని అగ్రశ్రేణి స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు వివో, శామ్‌సంగ్ వరుసగా 2.7 శాతం, 19.5 శాతం తగ్గుదలలను చవిచూశాయి. అయితే అనూహ్యంగా ఒప్పో, రియల్‌మీ వరుసగా 14.3 శాతం, 5.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుతం యాపిల్ మార్కెట్ వాటా పరంగా నాలుగో స్థానంలో ఉంది. అలాగే 36.1 శాతంతో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. 2024లో భారతదేశం ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా నాలుగో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది. అమెరికా, చైనా, జపాన్ తర్వాత షిప్‌మెంట్‌లు రికార్డు స్థాయిలో 12 మిలియన్ యూనిట్లను తాకాయి. అంటే 35 శాతం వృద్ధిని సాధించాయి. 2024 నాలుగో త్రైమాసికంలో ఆపిల్ మొదటిసారిగా భారతదేశంలోని టాప్ ఐదు స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌లలోకి 10 శాతం మార్కెట్ వాటాతో ప్రవేశించింది. 2023 ప్రారంభం నుంచి కుపెర్టినో ఆధారిత కంపెనీ భారతదేశంలో త్రైమాసిక అమ్మకాల రికార్డులను స్థిరంగా బద్దలు కొడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మరింత బలమైన ఆదాయం, లాభాల వృద్ధికి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు 2025 నాటికి 13 14 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో తన మూలాలను మరింతగా పెంచుకోవడం ద్వారా తన ర్యాంకింగ్‌ను పటిష్టం చేసుకోవాలని ఆపిల్ ప్రయత్నిస్తోంది. కీలక నగరాల్లో నియామకాలను వేగవంతం చేస్తూనే, కంపెనీ తన స్థానిక తయారీ, రిటైల్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తోంది. భారతదేశంలో 3,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉన్న ఈ కంపెనీ బెంగళూరు, పుణె, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబైలలో రాబోయే నాలుగు స్టోర్‌లతో సహా తయారీ, రిటైల్ విస్తరణకు సంబంధించిన వందలాది ఉద్యోగ నియామకాలను పూర్తి చేసింది.

# వాణిజ్యం

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా, నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా వ్యవహరించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది.



తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచి, ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.

# జెన్సోల్ స్టాక్ 90% భారీ పతనం

**ముంబై, ఏప్రిల్ 17:** నిధుల మళ్లింపు కేసులో కంపెనీ, ప్రమోటర్లు అన్మోల్, పునీత్ సింగ్ జగ్గీలపై సెబి నిషేధం విధించడంతో జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్లలో పతనం కొనసాగుతోంది. వరుసగా రెండోరోజూ ఆ కంపెనీ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. గురువారం కంపెనీ షేర్లు 5 శాతం క్షీణించి 116.54 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి కంపెనీ షేర్లు దాదాపు 90శాతం మేర పతనం అయ్యాయి. గతంలో ఈ కంపెనీ షేర్లు గరిష్ఠంగా రూ.1,124.90 వద్ద ట్రేడయ్యాయి. సంస్థపై గత కొన్ని రోజులుగా వస్తున్న అభియోగాల నేపథ్యంలో ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే 84 శాతం మేర పతనం కావడం గమనార్హం. ఐఆర్‌ఈ డీఏ, పీఎఫ్‌సీ నుంచి జెన్సోల్ ఇంజినీరింగ్ మొత్తంగా రూ.977.75 కోట్ల రుణం తీసుకుంది. ఇందులో రూ.663.89కోట్లను ప్రత్యేకంగా 6,400విద్యుత్తు వాహనాల (ఈవీ) కొనుగోలు కోసం కంపెనీ వెచ్చించాలి. కొనుగోలు చేసిన వాహనాలను బ్లూస్మార్ట్‌కు లీజ్‌కు ఇవ్వాలి. ఇప్పటివరకు 4,704 ఈవీలను రూ.567.74 కోట్లతో కొనుగోలు చేశామని ఫిబ్రవరిలో సెబీకి జెన్సోల్ తెలిపింది. జెన్సోల్‌కు ఆ వాహనాలు సరఫరా చేసినట్లు గోఆటో ప్రైవేట్ లిమిటెడ్ ధ్రువీకరించింది. జెన్సోల్ తన వాటా కింద మరో 20 చెల్లించాలి కనుక, రుణాలతో కలిపి ఈవీల కొనుగోలు కు కేటాయించాల్సిన మొత్తం రూ.829.86 కోట్లు అవుతుంది. ఇందులో 4,704 ఈవీలకు వెచ్చించిన రూ.567.74 కోట్లను మినహాయిస్తే.. రూ.262.13 కోట్లకు లెక్క తేలలేదు.




ఈ నిధులు ఏమయ్యాయో తెలుసుకునేందుకు జెన్సోల్, గోఆటోల బ్యాంకు స్టేట్‌మెంట్‌లను సెబీ విశ్లేషించింది. పలు సందర్భాల్లో ఈవీ కొనుగోళ్ల కోసం గోఆటోకు బదిలీ చేసిన నిధులు తిరిగి ప్రత్యక్షంగా, పరోక్షంగా జెన్సోల్/అన్‌మోల్/పునీత్ ఖాతాల్లోకి వచ్చినట్లు సెబీ గుర్తించింది. ఇందులో కొంత మొత్తాన్ని ఇతర అవసరాల కోసం వారు వినియోగించారు. విలాసవంత అపార్ట్‌మెంట్ల కొనుగోలుకు, బంధువులకు డబ్బుల బదిలీ, తమ సొంత సంస్థల్లో పెట్టుబడులు పెట్టేందుకు వినియోగించుకున్నారు.

# భారత్‌లోకి చైనా ఉత్పత్తుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికాలో టారిఫ్‌ల విధింపుతో చైనా ఉత్పత్తులు భారత్‌లోకి వెల్లువెత్తే అవకాశాలున్న నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అంతర్-మంత్రిత్వ శాఖల మానిటరింగ్ సెల్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటు అగ్రరాజ్యంపై చైనా ప్రతీకార టారిఫ్‌ల వల్ల అమెరికా వ్యవసాయో త్పత్తులు కూడా భారత్‌లోకి భారీగా వచ్చి పడే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు నెలకొన్నా యి. ఈ నేపథ్యంలో దిగుమతుల్లో అసాధారణ ధోరణులేమైనా కనిపిం చిన పక్షంలో దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను పరిరక్షించే దిశగా యాంటీ-డంపింగ్ సుంకాల్లాంటివి విధించ వచ్చని వాణిజ్య శాఖ అద నపు కార్యదర్శి తెలిపారు. కమోడిటీలు, దేశాలవారీగా ట్రెండ్స్‌ను మానిటరింగ్ గ్రూప్ ప్రతివారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇందులో వాణిజ్యశాఖ, డిజిఎఫ్‌టి (డైరెక్టరేట్ జనరల్‌ఆఫ్ ఫారిన్ ట్రేడ్), సిడిఐసి (పరోక్ష పన్నులు, కస్టమ్స్ కేంద్రీయ బోర్డు), పరి శ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) మొద లైన విభాగాల నుంచి ప్రతి నిధులు ఉన్నారు.



# కెనడాలో మాంద్యం భయాలు!

**ఒట్టావా, ఏప్రిల్ 17:** అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తే కెనడాలో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, దేశం తీవ్ర మాంద్యంలోకి వెళ్తుందని బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపింది. తీవ్రఅనిశ్చితి కారణంగా సెంట్రల్‌బ్యాంకు తన సాధారణ త్రైమాసిక ఆర్థిక అంచనాలను విడుదల చేయలేదు. దానికి బదులుగా భవిష్యత్తులో యుఎస్ ఆర్థిక వైఖరి కెనడాపై ఎలా ప్రభావం చూపుతుందో అంచనా వేసింది. బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపిన వివరాల ప్రకారం, మొదటి సందర్భంలో, చాలా సుంకాలు రద్దు చేస్తారు. కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుంది. కెనడా ద్రవ్యోల్బణం సంవత్సరానికి 1.5శాతానికి పడిపోతుంది. తర్వాత 2శాతానికి చేరుతుంది. రెండో సందర్భంలో, సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయి. కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశిస్తుంది. ద్రవ్యోల్బణం 2026 మధ్యలో 3 శాతం కంటే ఎక్కువ పెరిగి 2 శాతానికి తిరిగి వస్తుంది. ఇంకా ఇతర పరిస్థితులు సాధ్యమేనని నొక్కి చెప్పిన బ్యాంకు వార్షిక మొదటి త్రైమాసిక జిడిపి 1.8శాతంగా అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.